RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక











ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 35, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 07 - మే - 2026 , వెల రూ.5/-


### హార్టికల్చర్‌పై ప్రత్యేక దృష్టి.. బ్యాంకులకు
## సీఎం చంద్రబాబు కీలక సూచనలు



- 2026-27 ఆర్థిక సంవత్సరానికి నాబార్డు రుణ ప్రణాళిక విడుదల
- రూ.5.11 లక్షల కోట్లతో స్టేట్ ఫోకస్ పేపర్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
- వ్యవసాయ రంగానికి రూ.2.55 లక్షల కోట్లు, ఎంఎస్ఎంఈలకు రూ.1.64 లక్షల కోట్లు
- గతేడాదితో పోలిస్తే రుణ ప్రణాళికలో దాదాపు 20 శాతం పెరుగుదల

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రాధాన్యతా రంగాలకు రుణ పరపతిని పెంచే లక్ష్యంతో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను నాబార్డు మిగతా..2లో

## 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'ను నిలిపివేసిన ట్రంప్



2లో


ఇరాన్‌తో చర్చల్లో పురోగతి

అందుకే ఈ నిర్ణయమన్న ట్రంప్

ఇరాన్‌పై దిగ్బంధనం మాత్రం కొనసాగుతుందని స్పష్టీకరణ

ఇరాన్ సైనిక శక్తిని పూర్తిగా దెబ్బతీశామని వ్యాఖ్య

### అమెరికా నౌకలపై డాల్ఫిన్లతో దాడికి ఇరాన్ కుట్ర?..
## అసలు విషయం చెప్పిన యూఎస్



2లో

హర్మూజ్ జలసంధిలో అమెరికా నౌకలపై దాడికి ఇరాన్ డాల్ఫిన్లను వాడుతుందన్న ప్రచారం

ఇరాన్ వద్ద డాల్ఫిన్ సైన్యం లేదని స్పష్టం చేసిన అమెరికా రక్షణ మంత్రి

తమ వద్ద 'కామికేజ్ డాల్ఫిన్లు' ఉన్నాయో లేదో చెప్పలేనంటూ వ్యాఖ్య

## నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లను
# ప్రోత్సహించాలి

### మాజీ ఆర్‌బీఐ గవర్నర్ రఘురాం రాజన్‌తో సీఎం రేవంత్ భేటీ

- ★ రఘురాం రాజన్‌తో రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్.. తెలంగాణ అభివృద్ధికి కీలక సూచనలు
- ★ రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై కీలక చర్చ
- ★ విద్యావ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ప్రధానంగా దృష్టి



హైదరాబాద్: తెలంగాణ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మాజీ గవర్నర్ రఘురాం రాజన్‌తో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. నిన్న జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ సమావేశంలో మిగతా..2లో



2లో

### కాంగ్రెస్ ప్రకటించిన రైతు డిక్లరేషన్ ఒక నయవంచన

- రైతు సంగ్రామ సదస్సులో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేటీఆర్
- వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ రైతు సంగ్రామ సదస్సు
- రైతుల సంక్షేమం కోసం రేవంత్ ఢిల్లీ నుంచి ఒక్క పైసా కూడా తీసుకురాలేదని విమర్శ

### మోదీ, అమిత్ షాల వ్యూహాలపై
## శశి థరూర్ ప్రశంసలు



2లో

కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలను చేసుకోవాలన్న శశి థరూర్

కేరళ మినహా ఇతర రాష్ట్రాల్లో పార్టీ పనితీరు నిరాశాజనకంగా ఉందని వ్యాఖ్య



2లో

### విజయ్‌కు మద్దతుగా కాంగ్రెస్.. ప్రతిగా రెండు మంత్రి పదవులు?

- విజయ్ పార్టీ టీవీకేకు మద్దతివ్వాలని కాంగ్రెస్ నిర్ణయం
- ముగిసిన డీఎంకే-కాంగ్రెస్ కూటమి బంధం
- త్వరలోనే సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న నటుడు విజయ్
- కాంగ్రెస్ చర్యను 'వెన్నుపోటు'గా అభివర్ణించిన డీఎంకే

### డేటా సెంటర్ పరికరాల తయారీలో
# దేశం అగ్రగామిగా నిలవాలి

### గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గా శ్రీసిటీ

- ★ డేటా సెంటర్ల నుంచి.. మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ వరకు ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష్యం
- ★ క్యారియర్ రాక ఏపీ, చంద్రబాబు గారి విజన్ పట్ల నమ్మకానికి నిదర్శనం
- ★ ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా ఏపీ గుర్తింపు పొందింది
- ★ 2027 నాటికి ఏసీల ఉత్పత్తిలో 60శాతం ఏపీ నుంచే
- ★ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దుతాం
- ★ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం




శ్రీసిటీ: డేటా సెంటర్ల ఏర్పాటు కేవలం ప్రారంభం మాత్రమేనని.. డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాల్సిన అవసరం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామిక పార్క్ లో క్యారియర్స్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ యూనిట్ కు శంకస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీసిటీ పారిశ్రామికవాడలో ఈ చరిత్రాత్మక సందర్భంగా మీ ముందుకు రావడం గౌరవంగా ఉంది. ఈ రోజ మనం కేవలం ఒక ప్రాజెక్ట్ ను మిగతా..2లో

### శబరిమల సెగ.. కేరళలో ఆ ఇద్దరు మంత్రుల
## ఓటమికి 'దేవస్వం' కారణమైందా?

కేరళ ఎన్నికల్లో ఇద్దరు దేవస్వం శాఖ మంత్రుల ఓటమి

విజయన్ ప్రభుత్వంలో పనిచేసిన కడకంపల్లి సురేంద్రన్, వీఎన్ వాసవన్ పరాజయం

శబరిమల బంగారు కుంభకోణం ఆరోపణలను ప్రచారాస్త్రంగా వాడిన విపక్షాలు

కేరళ : కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగలగా, ఇప్పుడు కీలకమైన ప్రశ్న రాజకీయ వర్గాలను తొలిచేస్తోంది. పినరయి విజయన్ ప్రభుత్వంలో రెండు దఫాలుగా దేవస్వం (దేవదాయ) శాఖను పర్యవేక్షించిన ఇద్దరు సీనియర్ మంత్రుల ఓటమికి శబరిమల వివాదానికి ఏమైనా సంబంధం ఉందా? అయ్యప్ప ఆలయ వ్యవహారాలు, దాని చుట్టూ అల్లుకున్న ఆరోపణలు వారి పరాజయాన్ని శాసించాయా? మిగతా..2లో







### సత్య నాదెళ్ల వంటి వాళ్లు ఇచ్చే విరాళాలకు కూడా లెక్కలు లేవు

- కార్పొరేట్ విద్యాసంస్థలు కోట్లు దండుకుంటున్నాయన్న కవిత
- ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలని డిమాండ్
- హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ భూములు కొట్టేయాలని చూస్తున్నారని ఆరోపణ

హైదరాబాద్: విద్యా రంగంలో పెరుగుతున్న ఫీజుల దోపిడీపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా..2లో

### రాజీనామా చేయనంటున్న మమత..
### కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు ఈసీ నోటిఫికేషన్

#### కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల జాబితాను
## గవర్నర్‌కు సమర్పించిన ఈసీ

- రాష్ట్రంలో అధికారికంగా ముగిసిన ఎన్నికల ప్రక్రియ
- మే 9న ప్రమాణస్వీకారం చేయాలనుకుంటున్న బీజేపీ




ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం రాజ్యాంగపరమైన ప్రక్రియలో




- లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిసిన విజయ్
- ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటూ ఆహ్వానం నేపథ్యంలో కలిసిన విజయ్
- ప్రమాణ స్వీకార కార్యక్రమానికి లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ హాజరయ్యే అవకాశం

తమిళనాడు: టీవీకే పార్టీ అధినేత, ప్రముఖ సినీ నటుడు విజయ్ చెన్నైలోని లోక్ భవన్‌లో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు.

### మోదీ, అమిత్ షాల వ్యూహాలపై
# శశి థరూర్ ప్రశంసలు

ఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ తనదైన శైలిలో మరోసారి ముక్కుసూటిగా స్పందిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాల ఎన్నికల వ్యూహాలను ప్రశంసించారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో తమ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కేరళలో యూడీఎఫ్ విజయం సాధించినప్పటికీ, మిగిలిన రాష్ట్రాల్లో పార్టీ పనితీరు నిరాశాజనకంగా ఉందని గుర్తు చేస్తూ, బీజేపీ నేతల నిర్వహణా నైపుణ్యాల నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా బెంగాల్, అసోంలలో బీజేపీ అనుసరించిన బలమైన వ్యూహాలను ఆయన కొనియాడారు. పశ్చిమ బెంగాల్‌లో తొలిసారిగా, అసోంలో వరుసగా మూడోసారి బీజేపీ అధికార పీఠాన్ని అధిరోహించడానికి సిద్ధమవుతోంది. మరోవైపు తమిళనాడులో నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 స్థానాల్లో గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుండటం దక్షిణాది రాజకీయాల్లో పెను మార్పుగా కనిపిస్తోంది. పుదుచ్చేరిలో సైతం ఎన్డీఏ కూటమి అధికారాన్ని చేపట్టే దిశగా అడుగులు వేస్తోంది.

### విజయ్‌కు మద్దతుగా కాంగ్రెస్..
# ప్రతిగా రెండు మంత్రి పదవులు?

తమిళనాడు: తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించి, డీఎంకే-అన్నాడీఎంకేల ఆధిపత్యానికి గండికొట్టిన నటుడు విజయ్ పార్టీ 'తమిళగ వెట్రి కళగం'(టీవీకే)కు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ నిర్ణయంతో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. టీవీకేకు మద్దతు ఇచ్చే అధికారాన్ని తమిళనాడు కాంగ్రెస్ కమిటీకి (టీఎన్‌సీసీ) అప్పగించినట్లు కాంగ్రెస్ ఎంపీ శశికాంత్ సెంథిల్ తెలిపారు. విజయ్ ప్రభుత్వంలో రెండు మంత్రి పదవులు ఆశిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఎన్డీయే లేదా దాని మిత్రపక్షాలతో కలవకూడదనే షరతును కాంగ్రెస్ పెట్టింది. 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో టీవీకే 108 సీట్లు గెలుచుకుంది. మెజారిటీకి కేవలం 10 సీట్ల దూరంలో నిలిచింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఉన్న 5 సీట్లతో వారి బలం 113కు చేరింది. త్వరలోనే గవర్నర్‌ను కలిసి మద్దతు లేఖను సమర్పించనున్నారు. దీంతో విజయ్ రేపటికల్లా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ తాజా నిర్ణయంతో దశాబ్దాలుగా కొనసాగుతున్న డీఎంకే-కాంగ్రెస్ కూటమి విచ్ఛిన్నమైంది. ఈ పరిణామంపై డీఎంకే తీవ్రంగా స్పందించింది. ఇది 'వెన్నుపోటు' అని డీఎంకే అధికార ప్రతినిధి ఎ. శరవణన్ ఆరోపించారు. తమ మద్దతు లేకుండా కాంగ్రెస్ ఆ ఐదు సీట్లు కూడా గెలిచేది కాదని ఆయన విమర్శించారు.

## కాంగ్రెస్ ప్రకటించిన రైతు డిక్లరేషన్ ఒక నయవంచన

హైదరాబాద్: వరంగల్ వేదికగా జరిగిన 'రైతు సంగ్రామ సదస్సు'లో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. వరంగల్ జిల్లా కాకతీయ పౌరుషాల గడ్డ అని కొనియాడిన కేటీఆర్, ఇక్కడి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని ప్రకటించారు. నాలుగేళ్ల క్రితం వరంగల్‌లో కాంగ్రెస్ ప్రకటించిన 'రైతు డిక్లరేషన్' ఒక నయవంచన అని, అది కేవలం ఓట్ల కోసమే చేసిన 'కొంగజపం' అని ఆయన మండిపడ్డారు. డిక్లరేషన్‌లో ఇచ్చిన 34 హామీలను గాలికొదిలేశారని, వంద రోజుల్లోనే నెరవేరుస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా అతీగతీ లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓట్లు వేసిన రైతులు నేడు అరిగోస పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు డిక్లరేషన్‌ను ఒక బోగస్ చిత్తు కాగితంగా అభివర్ణించిన కేటీఆర్... ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు మేళాలను 'దగా మేళాలు'గా సంబోధించారు. కేసీఆర్ హయాంలో ఎకరాకు రూ. 10 వేలు అందిస్తే, రూ. 15 వేలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్.. నేడు కనీసం ఉన్న సౌకర్యాలను కూడా అందించలేకపోతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికి 69 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ రాష్ట్ర రైతు ప్రయోజనాల కోసం ఒక్క పైసా కూడా తీసుకురాలేదని ఆక్షేపించారు. రైతుల సహనాన్ని పరీక్షించవద్దని, వడ్ల కొనుగోళ్లలో జాప్యం జరిగితే కాంగ్రెస్ నేతలను గ్రామాల్లో రైతులు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు.

# 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'ను నిలిపివేసిన ట్రంప్

ఢిల్లీ: ఇరాన్‌తో చర్చల్లో పురోగతి సాధించామని, పాకిస్థాన్ వంటి దేశాల అభ్యర్థన మేరకు కీలక నిర్ణయం తీసుకున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. హర్మూజ్ జలసంధిలో అమెరికా నేతృత్వంలో చేపట్టిన 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆయన బుధవారం ప్రకటించారు. అయితే, ఇరాన్‌పై విధించిన దిగ్బంధనం మాత్రం పూర్తిస్థాయిలో కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ట్రంప్ సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేశారు. "ఇరాన్‌తో తుది ఒప్పందం దిశగా గణనీయమైన పురోగతి సాధించాం. పాకిస్థాన్, ఇతర దేశాల అభ్యర్థన మేరకు 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' కింద నౌకల కదలికలను కొంతకాలం నిలిపివేయాలని నిర్ణయించాం. ఒప్పందం ఖరారవుతుందో లేదో చూసేందుకే ఈ విరామం" అని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు వైట్‌హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ట్రంప్, ఇటీవలి సైనిక చర్యల్లో ఇరాన్ నావికా, వైమానిక దళాలు పూర్తిగా దెబ్బతిన్నాయని వ్యాఖ్యానించారు. వారి సైనిక శక్తిని సర్వనాశనం చేశామని, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతోందని, అందుకే ఇరాన్ ఒప్పందం కోసం ముందుకు వస్తోందని ఆయన అన్నారు. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హర్మూజ్ జలసంధి తమ నియంత్రణలోనే ఉందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కూడా స్పష్టం చేశారు. ఇరాన్‌తో చర్చల ఫలితం వెలువడేంత వరకు ఈ తాత్కాలిక విరామం కొనసాగనుంది.

### అమెరికా నౌకలపై డాల్ఫిన్లతో దాడికి ఇరాన్ కుట్ర?..
# అసలు విషయం చెప్పిన యూఎస్

ఢిల్లీ: హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలకు ఇరాన్ మైన్లతో అంతరాయం కలిగించవచ్చన్న ఆందోళనల మధ్య, అమెరికా నౌకాదళాన్ని ఎదుర్కొనేందుకు టెహ్రాన్ "కామికేజ్ డాల్ఫిన్లను" రంగంలోకి దించనుందంటూ వస్తున్న వార్తలపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ ఊహాగానాలపై అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ స్పందించారు. ఇరాన్ వద్ద అటువంటి డాల్ఫిన్ సైన్యం లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే, అమెరికా వద్ద ఉన్నాయా? అనే ప్రశ్నకు మాత్రం సమాధానం దాటవేశారు. "మా వద్ద కామికేజ్ డాల్ఫిన్లు ఉన్నాయో? లేదో? నేను ధ్రువీకరించలేను. అలా అని ఖండించలేను. కానీ, ఇరాన్ వద్ద మాత్రం అవి లేవని కచ్చితంగా చెప్పగలను" అని ఒక మీడియా సమావేశంలో హెగ్సెత్ అన్నారు. ఏప్రిల్ 30న వాల్ స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన ఒక కథనంతో ఈ చర్చ మొదలైంది. అమెరికా యుద్ధ నౌకలపై దాడి చేసేందుకు ఇరాన్ "మైన్లు మోసుకెళ్లే డాల్ఫిన్లను" ఉపయోగించవచ్చని ఆ కథనం పేర్కొంది. మరోవైపు అమెరికా నౌకాదళం దశాబ్దాలుగా డాల్ఫిన్లను సైనిక అవసరాలకు వినియోగిస్తోంది. యూఎస్ నేవీకి చెందిన "మెరైన్ మమ్మల్ ప్రోగ్రామ్" కింద బాటిల్‌నోస్ డాల్ఫిన్లు, కాలిఫోర్నియా సీ లయన్‌లకు శిక్షణ ఇస్తున్నారు. అయితే, ఇవి ఇరాన్ వాడొచ్చని ప్రచారంలో ఉన్న "కామికేజ్ డాల్ఫిన్ల" వంటివి కావు. అమెరికా డాల్ఫిన్లు కేవలం సముద్ర గర్భంలో మైన్లను గుర్తించి, వాటి లొకేషన్‌ను మార్క్ చేస్తాయి. అంతేగాని, ఆత్మాహుతి దాడులు చేసి ప్రాణాలు త్యాగం చేయవు. "డాల్ఫిన్ల సోనార్ వ్యవస్థ ముందు సైన్స్‌కు తెలిసిన ఏ టెక్నాలజీ సరిపోదు. నీటి అడుగున పనిచేసే డ్రోన్‌లు కూడా వీటికి సాటిరావు" అని ఈ ప్రోగ్రామ్ వెబ్‌సైట్ పేర్కొంది. గతంలో రష్యా తమ నౌకాశ్రయాల భద్రతకు డాల్ఫిన్లను వాడింది. 2000 సంవత్సరంలో ఇరాన్ కూడా కొన్ని డాల్ఫిన్లను కొనుగోలు చేసింది. అయితే, అవి ఇప్పుడు వయసు పైబడటం వల్ల ఉపయోగంలో ఉండే అవకాశం లేదని, ప్రస్తుతం టెహ్రాన్ వద్ద క్రియాశీల డాల్ఫిన్ ప్రోగ్రామ్ ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లేవని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతానికి హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నాల్లో అమెరికా డాల్ఫిన్లను ఉపయోగించడం లేదని సీఎన్ఎన్ కథనం పేర్కొంది.

# తమిళనాడు గవర్నర్‌ను కలిసిన టీవీకే పార్టీ అధినేత విజయ్

మొదటి పేజి తరువాయి

గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అత్యధిక స్థానాలు గెలుచుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటూ గవర్నర్ కార్యాలయం విజయ్‌కి ఆహ్వానం పంపించింది. ఈ క్రమంలో విజయ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి తనకు తగిన బలం ఉందని చెప్పడానికి లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిశారు. తనకు మద్దతిచ్చే జాబితాతో కూడిన లేఖను గవర్నర్‌కు అందజేశారు. ఇప్పటికే, చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో విజయ్ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ హాజరయ్యే అవకాశం ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే, కాంగ్రెస్ కూటమిగా పోటీ చేశాయి. కానీ ఎన్నికల అనంతరం, టీవీకేకు మెజారిటీ కొన్ని సీట్లు తగ్గడంతో కాంగ్రెస్ టీవీకేకు మద్దతిచ్చేందుకు సిద్ధమైంది.

# రాజీనామా చేయనంటున్న మమత.. కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు ఈసీ నోటిఫికేషన్

మొదటి పేజి తరువాయి

కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్రంలో కొత్త శాసనసభ ఏర్పాటుకు సంబంధించి భారత ఎన్నికల సంఘం అధికారిక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్‌ను అధికారులు గవర్నర్‌కు సమర్పించడంతో రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ముగిసినట్లయింది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల జాబితా గవర్నర్ వద్దకు చేరడంతో, మెజారిటీ సాధించిన పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించే మార్గం సుగమమైంది. మరోవైపు, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించడంతో రాష్ట్రంలో రాజకీయ వేడి రాజుకుంది. అయితే ఈసీ తాజాగా విడుదల చేసిన 'కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ న్యూ అసెంబ్లీ' నోటిఫికేషన్ ఆమెకు ఊహించని షాక్‌గా మారింది. ఇప్పటికే మే 9వ తేదీన నూతన ప్రభుత్వం కొలువుదీరాలని బీజేపీ భావిస్తున్న తరుణంలో, ఈ నోటిఫికేషన్ విడుదల కావడం ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేసింది. అమిత్ షా వంటి అగ్రనేతల పర్యవేక్షణలో కొత్త ముఖ్యమంత్రి ఎంపిక, ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

# డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాలి

మొదటి పేజి తరువాయి




ఈ రోజ మనం కేవలం ఒక ప్రాజెక్ట్ ను ప్రారంభించడమే కాదు.. భారతదేశ డిజిటల్, ఏఐ అభివృద్ధిని ఆవిష్కరిస్తున్నాం. ముందుగా క్యారియర్ గ్లోబల్ సంస్థ నాయకత్వానికి, ఛైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్ గిట్లిన్ కు హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నా. క్యారియర్ అనేది కేవలం ఒక కంపెనీ మాత్రమే కాదు... ప్రపంచంలో కూలింగ్ రంగంలో విప్లవాత్మక మార్పును తీసుకువచ్చిన సంస్థ. ఆధునిక ఎయిర్ కండిషనింగ్ ను ఆవిష్కరించడం నుంచి.. 50 బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన గ్లోబల్ శక్తిగా ఎదగడం వరకు క్యారియర్ ఎప్పుడూ ఆవిష్కరణలో ముందువరుసలో నిలిచింది. ఈ రోజు ఆ ఆవిష్కరణ ఏపీకి వస్తోంది.

గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గా శ్రీసిటీ

క్యారియర్ సంస్థ ఏపీలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 3వేల ఉద్యోగాలను కల్పించనుంది. క్యారియర్ రావడం రాష్ట్రం పట్ల, మన ఎకోసిస్టమ్, మన ముఖ్యమంత్రి గారి విజన్ పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం. శ్రీసిటీ కేవలం ఇండస్ట్రియల్ పార్క్ మాత్రమే కాదు.. ఇదో గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్. 8,500 ఎకరాల్లో విస్తరించి ఉంది. 31 దేశాల నుంచి 250కి పైగా కంపెనీలు శ్రీసిటీలో ఉన్నాయి. ఇక్కడి నుంచి 6 బిలియన్ డాలర్లకు పైగా ఎగుమతులు జరుగుతున్నాయి. 70వేల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారు. వీరిలో సగంమంది మహిళలు ఉన్నారు. ఆటోమొబైల్స్ నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు.. ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి ప్రిసిషన్ ఇంజనీరింగ్ వరకు శ్రీసిటీ మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ కు ఉత్తమ నమూనాగా నిలుస్తోంది. ఈ రోజు మరో గొప్ప ఘనతను తన ఖాతాలో వేసుకుంది.

ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా ఏపీ గుర్తింపు పొందింది

ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. 9 ప్రముఖ ఏసీ తయారీ సంస్థలు, 30కి పైగా కాంపోనెంట్, సరఫరా భాగస్వాములు, రూ.12వేల కోట్ల పెట్టుబడులు, వేగంగా విస్తరిస్తున్న హెచ్ వీఏసీ ఎకోసిస్టమ్.. 2027 నాటికి భారతదేశంలో ఏసీ ఉత్పత్తిలో 60శాతం ఏపీ నుంచే వస్తుంది. 2028 నాటికి ఇది 80శాతానికి చేరుతుంది. ఇది కేవలం వృద్ధి మాత్రమే కాదు.. గ్లోబల్ పోటీ సామర్థ్యం. మనందరం కలిస్తే ఇది వందశాతానికి చేరుతుంది.

డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాలి

డేటా సెంటర్ల నిర్మాణం, పవర్ ఏఐలో ప్రపంచవ్యాప్తంగా పెద్ద పోటీ నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ఈ రంగంలో ముందంజలో ఉంది. మనం కేవలం డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడం మాత్రమే కాకుండా.. వాటిని నడిపించే వ్యవస్థలను కూడా నిర్మించడమే మన లక్ష్యం. డేటా సెంటర్లు కేవలం ప్రారంభం మాత్రమే. పూర్తి ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష్యం. ప్రతి డేటా సెంటర్ కు అడ్వాన్స్ డ్ కూలింగ్ సిస్టమ్స్, హై ఎఫిషియన్సీ చిల్లర్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, కంట్రోల్ సిస్టమ్స్, ప్రిసిషన్ మానుఫ్యాక్చరింగ్ అవసరం. ఇవి లేకుండా డిజిటల్ ఆర్థిక వ్యవస్థ పనిచేయదు. ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు పెరుగుతున్నకొద్దీ.. ఈ భాగాల కొరత కూడా పెరుగుతోంది. ఏపీ, దేశానికి నిజమైన విలువను సృష్టించే అవకాశం ఇక్కడే ఉంది. మనం ఈ డేటా సెంటర్ల కాంపోనెంట్స్ తయారీలో కీలక సరఫరాదారులుగా మారితే.. అది భారతదేశానికి గొప్ప వ్యూహాత్మక ప్రయోజనంగా మారుతుంది. ఎకోసిస్టమ్ లో భాగంగా క్యారియర్ ఏపీని, శ్రీసిటీని ఎంచుకుంది. ఫార్మారంగంలో దేశం ఏవిధంగా అగ్రగామిగా మారిందో.. అదేవిధంగా డేటా సెంటర్ పరికరాల తయారీలో కూడా దేశం ప్రపంచ నాయకత్వాన్ని సాధించగలదు. డేటా సెంటర్ కంపోనెంట్ తయారీ.. భారతదేశ తదుపరి ఫార్మా రంగం కావచ్చు.

డేటా సెంటర్ల నుంచి.. మానుఫ్యాక్చరింగ్ హబ్స్ వరకు ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష్యం

ఈ రోజు క్యారియర్ ఏసీ పరిశ్రమకు శంకస్థాపన ఎంతో ముఖ్యమైంది. క్యారియర్ కేవలం ప్లాంట్ ను ఏర్పాటుచేయడమే కాదు.. మా దీర్ఘకాలిక లక్ష్యానికి కీలకమైన పునాదిగా నిలుస్తుంది. ఈ ప్లాంట్ ద్వారా భారతదేశ హెచ్ వీఏసీ తయారీ బలపడుతుంది. దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుంది. బలమైన లోకల్ సప్లై చైన్ ఏర్పడుతుంది. నెక్స్ట్ జనరేషన్ డేటా ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు బలం చేకూరుతుంది. ఈ విధంగా ఎకో సిస్టమ్ నిర్మిస్తాం. విశాఖలో ఏఐ డేటా సెంటర్ల నుంచి.. రాష్ట్రవ్యాప్తంగా తయారీ కేంద్రాల వరకు భారతదేశ తొలి పూర్తిస్థాయి ఎకోసిస్టమ్ నిర్మించడమే మా లక్ష్యం. ఈ ఎకో సిస్టమ్ లో డేటా సెంటర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, రెన్యూవబుల్ ఎనర్జీ, కూలింగ్, థర్మల్ మేనేజ్ మెంట్, కాంపోనెంట్ మానుఫ్యాక్చరింగ్, స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ఉంటాయి.

2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఉమ్మడి ఏపీలో చంద్రబాబు గారి 2020 విజన్ ను అందరూ విమర్శించారు. ఆయనను సరిగా అర్థం చేసుకోలేదు. చంద్రబాబు గారు దార్శనిక నేత. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం. దీనిని కచ్చితంగా సాధిస్తాం. భవిష్యత్ లో కూలింగ్ ముఖ్యపాత్ర పోషిస్తుంది. అందరూ ఏపీనే ఎందుకు ఎంచుకుంటున్నారని అడుగుతున్నారు. ఇందుకు మూడు కారణాలు ఉన్నాయి. అద్భుతమైన ట్రాక్ రికార్డ్, అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఏపీకి ఉన్నారు. కసితో పనిచేసే టీమ్ ఉంది. శాసనసభ్యుల్లో 50శాతం మంది కొత్తగా ఎన్నికైన వారు ఉన్నారు. 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు. నేను సీనియర్ మంత్రిని. రెండో పర్యాయం మంత్రిగా పనిచేస్తున్నాను. చంద్రబాబు గారి విజన్ సాధనకు మేమంతా కసితో పనిచేస్తున్నాం. రెండో కారణం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. అందరం కలిసి చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఒక్క జూమ్ కాల్ తోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏపీకి వచ్చింది. స్పీడ్ అనేది చాలా ముఖ్యం. మూడో కారణం ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఏపీలో నమో అంటే ప్రధాని నరేంద్ర మోదీ గారు, ముఖ్యమంత్రి నాయుడు గారి కలయిక. ఇద్దరూ 75 ఏళ్ల యువకులు. వారిలో 25 ఏళ్ల యువకులు ముగ్గురు ఉన్నారు. భూకేటాయింపుల నుంచి అనుమతుల వరకు మేం మీతో కలిసి ఉంటాం. ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. ఏం అవసరం వచ్చినా వాట్సాప్ మెసేజ్ దూరంలో అందుబాటులో ఉంటాం.

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నాం. పెట్టుబడులు కేవలం డబ్బు కోసం మాత్రమే కాదు.. మన యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పన కోసం నైపుణ్యం పోర్టల్ ను తీసుకువస్తున్నాం. దీనిద్వారా యువతకు పరిశ్రమలకు అవసరమైన శిక్షణ అందిస్తాం. క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నాం. విశాఖ గ్లోబల్ ఏఐ హబ్ గా రూపుదిద్దుకుంటుంది. చివరగా క్యారియర్ ఏపీని ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని... క్యారియర్ సంస్థ ఇక్కడ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెంటర్ ను కూడా ఏర్పాటుచేయాలని మంత్రి కోరారు. అనంతరం మంత్రి లోకేష్ ను సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఛైర్మన్ అండ్ సీఈవో డేవిడ్ ఎల్.గిట్లిన్, క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ క్లైమేట్ సొల్యూషన్స్ ఏసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా ప్రెసిడెంట్ మేకేల్ ఎల్.గియర్డెస్, క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్(క్యారియర్ ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ సుందరేశన్ నారాయణన్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఆపరేషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మైక్ డుయిజర్, చీఫ్ పీపుల్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నడియా విల్లెనెవ్, శ్రీసిటీ కో-ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లను ప్రోత్సహించాలి


మొదటి పేజి తరువాయి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రఘురాం రాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తన సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా రఘురాం రాజన్ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెరగాలంటే యువతలో నైపుణ్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించాలంటే ప్రభుత్వం అనుసరించే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలు కీలకం అవుతాయని తెలిపారు. స్టార్టప్‌లను ప్రోత్సహించడం, మానవ వనరుల అభివృద్ధికి పౌష్టికాహార లోపాన్ని అధిగమించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. తమిళనాడు తరహా పారిశ్రామిక విధానం అనుసరిస్తే మరిన్ని పెట్టుబడులు ఆకర్షించవచ్చని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర విద్యావ్యవస్థలో పాఠశాల స్థాయి నుంచి ఉన్నత, సాంకేతిక, వైద్య విద్య వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను ప్రవేశపెట్టేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలనుకుంటున్నామని, దీనికి సంబంధించి మార్గనిర్దేశం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి.. రఘురాం రాజన్‌ను కోరారు. రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా (ఏటీసీ) అభివృద్ధి చేసే ప్రణాళికలను సీఎం వివరించారు. చర్చల అనంతరం, రాబోయే మూడు, నాలుగు నెలల్లో హైదరాబాద్‌ను సందర్శిస్తానని రఘురాం రాజన్ తెలిపారు.

# సత్య నాదెళ్ల వంటి వాళ్లు ఇచ్చే విరాళాలకు కూడా లెక్కలు లేవు

హైదరాబాద్: విద్యా రంగంలో పెరుగుతున్న ఫీజుల దోపిడీపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి కోట్లు దండుకుంటున్నాయని, వీటిని నియంత్రించకపోతే రాష్ట్రవ్యాప్త పోరాటం చేస్తామని కవిత హెచ్చరించారు. విద్యాశాఖ బాధ్యతలు కూడా ముఖ్యమంత్రే చూస్తున్నప్పటికీ, స్కూల్ ఫీజులు 50 నుండి 120 శాతం పెరిగినా పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మే నెలలోనే 'ఫీజుల నియంత్రణ చట్టం' తీసుకురావాలని డిమాండ్ చేశారు. తమిళనాడులో ఉన్నట్లుగా శాశ్వత నియంత్రణ అధికారిని నియమించాలని లేదా గుజరాత్ తరహాలో ప్రాథమిక, ఉన్నత విద్యలకు నిర్ణీత ఫీజుల పరిమితిని అమలు చేయాలని సూచించారు. ప్రైవేట్ స్కూళ్ల దోపిడీపై స్పందిస్తూ... గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా ప్రభుత్వం తక్షణమే జీవో విడుదల చేయాలని కవిత కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతి రావు కమిషన్ వేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ స్కూళ్ల ధోరణిని అడ్డుకోవాలన్నారు. తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకుని విద్యాసంస్థలు వ్యాపారం చేస్తున్నాయని, దీనికి రాజకీయ నాయకులే మద్దతుగా నిలవడం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వ్యవహారంపై ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వ స్థలంలో ఉన్న ఈ స్కూల్‌లో ఏకంగా 120 శాతం ఫీజు పెంచడం దారుణమని మండిపడ్డారు. స్కూల్ కమిటీలో ఉన్న ప్రభుత్వ పెద్దలు అక్కడి 30 ఎకరాల భూమిని కొట్టేసే కుట్ర చేస్తున్నారని, సత్య నాదెళ్ల వంటి ప్రముఖులు ఇచ్చే విరాళాలకు లెక్కలు లేవని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి వెంటనే సమీక్ష నిర్వహించాలని, లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని కవిత స్పష్టం చేశారు.

# హార్టికల్చర్‌పై ప్రత్యేక దృష్టి.. బ్యాంకులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రాధాన్యతా రంగాలకు రుణ పరపతిని పెంచే లక్ష్యంతో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను నాబార్డు రూపొందించిన రుణ ప్రణాళికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో నిన్న జరిగిన ఈ కార్యక్రమంలో రూ.5,11,491 కోట్లతో కూడిన 'స్టేట్ ఫోకస్ పేపర్'ను ఆయన విడుదల చేశారు. గతేడాది (2025-26) ప్రణాళిక అయిన రూ.4.24 లక్షల కోట్లతో పోలిస్తే ఇది దాదాపు 20 శాతం అధికం కావడం గమనార్హం. ఈ రుణ ప్రణాళికలో వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ రూ.2.55 లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో పంట రుణాల కోసం రూ.1.66 లక్షల కోట్లు కేటాయించారు. అదేవిధంగా, రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో కీలకమైన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)కు రూ.1.64 లక్షల కోట్లు కేటాయించడం జరిగింది. పశుసంవర్ధక శాఖకు రూ.34,972 కోట్లు, మత్స్య రంగానికి రూ.21,098 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. హార్టికల్చర్‌ను ప్రోత్సహించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి బ్యాంకులు, నాబార్డు అధికారులు పూర్తి మద్దతు అందించాలని పిలుపునిచ్చారు. ఏటా 450 లక్షల మెట్రిక్ టన్నుల హార్టికల్చర్ ఉత్పత్తులను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఉద్యాన పంటల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూ.5,313 కోట్లు కేటాయించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు సీజీఎం ఎం.ఆర్. గోపాల్, జీఎం కే.వి.ఎస్. ప్రసాద్‌తో పాటు ఎస్ఎల్‌బీసీ, ఎస్‌బీఐ, కెనరా బ్యాంక్, ఏపీ గ్రామీణ బ్యాంక్, ఆప్కాబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### శబరిమల సెగ.. కేరళలో ఆ ఇద్దరు మంత్రుల
# ఓటమికి 'దేవస్వం' కారణమైందా?

మొదటి పేజి తరువాయి


అనే దానిపై తీవ్రమైన చర్చ జరుగుతోంది. ఇటీవల ముగిసిన ఎన్నికల్లో సీపీఐ(ఎం) సీనియర్ నేతలు, మంత్రులుగా పనిచేసిన కడకంపల్లి సురేంద్రన్, వీఎన్ వాసవన్ అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. 2016-21 మధ్య లెఫ్ట్ ప్రభుత్వంలో దేవస్వం మంత్రిగా పనిచేసిన సురేంద్రన్, కాజకూటం నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ విజయంపై కన్నేశారు. అయితే, బీజేపీ సీనియర్ నేత వి. మురళీధరన్ చేతిలో ఆయన ఓడిపోయారు. అలాగే, 2021-26 మధ్య దేవస్వం శాఖను చూసిన వాసవన్, తన సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నాటకం సురేశ్ చేతిలో పరాజయం చవిచూశారు. ఈ ఓటముల వెనుక ప్రభుత్వ వ్యతిరేకత, స్థానిక సమీకరణాలు ఉన్నప్పటికీ, శబరిమల అంశం ప్రచారంలో ప్రధానంగా నిలిచింది. ముఖ్యంగా 'శబరిమల బంగారు కుంభకోణం' ఆరోపణలను కాంగ్రెస్, బీజేపీలు తమ ప్రచారాస్త్రంగా మార్చుకున్నాయి. ఈ ఇద్దరు మంత్రులనే కాకుండా మొత్తం లెఫ్ట్ ప్రభుత్వంపైనే విమర్శలు ఎక్కుపెట్టాయి. ఆలయ వ్యవహారాల నిర్వహణలో ప్రభుత్వ వైఖరిపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తమకు అనుకూలంగా మలచుకోవడంలో విపక్షాలు సఫలమయ్యాయని విశ్లేషకులు భావిస్తున్నారు. కేరళలో శబరిమల కేవలం ఒక పుణ్యక్షేత్రం కాదు, అదొక సున్నితమైన భావోద్వేగ, రాజకీయ అంశం. అయ్యప్ప ఆలయానికి సంబంధించిన ఏ చిన్న వివాదమైనా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ ఎన్నికల్లో ఆ నమ్మకాన్ని, సెంటిమెంట్‌ను విపక్షాలు బలంగా ఉపయోగించుకున్నాయి. దేవస్వం శాఖతో ప్రత్యక్ష సంబంధం ఉన్న ఇద్దరు మంత్రులు ఒకేసారి ఓడిపోవడం యాదృచ్ఛికమా? లేక శబరిమల వివాదాల ప్రభావమా? అనేదానికి స్పష్టమైన సమాధానం చెప్పలేకపోయినా, ఈ పరిణామం లెఫ్ట్ ఫ్రంట్‌కు ఇబ్బందికర ప్రశ్నలను మిగిల్చింది. విశ్వాసం, పాలన ముడిపడి ఉన్న కేరళ రాజకీయాల్లో నమ్మకాలకు సంబంధించిన అంశాలు ఎన్నికల ఫలితాలను ఎంతగా ప్రభావితం చేస్తాయో ఈ తీర్పు స్పష్టం చేస్తోంది.

### విమర్శించడం తప్ప పేర్ని నానికి బందరు
# ప్రయోజనాలు పట్టవు: కొల్లు రవీంద్ర



అమరావతి: బందరు (మచిలీపట్నం) చరిత్ర తిరగరాసేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర ధీమా వ్యక్తం చేశారు. బందరులో తాగునీటి పైపులైన్లు, డీడబ్ల్యూఎమ్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఆయన... ప్రతి ప్రాంతానికి రోడ్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కేవలం విమర్శలకే పరిమితమైన మాజీ మంత్రి పేర్ని నానికి బందరు ప్రయోజనాలు పట్టవని మండిపడ్డారు. అభివృద్ధి పనులను ఎవరైనా అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రధానంగా తాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 28 లక్షలతో పనులు చేపడుతున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో బందరు రూపురేఖలు మారుస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందకుండా చేసిందని, కరగ్రహారం లేఅవుట్ పేరుతో భూములను తక్కువకు కొని ప్రభుత్వానికి ఎక్కువ ధరకు అమ్మి దోచుకున్నారని ఆరోపించారు. ఇనుము దొంగతనంపై పేర్ని నాని చేస్తున్న ఆరోపణలను కొట్టిపారేస్తూ, నిరుపయోగంగా ఉన్న ఇనుమును ప్రజల అవసరాల కోసం వినియోగించడంలో తప్పులేదని మంత్రి స్పష్టం చేశారు.

# తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల భర్తీ



హైదరాబాద్: తెలంగాణలో నామినేటెడ్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. 17 కార్పొరేషన్లకు ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఛైర్మన్‌గా బొమ్మ శ్రీనివాస్, కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బండి రమేష్, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఛైర్మన్‌గా బస్వరాజు శ్రీనివాస్.. హ్యాండ్లూమ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా గూడెం వెంకటరమణ, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్‌గా శ్రీనివాస్, పెరికి కార్పొరేషన్ ఛైర్మన్‌గా కొంగర వెంకటేశ్వర్లు, వెలమ కార్పొరేషన్ ఛైర్మన్‌గా జువ్వాడి నర్సింగ్‌రావు, యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా రఘునాథ్ యాదవ్, వాషర్ మెన్ - డాక్టర్ అజయ్ కుమార్, గీత కార్మిక - చంద్ర శేఖర్ గౌడ్, మేర-సంగ వెంకట్ రాజం, వాల్మీకి బోయ - గట్టు తిమ్మప్ప, వడ్డెర ఫెడరేషన్- గుంజా రేణుక, లైవ్ స్టాక్ - చరణ్ కౌశిక్ యాదవ్‌లను ప్రభుత్వం నియమించింది.

## ఖమ్మం జిల్లా కోర్టులో భూగర్భ జలాల పెంపునకు శ్రీకారం

- 'రూఫ్‌టాప్ రైన్ వాటర్ హార్వెస్టింగ్' వ్యవస్థ ప్రారంభం



ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఖమ్మం జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రూఫ్‌టాప్ రైన్ వాటర్ హార్వెస్టింగ్ (వర్షపు నీటి సంరక్షణ) వ్యవస్థను బుధవారం ఘనంగా ప్రారంభించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజా గోపాల్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ ప్రాజెక్టును ప్రారంభించారు.?భూగర్భ జలాల పెంపునకు స్వేచ్ఛ ఎన్జీఓ కృషి?సామాజిక బాధ్యతలో భాగంగా చల్లా కోటయ్య , స్వేచ్ఛ ఎన్జీఓ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నిర్మాణాన్ని చేపట్టారు. భవనం పైకప్పు నుంచి వచ్చే వర్షపు నీటిని వృథా పోనివ్వకుండా, శాస్త్రీయ పద్ధతిలో భూగర్భంలోకి పంపడం ద్వారా కోర్టు ప్రాంగణంలో జలవనరులను మెరుగుపరచడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం.?"భవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని, ప్రతి నీటి చుక్కను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. కోర్టు ప్రాంగణంలో ఇలాంటి వ్యవస్థను ఏర్పాటు చేయడం ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు ఆదర్శప్రాయం."ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖమ్మం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎడ్లపల్లి రమేష్, జనరల్ సెక్రటరీ కొప్పుల రవి కుమార్ తెలంగాణా బార్ కౌన్సిల్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు ,ఈసి మెంబెర్స్, సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కి స్వేచ్ఛ స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## పబ్బతి నరేష్ 2వ వర్ధంతి(రాగి అంబలి)పంపిణి

-వేసవి కాలం(రాగి అంబలి)తో ఆరోగ్యం సుభిక్షం

-మానవసేవ యే మాధవసేవ అంటూ పబ్బతి నరేష్ 2వ వర్ధంతి,(రాగి అంబలి)పంపిణి చేసిన కుటుంబ సభ్యులు




నేటిశుభోదయ:తలకొండపల్లి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర పబ్బతి నరేష్ 2వ వర్ధంతి,సందర్భంగా పబ్బతి పద్మమ్మ కొడుకు శివదత్త (కానిస్టేబుల్)(రాగి అంబలి)అరటి పండ్లు పంపిణి,వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా శివదత్త మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పబ్బతి శివ దత్త కుటుంబ సభ్యులు ,వెంకటాపూర్ ఉప సర్పంచ్ చంద్రశేఖర్,నాయకులు,ఆరిఫ్,విజయ్,శేఖర్,వినోద్,రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.




## మొక్క జొన్నలతోపాటే జొన్నలు కొనుగోలు నిర్ణయం అభినందనీయం

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్గ ఉపసంఘం

తుమ్మల చొరవతో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా రైతులకు న్యాయం చేస్తున్న ప్రభుత్వం- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: మొక్కజొన్నలతోపాటు జొన్నలను కొనుగోలు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించిందని, కేంద్ర (బి జె పి) ప్రభుత్వం మొక్కజొన్నలకు మద్దతు ప్రకటన వరకే పరిమితమైందని ఆచరణ శూన్యం అని కళ్ళు ఉండి చూడలేని వారిలా రాష్ట్ర బి జె పి ఎంపీ లు, తెలంగాణ రాష్ట్రానికి చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు వ్యవహరిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఎద్దేవా చేశారు. భారమైన రైతులకు న్యాయం చేయాలనే సదుద్దేశంతో ప్రజాపాలన గావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మొక్కజొన్నల కొనుగోలు మార్కఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నదని, మక్కలతోపాటు జొన్నలు కొనుగోలు చేయాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయం తీసుకోవటం అభినందనీయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హర్షం వెలిబుచ్చారు. అదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు లకు ఖమ్మం జిల్లా రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ఒక్క సంవత్సరంలోనే ప్రభుత్వం వివిధ పంటల కొనుగోలుకు 6 వేల కోట్ల వరకు వ్యయం చేసిందని, మొక్కజొన్న, జొన్న పంటలను పి ఎస్ ఎస్ (ప్రైస్ సపోర్ట్ స్కీమ్) పరిధిలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నదన్నారు.అదేవిధంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణాలో రైతుల శ్రేయస్సు కొరకు రైతు సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. అదే జిల్లాకు చెందిన మంత్రి వర్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ రఘునందనరావుపై మండిపడ్డారు, చేతనయితే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రైతు సంక్షేమానికి పాటుపడాలని హితవు పలికారు. వారి వ్యాఖ్యలు గర్హానీయమని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామానికి చెందిన పాసిని నాగేశ్వరరావు గౌడ్, స్వరూప దంపతుల కుమార్తె చాతుర్య, మామిడి సీతారాములు గౌడ్ ,సత్యవతి దంపతుల కుమారుడు ఉదయ్ కుమార్ ల వివాహ వేడుక బుధవారం పాలేరులోని బీవీ.రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరగగా ఈ వేడుకకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుడిగాలి కిషన్ రావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మంకెన వాసు, కాంగ్రెస్ నాయకులు జూకూరి గోపాలరావు, బజ్జూరి వెంకటరెడ్డి, బాలకృష్ణారెడ్డి, బెల్లంకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లిలో ఆధ్యాత్మిక వెల్లువ

శ్రీవారి సన్నిధిలో వైభవంగా 'మహా కుంభాభిషేకం'

- సతీసమేతంగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





అన్నపురెడ్డిపల్లి, నేటి శుభోదయ ::: భక్తి భావం వెల్లివిరిసింది వేద మంత్రం జయజయధ్వానమై ప్రతిధ్వనించింది. అన్నపురెడ్డిపల్లి శ్రీశ్రీశ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం బుధవారం ఆధ్యాత్మిక కోలాహలంగా మారింది. లోక కల్యాణార్థం నిర్వహించిన మహా కుంభాభిషేక మహోత్సవంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాధురి దంపతులు పాల్గొన్నారు. పరమపూజ్య శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి వారి దివ్య పర్యవేక్షణలో జరిగిన ఈ క్రతువుతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక పారవశ్యంలో మునిగిపోయింది.

### - వేదోక్తంగా కుంభాభిషేక క్రతువు

బ్రహ్మ ముహూర్తం నుంచే అర్చక బృందం హోమగుండాల వద్ద జపాలు, హోమాలు నిర్వహించారు. అనంతరం చినజీయర్ స్వామి వారి దివ్య హస్తాల మీదుగా కలశాలకు పవిత్ర జలాలతో అభిషేకం చేస్తుండగా, భక్తుల గోవింద నామస్మరణతో దిక్కులు పిక్కటిల్లాయి. ఈ మహోన్నత ఘట్టాన్ని మంత్రి పొంగులేటి దంపతులు భక్తిశ్రద్ధలతో వీక్షించారు. అనంతరం జరిగిన వేదాశీర్వచన కార్యక్రమంలో పండితులు మంత్రి దంపతులకు స్వామివారి శేషవస్త్రాన్ని, ప్రసాదాన్ని అందజేసి దీవించారు.

### ప్రజల క్షేమం కోరి పూజలు

దర్శనానంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ "చినజీయర్ స్వామి వారి పావన హస్తాల మీదుగా ఈ కుంభాభిషేకం జరగడం మనందరి అదృష్టం. స్వామివారి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని మనసారా ప్రార్థించాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయ



# పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రజలకు సమయానికి సేవలు అందేలా చర్యలు

: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- సాదా బైనామా పెండెన్సీని మార్గదర్శకాల ప్రకారం పూర్తిగా క్లియర్ చేయాలి
- భూ భారతీ, మీ సేవా, రెవెన్యూ సదస్సుల దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి
- ప్రతి మండలంలో లభ్యమయ్యే ప్రభుత్వ భూములపై సమగ్ర నివేదిక సమర్పించాలి
- పౌర సేవల దరఖాస్తుల్లో పెండెన్సీకి అవకాశం లేదు
- భూ భారతీ స్లాట్లలో ఆలస్యం సహించబోం, సమయానికి రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి
- మార్గదర్శకాల ప్రకారం అన్ని దరఖాస్తులను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలి
- ప్రజావాణి వినతులను 15 రోజుల్లో పరిష్కరించాలి
- రెవెన్యూ శాఖపై సమీక్షించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: రెవెన్యూ శాఖలో పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రజలకు సమయానికి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మీ సేవా, భూ భారతీ, సాదా బైనామా, ప్రభుత్వ భూములు, పెండింగ్ సర్వేలు, ఇసుక, ఎస్ఐఆర్ వంటి అంశాలపై సమీక్షించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సాదా బైనామా అంశంపై ప్రత్యేకంగా ఆరా తీసిన కలెక్టర్,ఎన్ని నోటీసులు జారీ చేశారు, ఎన్ని ఫీల్డ్ ఎన్క్వైరీలు నిర్వహించారు, ఎన్ని అర్హులను గుర్తించారు, ఎన్ని దరఖాస్తులను ఆర్డీవోకు పంపించారో నివేదికలో స్పష్టంగా చూపించాలని ఆదేశించారు. జిల్లాలో సాదా బైనామాకి సంబంధించి తహసీల్దార్లు మార్గదర్శకాల ప్రకారం అన్ని పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.సాదా బైనామా మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 2014 జూన్ 2కు ముందు జరిగిన లావాదేవీలకే ప్రాధాన్యత ఇవ్వాలని, దరఖాస్తుదారులు భూమి స్వాధీనంలో ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ భూమి ఒక్క అంగుళం కూడా రెగ్యులరైజ్ చేయరాదని, సరైన ఆధారాలు లేకుండా భూమి యాజమాన్యం మారకూడదని హెచ్చరించారు. ఆమోదించిన దరఖాస్తులకు పంచనామా తప్పనిసరి కాగా, తిరస్కరణ లకు కారణాలు, ఎన్క్వైరీ నివేదిక సరిపోతుందని తెలిపారు. భూమి స్థితిగతులపై పొరుగు పట్టాదారుల అభిప్రాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.భూ భారతీ పెండింగ్ స్లాట్లపై సమీక్షిస్తూ, రిజిస్ట్రేషన్ జరగని ప్రతి స్లాట్‌కు కారణాలు నమోదు చేయాలని, నిర్దిష్ట సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తి చేయని వారి స్లాట్లు రద్దు అవుతాయని ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. భూ భారతీ క్లియరెన్స్ ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తూ, ప్రతి రోజు 3 మండలాల నుండి క్లియర్ చేసిన ఫైళ్లను జిల్లా స్థాయికి తుది ఆమోదం కోసం పంపించాలని తెలిపారు. జిల్లా స్థాయి ఆపరేటర్ మండల అధికారులతో సమన్వయం చేస్తూ, పంపిన ప్రతి ఫైల్‌కు భౌతిక ప్రతులు తప్పనిసరిగా జిల్లా కార్యాలయానికి చేరేలా చూడాలని సూచించారు.రెవెన్యూ సదస్సుల్లో పెండింగ్ దరఖాస్తులపై మాట్లాడుతూ, అసైన్‌మెంట్ భూములను మినహాయించి, మిగతా దరఖాస్తులను మార్గదర్శకాల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. మీ సేవా దరఖాస్తులను తహసీల్దార్లు సమయానికి క్లియర్ చేయాలని, పౌర సేవలకు సంబంధించిన దరఖాస్తుల్లో పెండెన్సీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. తదుపరి సమీక్ష నాటికి ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి మండలంలో లభ్యమయ్యే ప్రభుత్వ భూముల వివరాలు, విస్తీర్ణం, అభివృద్ధి కార్యక్రమాలకు అనుకూలతపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. భూములను 5, 10, 20 ఎకరాల విభాగాలుగా వర్గీకరించి, రహదారి సౌకర్యం ఉన్నవి, లేనివి అని స్పష్టంగా చూపించాలని సూచించారు. నేలకొండపల్లి మండలంలో ఇప్పటికే స్వయం సహాయక సంఘానికి పెట్రోల్ బంక్ కోసం భూమి కేటాయించిన నేపథ్యంలో, రైస్ మిల్ ఏర్పాటు కోసం మరో 5 ఎకరాల భూమి లభ్యతపై పరిశీలించి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు.2025 ఓటర్ల జాబితాను 2002 ఓటర్ల జాబితాతో మార్గదర్శకాల ప్రకారం ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ నిర్వహించాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ తక్కువగా ఉన్న చోట్ల బూత్ స్థాయి అధికారుల పనితీరును నిరంతరం సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకే ఓటరు రెండు చోట్ల నమోదు కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఒక్క చోట మాత్రమే నమోదు ఉండేలా చూడాలని మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అభివృద్ధి పనులు, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఎలాంటి ఇసుక సమస్యలు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. 'మన ఇసుక వాహనం' విధానం ప్రకారం ఎవరైనా సాండ్ బజార్ ద్వారా ఇసుకకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి దరఖాస్తులను పరిశీలించి టోకెన్ జారీ చేస్తారని, విధానాన్ని కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. సాండ్ బజార్‌లో లభించే ఇసుక తక్కువ ధరలో అందుబాటులో ఉన్నందున ప్రజలు పొందాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని గ్రీవెన్స్ విభాగానికి పంపించి, అక్కడి నుంచి సంబంధిత అధికారులకు పంపాలని తెలిపారు. ప్రతి వినతిని ప్రజావాణి ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయడంతో పాటు, తీసుకున్న చర్యల నివేదికను కూడా నమోదు చేయాలని సూచించారు. ఏ వినతీ 15 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదని, 15 రోజులు దాటిన వినతుల వివరాలను కలెక్టర్‌కు నివేదించాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు తమకు వచ్చిన ప్రతి వినతిని 15 రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్లు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్లు, ఆర్ఐలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వైద్య, ఆరోగ్యశాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ చేపట్టాం

## అతి త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం లు , నర్సింగ్ ఆఫీసర్ల ఫలితాలు విడుదల చేస్తాం.

విద్యా, వైద్య, మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యం.

బాలసదనాలను ప్రభుత్వ, జూ= నిధులతో అభివృద్ధి చేస్తాం.

అంగన్వాడీలను, బాల సదనాలను కాపాడుకునే గురుతర బాధ్యత ప్రభుత్వానిధి.

అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణం, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తాం.

వికలాంగులకు స్కూటీలను పంపిణీ చేశారు.

నారాయణఖేడ్ లో ప్రజా పాలన





నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యాచరణ అమలు కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బాలసదనంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరైనారు. బాల సదనం నూతన భవనాన్ని స్థానిక మీూా సంజీవ రెడ్డి, పీూ సురేష్ షెట్కర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామన్నారు . త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాలను వెల్లడిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారత, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా బాల సదనాలను, అంగన్వాడీలను కాపాడుకునే గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు . రాష్ట్రంలో అంగన్వాడీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీ, బాలింతలకు, 3 నుండి 6 ఏండ్ల పిల్లలకి ఒక పూట సంపూర్ణ భోజనం, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందించడం, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్య అందించడంతోపాటు పోషకాహారం, ఆరోగ్యం , ప్రీ - స్కూలు, రోగ నిరోధకత, రిఫరల్ సేవలు, ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో ఏ ఎన్ ఎం లు, అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు సేవలను అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీరి సేవలను మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బాలసదనం బాలికలతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో తక్షణమే ఆర్ఓ ప్లాంట్ ని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అనంతరం వికలాంగులకు స్కూటీలను పంపిణీ చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారోత్సవాలలో జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ శుభ్రత, 18 సంవత్సరాల పైబడిన సిసిఐ పిల్లలను గుర్తించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట, అత్యవసర సర్టిఫికెట్లు ఆరోగ్య కార్డుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, సంస్థల నుండి పిల్లలను బయటికి డిశ్చారీ చేసి తిరిగి వారికి పునరావాస కల్పించుట మరియు ఫాలో అప్ ప్రక్రియ, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చేర్పు ప్రక్రియ లాంటివి జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రశాంత్, జణూూ సుజాత, ఆశ్రమ నిర్వాహకురాలు విజయ కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# తుమ్మలపల్లి గ్రామ రైతుల ఆవేదన

**- వరి కొనుగోలు ఆలస్యం, అధికారుల నిర్లక్ష్యం**





ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో వరి కోత పూర్తయి దాదాపు 15 నుండి 20 రోజులు గడిచినా ఇప్పటివరకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు గ్రామానికి వచ్చి వెళ్లిపోతున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని రైతులు విమర్శిస్తున్నారు.వరి ధాన్యం పొలాల్లోనే నిల్వ ఉండటంతో, ఇటీవల వర్షాల కారణంగా పంట నష్టపోయే ప్రమాదం నెలకొంది. గంట గంటకు ఎండలో ఆరబెట్టడం, వాన పడితే కప్పుకోవడం వంటి కష్టాలు పడుతున్నామని రైతులు చెబుతున్నారు. బస్తాల కొరత కూడా తీవ్రంగా ఉందని తెలిపారు.ఒక ఎకరానికి 12--13 క్వింటాళ్ల దిగుబడి వచ్చినప్పటికీ, వరి,మొక్కజొన్న పంటలు కొనుగోలు లేక రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, బస్తాలు అందించి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.రైతుల , "అన్నదాతలను ఆదుకునే పరిస్థితి లేదు. అధికారులు చూస్తూ వెళ్లిపోతున్నారు. కలెక్టర్ దివాకర టిఎస్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి" రైతన్నలు కోరుతున్నారు.

# 50 వ డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని 50 వ డివిజన్ బుర్హాన్ పురం, రాపర్తి నగర్ లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ఆధ్వర్యంలో డ్రైన్ లు, రోడ్ల కు బుధవారం శంకుస్థాపన జరిగింది. ముఖ్యఅతిథిగా మేయర్ పూనుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార హాజరయ్యారు.ఈ సందర్భంగా నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, సమయానికి పూర్తి కావాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. 50 డివిజన్లో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు. 50 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దలు కుదుమూరి రాము, వనం శ్రీను, వనం లక్ష్మీ నరసయ్య, చిన్ని, ఎండి గౌస్, గంటా భీమయ్య, హుస్సేన్ , యూనిస్, మీరా, సంజయ్, రూపక్, కాళీ, తదితరులు పాల్గొన్నారు.


# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సింథటిక్ ట్రాక్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సింథటిక్ ట్రాక్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశించారు.లకారం ట్యాంక్ బండ్ వద్ద జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించారు. ఖానాపురం హవేలీ ఊర చెరువు నుంచి ధంసలాపురం వరకు నిర్మిస్తున్న ట్రంక్ మెయిన్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధంసలాపురం వద్ద ఎస్టీపీ ఏర్పాటు చేసి శుద్ధి చేసిన నీటిని సమీప చెరువులకు విడుదల చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ట్రంక్ మెయిన్‌కు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం సింథటిక్ ట్రాక్ పనులను పరిశీలించిన కలెక్టర్, పనులు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన చిన్నపాటి పనులను వచ్చే రెండు, మూడు రోజుల్లో పూర్తి చేసి ఉపయోగానికి సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ పనులు తనిఖీ సందర్భంగా పబ్లిక్ హెల్త్ డిఈ నవీన్ కుమార్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, క్రీడా కోచ్‌లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# బోయిని వారి పెళ్లివేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :సంగారెడ్డి పట్టణంలోని ఎస్ వి ఎస్ గార్డెన్ కన్వెన్షన్ శిల్పారామం నందు నిర్వహించిన బోయిని రాజేశ్వరి రాజు దంపతుల ఏకైక పుత్రిక అంజలి శ్రీకాంత్ ముదిరాజ్ ల వారి వివాహ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి ఆనందాన్ని పంచుకున్నారు.

పులిమామిడి రాజుకు వివాహ వేడుక నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు మరియు స్థానికులుపాండు, సుధాకర్, హన్మంతు, నర్సింలు, కృష్ణమూర్తి, పోచయ్య, అశోక్, శంకరయ్య, భూమేష్ మొదలగు వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ..

వివాహం అనేది రెండు కుటుంబాల కలయిక అని, వధూవరులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది.

# నేడు బోనకల్, మధిర మండలాల్లో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన

**- రూ. 52 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**



ఖమ్మం, నేటి శుభోదయ :::పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గురువారం బోనకల్, మధిర మండలాల్లో విస్తృతంగా పర్యటించనున్నారు. ఎంపీ నిధులు రూ. 52 లక్షల వ్యయంతో ఆయా గ్రామాల్లో చేపట్టిన 12 సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.- పర్యటన వివరాలు ఇలా ఉదయం 9:30 గంటలకు తుటికుంట్లలో రూ. 5 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేయడంతో ఎంపీ పర్యటన ప్రారంభం కానుంది. అనంతరం 9:45 గంటలకు ముష్టికుంట్లలో రూ. 5 లక్షలతో నిర్మించిన రోడ్డును ప్రారంభిస్తారు. 10 గంటలకు చిరునోములలో రూ. 4.50 లక్షల పనులకు, 10:30 గంటలకు పెద్ద బీరవల్లిలో రూ.4 లక్షల పనులకు, 11 గంటలకు చిన్న బీరవల్లిలో రూ.4.50 లక్షల పనులకు, 11:30 గంటలకు రాపల్లిలో రూ. 4 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపనలు చేస్తారు. ఉదయం 10:15 గంటలకు బోనకల్ కేంద్రంలో రూ. 5 లక్షలతో పూర్తి చేసిన రోడ్డును ఎంపీ ప్రారంభించనున్నారు.మధ్యాహ్న భోజన విరామం అనంతరం సాయంత్రం 4 గంటలకు మధిర మండలంలోని వంగవీడులో రూ. 5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభిస్తారు. 4:30 గంటలకు సిరిపురంలో రూ. 5 లక్షల పనులకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 6గంటలకు నిధానపురంలో రూ. 5 లక్షలతో పూర్తి చేసిన రోడ్డును ప్రారంభించి, చివరగా 6:30 గంటలకు రాయపట్నంలో రూ. 5 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి బుధవారం ఈమేరకు ఓ ప్రకటన విడుదలైంది.

# రోప్ వే పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ఖిల్లా వద్ద రోప్ వే పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం ఖమ్మం ఖిల్లా వద్ద జరుగుతున్న రోప్ వే పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రస్తుతం లోయర్ స్టేషన్ పాయింట్ వద్ద పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పనుల వేగాన్ని పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.వర్షాకాలంలో పనులు నిలిచిపోకుండా ఉండేందుకు అవసరమైన పనులను ఇప్పుడే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రోప్ వే కేబిన్ల తయారీ పనులు కోల్‌కతాలో సమాంతరంగా పూర్తి చేయాలని సూచించారు. రోప్ వే ప్రాజెక్ట్ ద్వారా పర్యాటకాభివృద్ధి జరుగుతుందని, ఖమ్మం ఖిల్లా ప్రాంతాన్ని ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. రోప్ వే నిర్మాణంలో నాణ్యత, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ రోప్ వే పనులు పరిశీలనలో డిప్యూటీ ఇంజనీర్ రామకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్, ఏజెన్సీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పిఆర్ 126 వరి ధాన్యం కొనుగోలు చేయాలి

**- కాటాలు వేసిన ధాన్యం బస్తాలు సమీప మిల్లులకు తరలించే అవకాశం ఇవ్వాలి**

**- గన్ని సంచులు సరఫరా చేయాలి.- తహశీల్దార్ కార్యాలయం వద్ద మల్లుపల్లి రైతులు ఆందోళన.ప్రజా సంఘాలు మద్దతు**




కొణిజర్ల, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని మల్లుపల్లి, పల్లిపాడు తదితర గ్రామాల్లో పండించిన పిఆర్ 126 వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కాటాలు వేసిన ధాన్యం బస్తాలు సమీప మిల్లులకు తరలించే అవకాశం కల్పించాలని, గన్ని సంచులు సరఫరా చేయాలి అని డిమాండ్ చేస్తూ బుధవారం కొణిజర్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద మల్లుపల్లి రైతులు నిరసన వ్యక్తం చేశారు.రైతుల ఆందోళన కు తెలంగాణ రైతు సంఘం, గిరిజన సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గత నలభై ఏభై రోజులు గా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాసులు పోసి రైతులు కటాలు కోసం ఎదురుచూస్తున్న గన్ని సంచులు సరఫరా లేదు కటాలు కావడం లేదు అని లారీలు అందుబాటులో లేకపోవడంతో సమస్యలు తీవ్రంగా ఉన్నాయి అని అన్నారు. స్థానిక రైస్ మిల్లులకు ధాన్యం బస్తాలు తరలింపు అవకాశం ఉంటే రైతులు తమ స్వంత ట్రాక్టర్లు తో బస్తాలు తరలింపు చేస్తారని అన్నారు.ఈ సందర్భంగా మండల డిప్యూటీ తహశీల్దార్ రాము, వ్యవసాయ శాఖ మండలాధికారి బాలాజీతో రైతులు, ప్రజా సంఘాల నాయకులతో చర్చలు జరిపిన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్, డిప్యూటీ తాసిల్దార్ ద్వారా జిల్లా సివిల్ సప్లై అధికారులతో ఫోన్‌లో సమస్యలు వివరించారు. దీంతో అధికారులు స్పందించి, పిఆర్ 126 వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైస్ మిల్లర్లు అదనపు తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అలాంటి సమస్యలు రాకుండా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. అలాగే వెంటనే గన్ని సంచులు అందజేసి, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు సమస్యపై వినతి పత్రాన్ని అధికారులకు సమర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు తాళ్ళపల్లి కృష్ణ, జిల్లా సినీయర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, సిఐటియు జిల్లా నాయకులు చెరుకుమల్లి కుటుంబరావు,మల్లుపల్లి మాజీ సర్పంచ్ రాయల నాగేశ్వరరావు, కోయిన్ని భద్రయ్య, దామా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం, కామేపల్లి, నేటి శుభోదయ ::: కామేపల్లి మండలంలో శాశ్వత సాగునీటి పరిష్కారం కొరకు కృషిచేసిన వ్యవసాయ శాఖ మాత్యులు, ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, మాజీ పీఎస్ఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆర్ ఎం రవి, మాజీ ఎంపీటీసీ గబ్రు నాయక్ తదితరులు మంగళవారం హైదరాబాదులో తుమ్మల నివాసంలో స్వయంగా మంత్రిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో సాగునీటి రంగానికి బలాన్ని ఇచ్చే బుగ్గ వాగు ఎడమ వరద కాలువ పనులు సవరించిన అంచనాలకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలియజేయుటకు, కామేపల్లి మండలంలోని 25 కుంటలకు 2019 ఎకరాల ఆయకట్టు కు 24 గ్రామాలకు పూర్తిస్థాయిలో సాగునీటి సమస్యకు పరిష్కారం, అదేవిధంగా రఘునాథపాలెం మండలంలో మొత్తం 13 గ్రామాలకు 31 చెరువులు బుగ్గ వాగు ద్వారా నిండే అవకాశం ఉందని, దీని ద్వారా సాగునీటి రంగానికి శాశ్వత పరిష్కారం చూపిన తుమ్మల కృషి, పట్టుదల కు కామేపల్లి మండల ప్రజలు వారి మేలును ఎప్పటికీ మరచిపోరని, అంతేకాకుండా గతంలో కూడా కామేపల్లి మండలంలో అనేక రోడ్ల తో పాటు, ఇల్లందు నియోజకవర్గంలో అద్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితిని చూసి, నక్సలిజం ప్రాబల్య ప్రాంతాలలో, ఎవరు చేరుకోలేని ప్రాంతాలలో కూడా ధైర్యంగా ప్రాణాలకు తెగించి పర్యటించి రోడ్లు వేయించిన ఘనత వారికే దక్కిందని వారు తెలిపారు.

# ప్రతి ప్రసవం సురక్షితం : ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశానుసారం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ప్రతి ప్రసవం సురక్షితం అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయడం జరిగింది అని ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో గర్భిణీల సురక్షిత ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సూచించారు. తల్లి, శిశువు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా "ప్రతి ప్రసవం సురక్షితం" అనే లక్ష్యంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.గర్భధారణ నిర్ధారణ అయిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో పేరును నమోదు చేసుకొని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. గర్భిణీలు కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవడం, రక్తపోటు, రక్తహీనత, షుగర్ వంటి సమస్యలను ముందుగానే గుర్తించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చన్నారు.గర్భిణీలను రెగ్యులర్ గా ఫాలోఅప్ చేసి, హై రిస్క్ కేసులను గుర్తించాలని, సమయానుకూలంగా రెఫెరల్ చేయాలని, వైద్యాధికారులు, ఫీల్డ్ స్టాఫ్, ఆశా కార్యకర్తలు,అందరు కూడా, ప్రతి గర్భిణీ స్త్రీ ని సురక్షితంగా నార్మల్ డెలివరీ గా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని, 100 శాతం ట్రాకింగ్ హైరిస్క్ కేసులను గుర్తించి, సాధారణ ప్రసవాలు అయ్యేలాగా ప్రోత్సహించాలని, జీరో పర్సెంట్ మెటర్నల్ డెత్ గా జిల్లాను ముందంజలో ఉంచాలని కోరడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిపుణులైన వైద్యులు, సిబ్బంది, అవసరమైన మందులు, ప్రసవ సదుపాయాలు 24 గంటలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో "102" మరియు "108" అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.అలాగే గర్భిణీలు పోషకాహారం తీసుకోవడం, ఐరన్, కాల్షియం మాత్రలు క్రమం తప్పకుండా వాడడం, టీకాలు వేయించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఇంటి ప్రసవాలకు దూరంగా ఉండి, ఆసుపత్రుల్లోనే ప్రసవం జరగేలా కుటుంబ సభ్యులు సహకరించాలని కోరారు.సురక్షిత ప్రసవం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, మాతృ మరణాలు, శిశు మరణాలను తగ్గించవచ్చని అధికారులు తెలిపారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని ప్రతి ప్రసవాన్ని సురక్షితంగా మార్చాలని విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం

**అన్నపరెడ్డి పల్లిలో ఆధ్యాత్మిక వేడుకల సందడి భక్తిపార్వశంతో మహా కుంభాభిషేక కార్యక్రమం కార్యనిర్వహణలో కాళ్లూరి వంశస్థులు**



అన్నపురెడ్డిపల్లి, నేటి శుభోదయ ::: అన్నపురెడ్డిపల్లి మండలం గ్రామంలో కొలువైన శ్రీ శ్రీ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం, ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవం భక్తి, శ్రద్ధ, సంప్రదాయాల సమ్మేళనంగా అంగరంగ వైభవంగా సాగి వేలాది మంది భక్తులను ఆకట్టుకుంది.ఈ పవిత్ర కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పర్యవేక్షణలో జరిగింది. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి కర కమలములచే మహా కుంభాభిషేకం, ప్రాణ ప్రతిష్ఠ వేడుకలు నిర్వహించబడటంతో ఈ కార్యక్రమానికి విశేష ప్రాముఖ్యత ఏర్పడింది.ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి ఆశీర్వాదాలు స్వీకరించారు. టీజీ ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు మారగాని శ్రీనివాసరావు తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమానికి శోభను చేకూర్చారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా ఆలయ



ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమం నిర్వహణలో కాల్లూరి వంశస్థులు శివరాజ్ పవన్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తమ కోరికలు తీర్చుకోవాలని ప్రార్థించారు.కార్యక్రమం అనంతరం ఆలయ ప్రాంగణంలో మహానదాన కార్యక్రమం నిర్వహించగా వేలాది మంది భక్తులకు అన్నదానం చేశారు. గ్రామస్థులు, సేవాదళాలు సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమం శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచింది.ఈ మహోత్సవం ద్వారా ఆలయ ప్రతిష్ఠ మరింత పెరిగి, భక్తులలో భక్తి భావం మరింతగా బలపడుతుందని ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకుగాను ఆలయ కమిటీ సభ్యులకు గ్రామ పెద్దలకు అర్చకులకు కార్యనిర్వహణ అధికారి వెంకటరమణ అభినందనలు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు వనమా గాంధీ దంపతులు వారి ఇంటి వద్దచిన్న జీయర్ స్వామికి ఆతిథ్యం కల్పించి వారి ఆశీస్సులను పొందారు. జెఎస్ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ అన్నపురెడ్డిపల్లి వారు వచ్చిన భక్తులందరికి ఉచితముగా మజ్జిగ మంచి నీరును సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దంపతులు లాకావతు లక్ష్మి వెంకటేశ్వర్లు, తహసిల్దార్ స్వర్ణ, ఎంపీడీవో మహాలక్ష్మి, ఎం పి ఓ షబానా, విద్యుత్ శాఖ ఏఈ సాయి తరుణ్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ఆలయ మహా కుంభాభిషేక నిర్వహణ కమిటీ సభ్యులు పరస వెంకటేశ్వర్లు, వేముల రమణ, వేముల నరేష్, మరకాల లక్ష్మారెడ్డి, తిరుపతిరావు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు , 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి




ఖమ్మం, నేటి శుభోదయ ::: అమావాస్య మహా అన్నప్రసాద వితరణ సేవాసమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నెల రోజులు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . 9వ రోజు మజ్జిగ వితరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు , 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి పాల్గొని పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో



చిలకమర్రి శ్రీనివాస్ బాబు , బండారు శ్రీనివాస్ , పులిపాటి సంపత్ , చందా వీరభద్రం , మర్రిపల్లి భాస్కర్ , గుర్రం కవి , మేక రామ్మూర్తి, నిర్వాహకులు పంతంగి అశోక్ పాల్గొన్నారు .

# ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ పర్యటన

**– నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీస్సులు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. చింతకాని మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన వడ్లమూడి సత్యనారాయణ--సుభద్రల కుమార్తె వనజ వివాహం, బోనకల్ మండలం రామాపురం గ్రామానికి చెందిన తాత సావిత్రి కుమారుడు గోపీనాథ్‌తో ఖమ్మంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు హాజరైన నామ నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని రోటరీ నగర్‌లో జక్కంపూడి వీరభద్రరావు--నిర్మల



నివాసంలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. ఇటీవల వివాహం జరిగిన వారి కుమారుడు, కోడలను దీవించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మోరంపూడి ప్రసాదరావు, గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణప్రసాద్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న దోస్త్ ప్రవేశాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: 2026-27 వార్షిక విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ దోస్త్ ద్వారా డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరే ప్రక్రియ కొనసాగు తున్నదని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడత ప్రవేశాల ఆన్లైన్ నేడు గురువారం తో ముగియనున్నదని, వెబ్ ఆప్షన్స్ 8వరకు పెట్టకోవచ్చని, అదేవిధంగా రెండవ విడత ఈనెల 15నుంచి ప్రారంభమౌతుందని వెల్లడించారు.మొదటి విడతలో ఆన్లైన్ చేయని వారు రెండవ విడత లో చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.ఇతర వివరాలకు కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ సలీం పాషాను, టెక్నికల్ అసిస్టెంట్ యాలాద్రి ని సంప్రదించాలని సూచించారు.

## పెంచిన గ్యాస్ సిలిండలను వెంటనే తగ్గించాలని సిపిఐ నిరసన



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: సదాశివపేట కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో కమర్షియల్ మరియు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లపై పై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని ఈరోజు సిపి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం. తాజుద్దీన్ మాట్లాడుతూ కేంద్రం తన ఇష్టానుసారంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లపై భారీగా ధరలు పెంచి మధ్యతరగతి ప్రజానీకానిపై భారం మోపింది మోపిన భారాన్ని కేంద్రం ఇప్పటికైనా వెనక్కి తీసుకోవాలని సిపిఐ కేంద్ర ప్రభుత్వన్నీ డిమాండ్. చేస్తుంది . అంతర్జాతీయ మార్కెట్లో గ్యాస్ చమలు పెరుగుతే అట్టి భారాన్ని ప్రజలపై రుద్దుతుంద మరో ప్రక్క అంతర్జాతీయ మార్కెట్లో గ్యాస్ చమురు ధరలు తగ్గినప్పుడు ఏమాత్రం తగ్గించదు తమకేమి తెలియనట్టు వ్యవహరిస్తుంది కేంద్రం తమ దొంగ నీతిని ప్రదర్శిస్తూ డబుల్ గేమ్ ఆడుతుంది ప్రజలపై మోపిన భారాలని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ కేంద్రాన్ని డిమాండ్ చేస్తుంది . ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి షఫీ.సాధకలి.ముస్తఫా. యాకుబ్ అలీ.పూలమ్మ తస్లిమ్. గోరీబీ.తదితరులు పాల్గొన్నారు

# బోనకల్‌లో తాగునీటి సమస్యకు పరిష్కారం దిశగా కీలక అడుగు

**7వ వార్డులో కొత్త బోర్ పాయింట్ ఏర్పాటు పనులకు శ్రీకారం**



బోనకల్, మే 06 :: బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మరో ముఖ్యమైన చర్యగా, బుధవారం బోనకల్ గ్రామంలోని 7.వ వార్డులో కొత్త బోర్ పాయింట్ ఏర్పాటు చేసి బోరింగ్ పనులను ప్రారంభించారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి నీ అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ముందుకు తీసుకెళ్లింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి బానోతు జ్యోతి కొండ, వార్డ్ సభ్యులు, వార్డ్ ఇన్‌చార్జులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని పనులను ప్రారంభించారు. వారు బోర్ పాయింట్ వద్ద ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, పనులు విజయవంతంగా పూర్తవాలని ఆకాంక్షించారు.గ్రామంలో పెరుగుతున్న నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు నిరంతర మంచినీటి సరఫరా కల్పించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం



అత్యంత అవసరమని, అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఏడవ వార్డు సభ్యులు షేక్ మేరా సాహెబ్, మరిదు శేషు, ఉప్పర శ్రీను, గంగుల పుల్లయ్య, జరుపల శివకృష్ణ, అంతోటి రవి ప్రసాద్, షేక్ బాజీ, గద్దె రామారావు, గంగుల శ్రీను, ధారావత్ బాలకృష్ణ, మూ మూడవత్ శివ సాయి, గద్దె గోపి, అంతటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.గ్రామపంచాయతీ చేపడుతున్న ఈ చర్యను స్థానికులు అభినందిస్తూ, త్వరితగతిన పనులు పూర్తి చేసి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# 23వ డివిజన్ అభివృద్ధికి చిరునామా మక్బూల్ సేవలు అభినందనీయం

**– పువ్వాడ అజయ్ అడుగుజాడల్లో ప్రజాసేవకు కొత్త నిర్వచనం ఇచ్చిన నేత**
**– అభినందన సభలో శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘన సత్కారం**
**– అభినందన సభలో ప్రత్యేక ఆకర్షణగా ఐదేళ్ల ప్రజాసేవ ఫోటో ఎగ్జిబిషన్**
**– నా శ్వాస ఉన్నంతవరకు గులాబీ జెండా నీడలోనే ఉంటా : ఎస్.కె. మక్బూల్"**



ఖమ్మం, నేటి శుభోదయ ::: 23వ డివిజన్ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందిన మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్ సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆయన పదవీకాలం ముగిసిన సందర్భంగా ముస్తఫానగర్ కమ్యూనిటీ హాల్‌లో ఘన అభినందన సభ నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా హాజరై పుష్పగుచ్చాలు, శాలువాలతో మక్బూల్‌ను సత్కరించారు. సభ అంతా అభిమానంతో, భావోద్వేగంతో నిండిపోయింది.ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ ఆర్ జే సీ కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ 23వ డివిజన్‌ను అభివృద్ధి దిశగా నడిపించిన నాయకుడు మక్బూల్ అని ప్రశంసించారు. రాజకీయాల్లో వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతూ, ప్రజల సంక్షేమాన్నే ధ్యేయంగా తీసుకుని పనిచేసిన ఆయన సేవలు అభినశిదనీయమని పేర్కొన్నారు.కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రజలకు అండగా నిలిచి ఉచిత మందుల పంపిణీ, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, అంగన్‌వాడీల అభివృద్ధి, పార్కుల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ముఖ్యంగా కమ్యూనిటీ హాల్ ద్వారా నిరుద్యోగ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడంలో మక్బూల్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు.అనంతరం మాజీ కార్పొరేటర్ షేక్ మక్బూల్ మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. 'నా కుటుంబానికి ఎంత ప్రాధాన్యత ఇస్తానో, నా డివిజన్ ప్రజలకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తాను. ప్రజల ఆశీస్సులు, నాయకుల ప్రోత్సాహమే నా రాజకీయ ప్రస్థానానికి బలం,' అని పేర్కొన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతోనే అనేక ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపట్టగలిగానని చెప్పారు.'నేను పార్టీ మారే ప్రసక్తే లేదు. నా శ్వాస ఉన్నంతవరకు గులాబీ జెండా నీడలోనే కొనసాగుతాను,' అంటూ బీఆర్ఎస్ పట్ల తన నిబద్ధతను స్పష్టం చేశారు. ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటానని, పదవి ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేయడం ఆపబోనని హామీ ఇచ్చారు. మాజీ కార్పొరేటర్ షేక్ మక్బూల్ అభినందన సభలో ఏర్పాటు చేసిన 23వ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు చెందిన ఫోటో ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మక్బూల్ స్నేహితులు , బిఆర్ ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, ఫయాజ్, షేక్ ఇస్మాయిల్, గద్దం లింగమూర్తి, సభాధ్యక్షులు రాంరెడ్డి, లియావత్ అలీ, కన్నోజు కిరణ్ కుమార్, సయ్యద్ షఫీ, స్థానిక బి ఆర్ఎస్ నాయకులు ఎస్ కే ఇలియాస్, ఎస్కే లాల, కరీముల్లా, సలీం, అజ్జు, 21 వ డివిజన్ అధ్యక్షులు ఉస్మాన్, మునాఫ్, జాకీర్, ఎంపీజే అధ్యక్షులు ఖాసిం విశ్రాంత డ్రైవర్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు హకీమ్, బి ఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి షేక్ షకీనా, నసీర్, మహిళ సంఘం నేతలు ఎల్ ఝాన్సీ, సలీమా బేగం, జ్యోతి, విమల, ఆర్పీ మహేశ్వరి, బతుకమ్మ, శ్రీలత, రాణి, సీనియర్ జర్నలిస్టు మాజీ కార్పొరేటర్ బంధువు షేక్. జానిపాషా, మరో సీనియర్ జర్నలిస్ట్, ఫెడరేషన్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు టి ఎస్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో బాగంగా



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: ఈరోజు తేది.06.05.2026 బుధవారం నాడు, రైతు వారోత్సవాలు, వ్యవసాయ మార్కెట్ కమిటి, సదాశివపేట ఆధ్వర్యంలో చేయడం జరిగినది.ఈ సమావేశంలో మార్కెట్ కమిటి, వైస్ చైర్మన్ శ్రీయుత కంది కృష్ణ , డైరెక్టర్ శివకుమార్ ,సయ్యద్ యూసఫ్ ,విశ్వనాథ్ కళావతి ,అగ్రికల్చర్ ఏ.శీ రమేష్ , మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది,ఖరీదు దారులు, కమీషన్ ఏజెంట్లు రైతులు, హమాలీలు పాల్గొనడం జరిగినది.

## త్రివేణి 10త్ స్టేట్ టాపర్స్ ను అభినందించిన రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయి లో 595 మార్కు లు సాధించిన త్రివేణి విద్యార్థిని ఎల్ నేహా, 586 మార్కులు సాధించిన హరిచందన,హర్షవర్ధన్ 585 మార్కులు సాధించిన దేవీ వెంకట సాయి,583 మార్కులు సాధించిన రోహన్ సాయి, అఖిల్,582 మార్కులు సాధించిన శ్యామ్ శ్రీ, రిషిత, 581 మార్కులు సాధించిన సాయి దీక్షిత్, రోహిత్ కృష్ణ,తదితర రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందిస్తూ భవిష్యత్తులో కూడా త్రివేణి విద్యార్థులు దిన దిన ప్రవర్ధమానం గా వెలుగొందాలని,విద్యార్థులందరినీ అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని,ఆవిధంగా వారిని తీర్చిదిద్దాలని యాజమాన్యానికి సూచించారు. విద్యార్థిని విద్యార్థులను మంత్రి పొంగులేటి అభినందించడం పట్ల పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిపిఐ నేత కర్ణకు మాతృవియోగం

**– హేమలతకు నివాళులర్పించిన భాగం, దండి, పలువురు నేతలు**



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ మండలంలోని గూడూరుపాడు గ్రామానికి చెందిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్‌కు మాతృవియోగం జరిగింది. ఆయన తల్లి సిద్ధినేని హేమలత (68) గుండెపోటుతో ఇంటి వద్ద బుధవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతురాలికి ముగ్గురుకుమారులుఉన్నారు.నివాళులర్పించిన వారిలో జిల్లా



సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు, సింగ్ నరసింహారావు, తాటి వెంకటేశ్వర్లు, తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు మడుపల్లి లక్ష్మణ్, మహిళా జిల్లా నాయకురాలు పోటు కళావతి, ఏపూరి లతాదేవి, తాటి నిర్మల, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, గ్రామ సర్పంచ్ పుచ్చకాయల శ్రీదేవి కమలాకర్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి బూర మనోజ్, సిపిఐ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం అభివృద్ధిపై మేయర్ పునుకొల్లు నీరజ మార్క్

**– ఐదేళ్లలో రూ 4000 కోట్ల నిధులతో సమాగాభివృద్ధికి ప్రత్యేక కృషి**
**– విలేకరుల సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో రూ 4000 వేల కోట్ల రూపాయల నిధులతో సమాగాభివృద్ధికి ప్రత్యేక కృషి చేశామని ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఉప మేయర్ ఫాతిమా జోహార తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నగర అభివృద్ధిపై విస్తృతంగా వివరించారు. గత ఐదేళ్లలో ఖమ్మం నగరం మున్సిపాలిటీ స్థాయి నుంచి ఆధునిక కార్పొరేషన్‌గా రూపుదిద్దుకుందని తెలిపారు.మేయర్ మాట్లాడుతూ తమ పాలనలో కార్పొరేషన్ భవనం నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించామని చెప్పారు. లకారం ట్యాంక్‌బండ్ అభివృద్ధితో నగరానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యుజిడి) పనులు వందల కోట్ల వ్యయంతో చేపట్టి తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు.విద్య, వైద్య రంగాల్లో కూడా పురోగతి సాధించినట్లు తెలిపారు. స్వామి నారాయణ పాఠశాల, మెడికల్ కాలేజీ వంటి ప్రాజెక్టులు నగరానికి ఉపయోగపడుతున్నాయని చెప్పారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రూ.150 కోట్లతో మోడల్ మార్కెట్ నిర్మాణం కొనసాగు తుండగా, ప్రతి డివిజన్‌లో రూ.10--12 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. విలీన గ్రామాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు.ఆధ్యాత్మిక, సాంస్కృతిక అభివృద్ధిలో భాగంగా రఘునాధపాలెంలో ఇస్కాన్ ఆలయం, అల్లీపురంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణ పనులు కొనసాగు తున్నాయని చెప్పారు. అలాగే లకారం ట్యాంక్‌బండ్ వద్ద శిల్పారామం, ఖమ్మం కోట వద్ద రోప్‌వే ప్రాజెక్టులను చేపట్టినట్లు వెల్లడించారు.నగరంలో పెట్ పార్క్ ఏర్పాటు చేయడం కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. గ్రీనరీ పెంపుపై దృష్టి సారించి నగరమంతా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచినట్లు తెలిపారు. పార్కుల్లో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తున్నామని చెప్పారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నాయకత్వంలో ఖమ్మం అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని, ఆయన సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. నగరంలో రోడ్ల విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వేగంగా జరుగుతున్నాయని, ప్రజల సహకారంతో మరిన్ని పనులు చేపడతామని పేర్కొన్నారు.గత ఐదేళ్లలో దాదాపు రూ.4000 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, పార్టీలకు అతీతంగా కార్పొరేషన్ పాలకవర్గం ఏకగ్రీవంగా పనిచేసిందని మేయర్ తెలిపారు. పరిశుభ్రతలో ఖమ్మం ముందంజలో ఉందని, దీనికి శానిటేషన్ కార్మికుల కృషి ముఖ్య కారణమని వారిని అభినందించారు.ఖమ్మం నగరం తెలంగాణలో అభివృద్ధిలో ముందంజలో నిలుస్తోందని, హైదరాబాద్ తర్వాత కీలక స్థానంలో ఎదుగుతోందని మేయర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఎర్రని వెలుగులతో థలసేమియా బాధితులకు భరోసా

**--- 'లైట్ అప్ రెడ్' పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ దివాకర టి.ఎస్, డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి**




ఖమ్మం, నేటి శుభోదయ :::రక్తం లేక వాడిపోతున్న తలసేమియా చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రతి ఒక్కరూ మానవత్వంతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపునిచ్చారు. మే 8న 'ప్రపంచ తలసేమియా దినోత్సవం' నిర్వహించనున్న సందర్భంగా ఖమ్మం తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ రూపొందించిన 'లైట్ అప్ రెడ్' అవగాహన పోస్టర్‌ను ఆయన బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కురపాటి ప్రదీప్ కుమార్ కలెక్టర్‌ను కలిసి, హైదరాబాద్, ఖమ్మం కేంద్రాల ద్వారా వందలాది మంది బాధితులకు తాము అందిస్తున్న ఉచిత రక్తమార్పిడి సేవలు, వైద్య సహాయం గురించి వివరించారు. తలసేమియా రహిత సమాజం కోసం సొసైటీ చేస్తున్న కృషిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, వారి సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ తలసేమియా బాధితులకు సమాజం అండగా ఉందనే ధైర్యాన్ని ఇచ్చేందుకు ఈసారి వినూత్నంగా 'లైట్ అప్ రెడ్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మే 7, 8 తేదీల సాయంత్రం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, ఇళ్లను ఎరుపు రంగు విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ ఎర్రని కాంతులు బాధితుల పట్ల మన సంఘీభావాన్ని చాటడమే కాకుండా, వ్యాధి నివారణపై ప్రజల్లో గొప్ప ఆశను, అవగాహనను కలిగిస్తాయని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలంతా స్వచ్ఛందంగా ఈ పిలుపునకు స్పందించి, ఎర్రని దీపాలు వెలిగించి బాధితుల కుటుంబాల్లో భరోసా నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్



ఖమ్మం, నేటి శుభోదయ :: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 50, 53వ డివిజన్లలో అభివృద్ధి పనులకు బుధవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ శంకుస్థాపన చేశారు. మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా చేపట్టిన ఈ పనుల్లో భాగంగా 50వ డివిజన్‌లో రూ.49 లక్షల వ్యయంతో, 53వ డివిజన్‌లో రూ.9 లక్షల వ్యయంతో సీసీ డ్రైనేజీ నిర్మాణం, డ్రైనేజీలపై కప్పు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, సమయానికి పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉప మేయర్ ఫాతిమా జోహారా, స్థానిక కార్పొరేటర్లు రాపర్తి శరత్ కుమార్, పగడాల శ్రీవిద్య, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

**మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు**

**మక్తగూడలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 06: పేదల ఆరోగ్య పరిరక్షణకు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు జరుగుతుందని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం కొత్తూరు మండలంలోని మక్తగూడలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ బోకుల శ్రీరాములు హాజరై రిబ్బన్ కత్తిరించి హెల్త్ క్యాంపును ప్రారంభించారు. డాక్టర్ బృందం పాల్గొని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు గౌడ్, గ్రామ సెక్రెటరీ రవణీల, గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల శ్రీను, వార్డ్ సభ్యులు కృష్ణ, రాజు, చందర్, అంజయ్య, రాందాస్ నాయక్, దయ్యాల మల్లేష్, వైద్యులు డాక్టర్ సరిత, సిహెచ్ఓ నాగేష్, ల్యాబ్ టెక్నీషియన్ శివశంకర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, జయమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్.. ఓ "డ్రగ్" డాన్..

**నాడు రైతులను ముంచి నేడు మొసలి కన్నీరా..**

**ఉరివేస్తే ఉరే అన్న పార్టీ ఆ నేడు మాట్లాడేది.. బీఆర్ఎస్ హయాంలో ఎనిమిది వేల మంది రైతుల ఆత్మహత్యలు.. మరోసారి సీఎం రేవంత్ గురించి మాట్లాడితే ఖబడ్దార్.. షాద్ నగర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరిక..**




సీఎల్పీ కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 06 :వరి వేస్తే ఉరే అంటూ ఆనాడు రైతులను వంచించారు.. వేలాది మంది రైతుల ఆత్మహత్యలకు కారణమయ్యారు.. ఈరోజు రైతుల కోసం 24 గంటలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తిడతారా..? కాంగ్రెస్ పని తీరుపైనే మాట్లాడతారా..? డ్రగ్ డాన్ కెటీఆర్.. ఖబర్దార్.. అంటూ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు. హైదరాబాద్ సీఎల్పీ కార్యాలయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ వ్యాఖ్యలను నిరసిస్తూ సీఎల్పీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే, విప్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ.. డ్రగ్ మాఫియాగా, వైన్స్ మాపియాగా, ఇసుక మాఫియాగా పేరు ఉన్న కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో అసలు రైతుల కోసం చేసింది ఏమీ లేదని స్పష్టం చేశారు. 2017లో ఖమ్మం జిల్లాలో వ్యవసాయ మార్కెట్లో రైతులు మిర్చికి మద్దతు ధర కోసం ఆందోళన చేస్తే వారిని జైలు పాలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని అన్నారు. యాసంగిలో వరి మీద ఆధారపడే రైతులకు మద్దతుగా ఉండాల్సింది పోయి "వరి వేస్తే ఉరి" వేసుకున్నట్లే అంటూ భయపెట్టిన చరిత్ర కేసీఆర్ దని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోనే వ్యవసాయం సక్రమంగా సాగక, అప్పుల పాలై 6 నుంచి 8 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వచ్చిందని ఆరోపించారు. 2017లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై ప్రశ్నించిన రైతులను, దళితులను పోలీసుల చేత కొట్టించి థర్డ్ డిగ్రీ ఇప్పించిన చరిత్ర మీ పార్టీ సొంతమన్నారు. ఉదండాపూర్ భూ నిర్వాసితులకు పరిహారాలు ఇవ్వకుండా వేధించిన చరిత్ర వీళ్ళకు ఉందన్నారు. నాలుగు విడతల్లో రుణమాఫీ అంటూ అసంపూర్తిగా రుణమాఫీ చేస్తే అది రైతుల వడ్డీలకు కూడా సరిపోలేదని పేర్కొన్నారు. రైతుల కోసం నిరంతరం సేవలు అందిస్తూ అన్ని విధాల ఆదుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోలికి వస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా కేటీఆర్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు..

# ఖమ్మం లో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్

**రీజినల్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రముఖ మోటివేషనల్ ట్రైనర్ గంప నాగేశ్వరావు ఆధ్వర్యంలో నడపబడుతున్న రీజియన్ ముగ్గురు సభ్యుల వీడ్కోలు, ఆహ్వాన సమావేశం బుధవారం స్థానిక సూర్య తేజా ఫ్రైమ్ లో జరిగింది. నూతనంగా శిక్షణ పొందిన ట్రైనర్లు, సీనియర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో 2026 - 27 సంవత్సరానికి గాను సుమారు 90 నూతన క్లబ్ ల ప్రారంభించడానికి సభ్యులు సంసిద్ధత వ్యక్తం చేశారు.

స్కూల్స్ లో ప్రతిభకు పట్టం అనే కాన్సెప్ట్ తో ఉత్తమ విద్యార్థిని విద్యార్థులకు పురస్కారాలు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు గ్రామీణ స్థాయి నుండి పర్సనాలిటీ డెవలప్మెంట్, టెక్నాలజీ హ్యూమన్ రిలేషన్స్ గోల్ సెట్టింగ్స్ తదితర అంశాలపై ఉచితంగా అత్యుత్తమ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.

ఇంపాక్ట్ ముఖ్య నినాదమైన " ఇంటికో స్పీకర్ ఊరికో ట్రైనర్ " విధానాన్ని పటిష్టంగా నిర్వహించడానికి ప్రతిజ్ఞ చెయ్యడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లాలో ఇంపాక్ట్ కార్యక్రమాలకు బీజం వేసిన ఆకుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమానికి రీజియన్ 3 అధ్యక్షులు ఎస్ కే నవాబ్ పాషా అధ్యక్షత జరిగిన సమావేశంలో నేషనల్ సెక్రెటరీ మారోజు రమేష్, వైస్ ప్రెసిడెంట్ డా రాము గుడా, నేషనల్ నారి సెల్ డైరెక్టర్ ఎం డి ఆషా, కోఆర్డినేటర్ సుప్రియ కొత్తపల్లి, నేషనల్ లీడర్షిప్ డైరెక్టర్ యాదగిరి పోడి శెట్టి. నేషనల్ సర్వీస్ డైరెక్టర్ విడిఎస్ ప్రసాద్, నేషనల్ టెక్నికల్ టీం మెంబర్ ఎస్ కే ఖాజా బాబా, రీజియన్ 3( ఖమ్మం . మహబూబాబాద్.

భద్రాద్రి కొత్తగూడెం సభ్యుల)సెక్రటరీ శ్రీనివాసరావు ముట్టబోయిన. విఐపి మెంబెర్ విజయ సారధి, ఈపిఎస్ డైరెక్టర్లుగా సుధాకర్ రావు, భూక్యా కర్ణ, రీజియన్ పబ్లిక్ రిలేషన్ డైరెక్టర్ లుగా గలిగి దస్తగిరి, కో డైరెక్టర్ లు నాగరాజు దేవర వేములురీ శ్రీనివాసరావు మద్దాలి శ్రీనివాస్, బిజినెస్ డైరెక్టర్ తేజావత్ ధనలక్ష్మి, బొమ్మగాని నరసింహారావు, సర్వీస్ డైరెక్టర్ జకీర్ హుస్సేన్, కో డైరెక్టర్ కమటం నాగేశ్వరావు, బండి రామచంద్ర రావు, లీడర్ షిప్ డైరెక్టర్ సౌజన్య, కో డైరెక్టర్స్ లింగయ్య, కేదార్, నారీ సెల్ రీజినల్ డైరెక్టర్ చంద్రకళ, కో డైరెక్టర్ పరిమళ, ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అందరి నీ శాలువాలతో సత్కరించారు.

# అన్నపురెడ్డిపల్లి లో ఘనంగా వెంకటేశ్వర స్వామివారి మహా కుంభాభిషేకం

**- సతీ సమేతంగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- ఆనందగిరి గుట్టలపై వైభవంగా అయ్యప్ప స్వామి ప్రతిష్ఠా మహోత్సవం**

**- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అన్నపురెడ్డిపల్లి మండలం అన్నపురెడ్డి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహా కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ ఆగమ శాస్త్రానుసారంగా ఈ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీ సమేతంగా హాజరయ్యారు. ఆయనతో పాటు అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన కలశాభిషేకం, విశేష పూజలు, అర్చన కార్యక్రమాలలో మంత్రి పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. మహోత్సవంలో భాగంగా అగ్ని ప్రతిష్ఠతో యజ్ఞ కార్యక్రమాలు ప్రారంభమై, పుణ్యాహవాచనం, వాస్తు శాంతి, మహాసంకల్పం, విశేష హోమాలు నిర్వహించబడ్డాయి. అనంతరం కలశ స్థాపన చేసి, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పవిత్ర తీర్థ జలాలతో కుంభాభిషేకం నిర్వహించారు. ఆలయ గోపురం, విమానం, ధ్వజస్తంభం, గర్భగుడికి ప్రత్యేకంగా కుంభాభిషేకం జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, స్నపన తిరుమంజనం, అర్చనలు, అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించగా, పుష్పాలంకరణతో ఆలయం శోభాయమానంగా అలంకరించబడింది. అనంతరం మహా మంగళహారతి, తీర్థప్రసాదాల పంపిణీ, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించబడగా, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం పొందారు. అనంతరం మంత్రి చంద్రుగొండ మండలం మద్దుకూరు గుంపెనలోని ఆనందగిరి గుట్టలపై భక్తుల సహకారంతో నిర్మితమైన శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ మహోత్సవం 01-05-2026 నుండి 06-05-2026 వరకు వేద మంత్రోచ్చారణల నడుమ ఆగమ శాస్త్రానుసారంగా నిర్వహించబడింది. ఇందులో భాగంగా అగ్ని ప్రతిష్ఠ, మహాసంకల్పం, యజ్ఞాలు, విశేష హోమాలు, కలశ స్థాపన, ప్రతిష్ఠా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీ సమేతంగా, జిల్లా కలెక్టర్ అంకిత్ తో కలసి మహోత్సవంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం స్వామివారి అన్నప్రసాదాన్ని భక్తి శ్రద్ధలతో స్వీకరించారు. కార్యక్రమం మొత్తం భక్తి భావంతో సాగగా, ఆలయ పరిసరాలు "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మార్మోగాయి. మహోత్సవాలు ప్రశాంతంగా, ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టాయి. భక్తులకు తాగునీరు, వైద్య సేవలు, రవాణా, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలు సమర్థవంతంగా కల్పించబడ్డాయి. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ ట్రస్టు సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# షాద్ నగర్ కా షాన్ "ప్రతాపన్న"కు నామినేటెడ్ పదవీ ఏది..

**నామినేటెడ్ పదవులు పండగ మళ్లీ మొదలైంది..**

**మొత్తం 17 కార్పొరేషన్లకు చైర్మన్లు, 11 వైస్ చైర్మన్లను ప్రకటించిన ప్రభుత్వం. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డికి మళ్లీ మొండిచేయి.. పుణ్యకాలం దాటిపోయాక చేసేది ఏమీ ఉండదు..! మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి పై పార్టీలో తిరుగుతున్న సానుభూతి..**



షాద్నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి మే 06:తెలంగాణ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల పండగ మళ్లీ ఒకసారి మొదలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పలు దఫాలుగా కొన్ని నామినేటెడ్ పోస్టులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భర్తీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా పలు కార్పొరేషన్లకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చైర్మన్లను ప్రకటించారు. మొత్తం 17 కార్పొరేషన్లకు చైర్మన్లు, 11 వైస్ చైర్మన్లను ప్రకటించారు. అయితే రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డికి మాత్రం ఈసారి కూడా నామినేట్ పదవి తగ్గలేదు. నామినేటెడ్ పదవి వరిస్తుందని ఆయన అభిమానులు సన్నిహితులు పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకున్నారు. మంచి రాజకీయ పరిజ్ఞానంతో పాటు కాంగ్రెస్ పార్టీ విజయానికి పార్టీ మనుగడకు ఆయన సేవలు నిరంతరం అవసరం ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా శంషాబాద్ లోని ఆయన ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఆనాటి రాజకీయ సమీకరణాలలో భాగంగా ఆయనను పార్టీలో కలుపుకునేందుకు స్వయంగా ఇంటికి వచ్చి కండువా వేసి ఆయన రాజకీయ భవిష్యత్తు గురించి ప్రస్ఫుటమైన హామీని ఇచ్చారు. కార్పొరేషన్ చైర్మన్ పదవులు కీలక భూమిక పోషించే విధంగా ఆయనకు మంచి పదవియోగం ఉంటుందని చెప్పారు. కానీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిపోయిన ఇప్పటివరకు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డికి పదవియోగం మాత్రం దక్కలేదు. గతంలో ఈ పరిస్థితిని అధిగమించడానికి ప్రస్తుత ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్వయంగా తన లేఖతో పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, అదేవిధంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు సిఫార్సు చేశారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే అదే విధంగా మరో సీనియర్ నేత టి. కాశీనాథ్ రెడ్డితో కలిసి కుల సందర్భాల్లో ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అయితే నామినేటెడ్ పోస్టు పై ప్రతాప్ రెడ్డికి భరోసా ఇచ్చిన వ్యవహారం కూడా ఉంది. అయినప్పటికీ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శీతకన్ను ఎందుకు వేశారో అర్థం కాని పరిస్థితి నెలకొందని ఆయన అభిమానులు బాధపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో సమన్వయ కమిటీ బాధ్యతలు చేపడుతూ అంతకుముందు సర్పంచ్ ఎన్నికలు ఆ తర్వాత జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి రాజకీయ మార్క్ స్పష్టంగా కనిపిస్తుంది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు చేదోడు వాదోడుగా కూడా ప్రతాప్ రెడ్డి ఉంటున్నారు. సౌమ్యుడిగా నిశ్శబ్ద విప్లవం సృష్టించే మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి విషయంలో అధిష్టానం ఎందుకు అలసత్వం వహిస్తుంది అన్న అబఖ్యాతి మాత్రం మూటగట్టుకుంటుంది. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో ప్రతాప్ రెడ్డికి తీవ్ర అన్యాయమే జరుగుతుందని ఆయన అభిమానులు మండిపడుతున్నారు. ప్రస్తుత కర్తవ్యం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధిష్టానంతో సంప్రదింపులు జరుపుతారా లేదా తెలియాల్సి ఉంది. ఇది ఇలాగే కొనసాగితే రాజకీయ విభేదాలు ఉన్నట్లు జనాలకు సంకేతాలు అందే అవకాశం ఉంది. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి విషయంలో ఇకనైనా సీరియస్ గా దృష్టి సారించకపోతే కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిల్లక తప్పదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే సగం పుణ్యకాలం దాటిపోయింది. మరో రెండు సంవత్సరాలు మాత్రమే పాలన మిగిలి ఉంది. వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితులు ఎలా ఉంటాయో అంచనా వేలేని పరిస్థితి. చివరి రోజుల్లో బుజ్జగింపు కోసం నామినేటెడ్ పదవి కట్టబెట్టినా దానివల్ల పెద్ద ప్రయోజనం ఉండదని భావిస్తున్నారు. పుణ్యకాలం దాటిపోయాక కంటి తూర్పు చర్యలు కూడా సమంజసం కావు అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి రాజకీయ పరిస్థితిపై అనుస్థితి నిలవడంతో పాటు సానుభూతి నెలకొంది..

# ఖమ్మంలో అభివృద్ధి దూకుడు

**- మంత్రి తుమ్మల దిశానిర్దేశంతో ప్రగతి పథం**

**- 20 ఎకరాల్లో వెంకటేశ్వర స్వామి ఆలయానికి మంత్రివర్గ ఆమోదం- డీఎఫ్టీతో ఇంటికే మినరల్ నీరు, దేశానికి ఆదర్శ ప్రాజెక్ట్ మూడున్నరేళ్లలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు- డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ రంగాల్లో విస్తృత పనులు పేదలకు గృహాలు, మౌలిక సదుపాయాల్లో పెరుగుదల- తుమ్మల దూరదృష్టి, పట్టుదలతో ఖమ్మం కొత్త దశలోకి- విలేకరుల సమావేశంలో మేయర్ పునకొల్లు నీరజ,15 డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదుబాబు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందుచూపు, కార్యదక్షతతో అభివృద్ధి దూసుకెళ్తోందని నగర మేయర్ పునుకొల్లు నీరజ, 15వ డివిజన్ రావూరి కరుణా సైదుబాబు పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత మూడున్నర సంవత్సరాల్లో సుమారు రూ.100 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నగర అవసరాలను ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించడమే విజయానికి కారణమని చెప్పారు. ప్రతి వర్గానికి ప్రయోజనం చేకూరేలా పనులు అమలు చేస్తున్నారని వివరించారు. మౌలిక సదుపాయాల విస్తరణలో మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను క్రమం తప్పకుండా సమీక్షిస్తూ వేగవంతం చేస్తున్నారని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయని చెప్పారు. తుమ్మల పట్టుదల వల్లే ఈ మార్పు సాధ్యమైందని స్పష్టం చేశారు.

## టీటీడీ దేవాలయం ఖమ్మానికి ప్రతిష్ఠాత్మక గుర్తింపు

ఖమ్మం నగరంలో టీటీడీ ఆధ్వర్యంలో 20 ఎకరాల్లో వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని రావూరి కరుణా సైదుబాబు తెలిపారు. ఈ ఆలయం నగరానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారీ స్థాయిలో భక్తులను ఆకర్షించే ఆధ్యాత్మిక కేంద్రంగా ఇది అభివృద్ధి చెందనుందని చెప్పారు. ఆలయ నిర్మాణంతో పర్యాటక రంగానికి ఊతం లభిస్తుందని వివరించారు. స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఇది దోహదపడనుందని అన్నారు. టీటీడీ ప్రమాణాలతో నిర్మాణం జరగనుందని తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ కోసం మంత్రి తుమ్మల ప్రత్యేకంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన ముందుచూపు వల్లే ఖమ్మానికి ఈ గౌరవం దక్కిందని తెలిపారు. అదేవిధంగా టిటిడి బోర్డులో ఈరోజు ఆమోదం తెలిపినందుకుగాను టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు కి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## --- డీఎఫ్టీ ప్రాజెక్ట్, ఇంటికే మినరల్ నీరు

దేశంలోనే తొలిసారిగా డీఎఫ్టీ (డ్రింక్ ఫ్రమ్ టాప్) ప్రాజెక్ట్ ఖమ్మంలో ప్రారంభం కానుందని మేయర్ రావూరి కరుణా సైదుబాబు వెల్లడించారు. ఈ పథకం ద్వారా ట్యాప్ తిప్పగానే నేరుగా మినరల్ నీరు అందనుందని తెలిపారు. మొదటగా 15వ డివిజన్ పరిధిలో ఈ ప్రాజెక్ట్ అమలు చేయనున్నట్లు చెప్పారు. అమృత్ పథకం, మునిసిపల్ నిధులతో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వేలాది కుటుంబాలకు శుద్ధి చేసిన తాగునీరు అందనుందని వివరించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇది కీలక అడుగని అన్నారు. ఆధునిక సాంకేతికతతో నీటి శుద్ధి వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. దేశానికి ఆదర్శంగా నిలిచే ప్రాజెక్ట్గా ఇది మారనుందని చెప్పారు. ఈ ప్రణాళిక కూడా మంత్రి తుమ్మల దూరదృష్టి ఫలితమేనని స్పష్టం చేశారు.

## రూ.100 కోట్లతో మౌలిక సదుపాయాల విస్తరణ

నగరంలో రూ.100 కోట్లకు పైగా నిధులతో డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ రంగాల్లో పనులు కొనసాగుతున్నాయని రావూరి కరుణా సైదుబాబు తెలిపారు. కొత్తగూడెం స్కూల్ నుంచి ఎస్సీ కాలనీ వరకు రూ.50 లక్షలతో డ్రైన్ నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. పశువుల ఆసుపత్రి నుంచి బస్తీ దవాఖానా వరకు డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని వివరించారు. పలు ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్లు నిర్మాణం వేగంగా కొనసాగుతోందన్నారు. పీబీ నగర్లో విద్యుత్ సౌకర్యం కల్పించారని తెలిపారు. 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఎన్ఎస్పీ కాల్వ వరకు సీసీ డ్రైన్ ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. నగర మౌలిక వసతులు బలోపేతం అవుతున్నాయని వివరించారు. ఈ పనులన్నీ మంత్రి తుమ్మల పర్యవేక్షణలోనే జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

## పేదలకు గృహాలు, సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు

పేదల కోసం రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి త్వరలో పంపిణీ చేయనున్నట్లు మేయర్ రావూరి కరుణా సైదుబాబు తెలిపారు. ఎస్సీ కాలనీలలో సీసీ రోడ్లు, యూజీడీ పనులు చేపట్టినట్లు చెప్పారు. గాంధీ బొమ్మ సెంటర్ నుంచి వైకుంఠ ధామం వరకు సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం జరుగుతోందన్నారు. స్కూల్ భవనాలు నిర్మాణంతో విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పుట్టకోట ప్రాంతంలో ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. పుట్టకోట నుంచి అల్లిపురం వరకు బీటీ రోడ్ల నిర్మాణం కొనసాగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర అభివృద్ధి జరుగుతోందని వివరించారు. ఈ మార్పుకు మంత్రి తుమ్మల పట్టుదలే కారణమని తెలిపారు.

## తుమ్మల ముందుచూపుతో ఖమ్మం కొత్త దశలోకి

ఖమ్మం నగర అభివృద్ధిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషిస్తున్నారని రావూరి కరుణా సైదుబాబు పేర్కొన్నారు. ముందుచూపుతో ప్రణాళికలు రూపొందించడం ఆయన ప్రత్యేకతగా తెలిపారు. ప్రతి పనిని సమయానికి పూర్తి చేయడంలో కార్యదక్షత చూపుతున్నారని చెప్పారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించే నాయకుడిగా ఆయన నిలిచారని వివరించారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటిస్తున్నారని పేర్కొన్నారు. ఖమ్మాన్ని దేశానికి ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. టీటీడీ దేవాలయం, డీఎఫ్టీ వంటి ప్రాజెక్టులు ఆయన దూరదృష్టికి నిదర్శనమని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అభివృద్ధి కొనసాగుతోందన్నారు.




తుమ్మల నాయకత్వంలో ఖమ్మం కొత్త శకానికి నాంది పలుకుతోందని స్పష్టం చేశారు.

## వెల్నెస్ హాస్పిటల్ డైరెక్టర్ లు వెంకటేష్,లలేష్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టౌర్నమెంట్




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సదాశివపేట (మం) అరూర్ గ్రామంలో ఏప్రిల్ 14 నా ప్రారంభమైన ఈ టౌర్నమెంట్ లో 64 టీం లు పాల్గొన్నాయి 22 రోజులుగా రోజు నిర్వహించిన టౌర్నమెంట్ లో హోరా హోరీగా తెగలపడ్డ పలు టీం లు బుధవారంనాడు ఫైనల్ లో అరూర్,వర్సెస్ ఏర్దానుర్ చేరాయి ఈ టౌర్నమెంట్ లో మొదటి భౌమతిగా విన్నర్ ప్రయిజ్ 50,వేల రూపాయల నగదు, రన్నర్ ప్రయిజ్ కు బహుమతి తో పాటు 25,నగదు అందజేత ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీ ఐ వెంకటేష్ పాల్గొని గోలుపొందిన వారికి భానుమతి ప్రధానం చేశారు.సీఐ డి .వెంకటేశం మాట్లాడుతూ.. ఆటలో గెలుపు ఓటములు సహజమే ఓడిన వారు మళ్ళీ ప్రయత్నం చేయాలి,గెలిచిన వారు ఇంక ముందుకు వెళ్ళాలి ఇప్పుడున్న సమాజంలో యూత్ ప్రతిఒక్కరు ఒక గోల్ తో ముందుకు వెళ్ళాలి యూత్ మాధకద్రవ్యాలకు దూరంగా ఉంది తల్లిదండ్రులు చెప్పే సరైన నడకలో నడవాలివాహనాలు నడిపేటప్పుడు,హెల్మెట్,సెట్ బెల్ట్ తప్పనిసరిగా పాటించాలి క్రికెట్ అందే శరీరానికి ,మంచి వ్యాయమము అన్నారుస్నేహం అనేది మంచివారితో చేయండి,చెడువారితో స్నేహానికి దూరంగా ఉండండియూత్ మొబైల్ కు అట్రాక్ట్ కాకుండా ఉండాలిచెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి బాటలో నడవలన్నారు.ఈ కార్యక్రమంలో వెల్నెస్ హాస్పిటల్ మేనేజర్ గౌతమ్ , వారి సిబ్బంది

# శ్రీ మాధవన్ జి కేరళ ఆయుర్వేద ఆసుపత్రిని ప్రారంభించనున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

### శ్రీశైలం హైవే పై భగవతిపురం అవేర్ గేట్ వద్ద ఉన్న వైద్యశాలను ప్రారంభించనున్న ఎంపీ





( నేటి శుభోదయ మహేశ్వరం మే 06:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీశైలం హైవే పై భగవత్ పురం ఆవేర్ గేట్ వద్ద ఉన్న ఆధునిక 100 పడకల వైద్యశాల అత్యధిక ప్రమాణమైన ఆయుర్వేద శ్రేయస్సుకి ప్రాంతీయ అగ్రగామి గమ్యస్థానం కావడానికి సిద్ధంగా ఉంది తెలంగాణలోనే 100 పడకల అగ్రగామి ఆయుర్వేద ఆసుపత్రి శ్రీ మాధవన్ జి కేరళ ఆయుర్వేద ఆసుపత్రి ఆసుపత్రి అధికారికంగా శుక్రవారం మే 8 2026 సాయంత్రం ఐదు గంటలకు పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రారంభించనున్నారు ఈ కార్యక్రమానికి పూజ శ్రీ మాధవన్ జి యొక్క సంకల్పానికి ఇది ఒక చరిత్ర ఆత్మకంగా నిలుస్తుంది. ప్రఖ్యాత శ్రీ చిత్ర ఆయుర్వేద వారి కేరళ అనుబంధంతో ఈ వైద్యశాల ఆరోగ్య సంరక్షణలో ఒక ముఖ్యమైన అధ్యాయం చూపుతుంది మొదటి వైద్యశాల ప్రాచీన జ్ఞానాన్ని ఆధునిక సదుపాయాలతో కలిపి అందిస్తుంది. అత్యుత్తమ ప్రామాణిక చికిత్సను నిర్ధారించడానికి 12 మంది అనుభవమైన మరియు ప్రపంచంలోనే ప్రసిద్ధులైన ఆయుర్వేద డాక్టర్లు వైద్య విభాగాలను నడిపేందుకు వస్తున్నారు విస్తృత శ్రేణి దీర్ఘకాలిక మరియు జీవనశైలిలోని వ్యాధుల కోసం ప్రత్యేక వైద్యం అందిస్తారు. ఈ వైద్యశాల కేవలం ఒక అనుభవం కాదు ఇది చికిత్స కోసం ఒక ఆశ్రమం అని సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు 100 పడకల ఆస్పత్రి కి కేరళ నుండి అత్యుత్తమైన నిపుణులు శ్రీశైలం హైవే దగ్గరికి తేవడం ద్వారా మేము ప్రపంచ తరహా సంప్రదాయ వైద్యాన్ని అందరికీ చేరువచేసే కార్యక్రమం పూజ శ్రీ మాధవన్ జి కల్పించారు పత్రిక సభ్యులు మరియు ప్రజలు ఈ మైలురాయి కార్యక్రమాన్ని సాక్షాత్కరించడానికి హృదయపూర్వక ఆహ్వానం... సమగ్ర ఆరోగ్యం మరియు ప్రత్యేక చికిత్సలు శ్రీ మాధవన్ జి కేరళ ఆయుర్వేద ఆసుపత్రి రోగుల యొక్క లక్షణాలను కాకుండా రోగుల మూల కారణాన్ని గుర్తించి చికిత్స చేయడానికి రూపొందించిన సంప్రదాయ చికిత్సలను అందించనున్నది ఈ క్రింద తెలుపబడిన చికిత్సలు ఉన్నాయి పంచకర్మ విష పరిశుభ్రత విశాలను తొలగించడం దోమలను సమతుల్యం చేయడం మరియు శరీరంలోని స్వాభావిక ఆరోగ్య ఇంటలిజెన్స్ ను పునరుద్ధరించడానికి కఠినమైన ఐదు దశల శుభ్రత ప్రక్రియ పునర్జీవన మరియు దీర్ఘాయువు రసాయన వయసున్న ప్రక్రియను నెమ్మదిగా చేయడం రోగర్ నిరోధక శక్తి పెంచడం మరియు నాడీ వ్యవస్థను పునర్జీవ పరచడానికి వైద్య మరియు ఔషధ పదార్థాలతో చేస్తే ప్రత్యేక కార్యక్రమాలు మానసిక ఒత్తిడి మరియు జీవన శైలి నిర్వాణ నిద్రలేని ఆందోళన రక్తపోటు వంటి ఆధునిక సభల కోసం సంతృప్తికర ఔషధ చికిత్సతో సంయుక్త ప్రోటోకాల్స్ చర్మం జుట్టు ఆరోగ్యం శాస్త్ర చికిత్స జుట్టు నష్టం మరియు శరీర సంబంధిత సమస్యల సహజ బుర్య దళిత సూత్ర ప్రకార చికిత్సలు ఈ ప్రాచీన పద్ధతిలో 100 పడకల సమర్థం గల ఆసుపత్రి తో మిగిలిన చేసే ద్వారా రోగుల ప్రశాంతత సౌందర్య పూర్వక శాంతియుత పద్ధతులు చికిత్స పొందుతారని ఆసుపత్రి నిర్ధారిస్తుంది శ్రీ చిత్ర ఆయుర్వేదం యొక్క 4 ఎండ్ల వారసత్వాన్ని ఆధునిక 100 పడకల సౌకర్యాలతో సమీస్ క్రితం చేయడం ద్వారా మేము సంప్రదాయం మరియు ప్రతిష్ట కలిగి ఒక ఆశ్రమం సృష్టిస్తున్నాము శ్రీ మాధవన్ జి కేరళ ఆయుర్వేద ఆసుపత్రి




# ఖమ్మంలో శ్రీవారి ఆలయానికి గ్రీన్ సిగ్నల్

- ఫలించిన మంత్రి తుమ్మల కృషి
- నిర్మాణానికి టిటిడి బోర్డు ఆమోదం
- ఖమ్మానికి నూతన శోభ
- ఆధ్యాత్మిక కేంద్రం దిశగా అడుగు
- 20 ఎకరాల్లో తిరుమల తరహా నిర్మాణం
ద్వంసలాపురంలో భూమి కేటాయింపు
రెండు రాష్ట్రాల సమన్వయంతో ముందడుగు
- భక్తులకు స్థానికంగానే శ్రీవారి దర్శనం
వసతి, అన్నప్రసాదం, ఆధునిక సదుపాయాలు
- సమగ్ర ఆధ్యాత్మిక కేంద్రంగా ఖమ్మం అభివృద్ధి
- 'చిన్న తిరుమల'గా అవతరించనున్న ఖమ్మం
- పర్యాటక, ఉపాధి అవకాశాలకు ఊతం
- రహదారులు, మౌలిక వసతుల మెరుగుదల
- త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర ఆధ్యాత్మిక చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచే పరిణామం చోటుచేసుకుంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సహకారంతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి టీటీడీ బోర్డు అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, ఎన్నో ఏళ్లుగా భక్తులు ఎదురుచూస్తున్న కల సాకార దశలోకి అడుగుపెట్టింది. తెలంగాణ ప్రభుత్వం ధ్వంసలాపురం రెవిన్యూ పరిధిలో కేటాయించిన 20 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రతిష్టాత్మక ఆలయ నిర్మాణం చేపట్టనున్నారు. రాష్ట్ర క్యాబినెట్ ఇప్పటికే భూమి కేటాయింపుకు ఆమోదం తెలపగా, తాజాగా టీటీడీ బోర్డు కూడా అనుమతి ఇవ్వడంతో నిర్మాణానికి అన్ని మార్గాలు సుగమమయ్యాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి, రెండు రాష్ట్రాల ప్రభుత్వాల సమన్వయం ఈ ప్రతిష్టాత్మక యత్నానికి బలంగా నిలిచాయి. తిరుమల తరహా దర్శనం, సదుపాయాలు ఖమ్మంలోనే అందుబాటులోకి రానుండగా, జిల్లా 'చిన్న తిరుమల'గా రూపుదిద్దుకునే దిశగా ఇది కీలక ముందడుగుగా భావిస్తున్నారు.ఖమ్మం జిల్లా కేంద్రంలో చేపట్టనున్న శ్రీవారి ఆలయ నిర్మాణంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న భక్తుల కల సాకార కానుంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి పట్టుదల దైవచింతనతో ఈ మహత్తర కార్యానికి కీలక అడుగులు పడ్డాయి. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాసుని ఆలయ నిర్మాణం పనులు వేగంగా ప్రారంభం కానున్నాయి. రెండు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఖమ్మం జిల్లా ఖిల్లాలో శ్రీనివాసుని నామస్మరణతో మారుమ్రోగనుంది. ఖమ్మం జిల్లాకు ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా నూతన శోభను తీసుకువచ్చే కీలక పరిణామం చోటుచేసుకుంది.

### - ఫలించిన తుమ్మల కృషి

ఈ మహత్తర ప్రాజెక్టు సాధనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, తిరుమల దర్శనానికి వెళ్లలేని వారికి స్థానికంగానే టీటీడీ తరహాలోనే టీటీడి వారి ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయం ఏర్పాటు చేయాలని ఆయన నిరంతరం ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ప్రత్యేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించడం ద్వారా ఈ ప్రక్రియ వేగం పుంజుకుంది.

### - 20 ఎకరాల్లో తిరుమల వాతావరణం

ద్వంసలాపురం పరిధిలో కేటాయించిన 20 ఎకరాల భూమిలో ఆలయంతో పాటు యాత్రికుల కోసం వసతి గృహాలు, కళ్యాణ మండపం, పార్కింగ్ సౌకర్యాలు, ధార్మిక కార్యకలాపాల కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఖమ్మంలో తిరుమల తరహా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడనుంది.

### - రెండు రాష్ట్రాల సమన్వయం

టీటీడీ బోర్డు ఆమోదం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సమయంలో భూమి కేటాయింపుకు ముందడుగు వేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ మహత్తర కార్యం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

### - అభివృద్ధికి నాంది

టీటీడీ నిధులతో ఆలయ నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానుండగా, ఈ ప్రాజెక్టు ఖమ్మం జిల్లాను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా కీలకంగా మారనుంది. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు వ్యాపార రంగానికి కూడా ఊతం లభించనుంది.

### - టీటీడీ ఆమోదంతో ఖమ్మంలో ఆలయం

ఖమ్మం జిల్లాలో భక్తుల దీర్ఘకాలిక ఆశ నెరవేరనుంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి టీటీడీ బోర్డు ఆమోదం తెలిపింది. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో భూమి కేటాయింపుతో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు త్వరలో ప్రారంభం కానుంది. దీంతో ఖమ్మం, పరిసర ప్రాంతాల భక్తులకు తిరుమల తరహా దర్శన సౌకర్యాలు, ఆధ్యాత్మిక అనుభూతి స్థానికంగానే అందుబాటులోకి రానుంది.

### సమగ్ర ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకోనున్న ఆలయం

టీటీడీ ప్రణాళికల ప్రకారం ఆలయాన్ని సమగ్ర ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నారు. నిత్య కైంకర్యాలు, అర్చనలు తిరుమల విధానంలో నిర్వహించడంతో పాటు సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. భక్తులకు ఉచిత అన్నప్రసాదం, వసతి గృహాలు, విశాలమైన పార్కింగ్ స్థలాలు, ఆధునిక క్యూ లైన్లు, లడ్డూ ప్రసాదం పంపిణీ వంటి సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. శుచిత్వం, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

### - ప్రాంత అభివృద్ధికి ఊతం

ఈ ఆలయ నిర్మాణం ద్వారా ఖమ్మం ప్రాంతానికి ఆర్థిక, సామాజికంగా ఊతం లభించనుంది. పర్యాటక రద్దీ పెరగడంతో స్థానిక వ్యాపారాలు చురుకుదనాన్ని సంతరించుకోనున్నాయి. ఉపాధి అవకాశాలు విస్తరించడంతో పాటు రహదారులు, మౌలిక వసతులు మెరుగుపడే అవకాశముంది.

### - తిరుమల శైలిలో నిర్మాణం

టీటీడీ నిర్మించే ఆలయాలు సాధారణంగా తిరుమల శైలిని ప్రతిబింబిస్తాయి. ఖమ్మంలో కూడా అదే నమూనాలో ఆలయ నిర్మాణం చేపట్టే అవకాశం ఉంది. దీంతో భక్తులకు తిరుమల వాతావరణాన్ని ఇక్కడే అనుభవించే అవకాశం కలగనుంది.

మొత్తంగా, టీటీడీ ఆమోదంతో ఖమ్మంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం భక్తి, అభివృద్ధి, ఆర్థిక పురోగతికి కొత్త దారులు తీసుకురానుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### - "ఖమ్మం ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరింది

త్వరలోనే టీటీడీ అధికారులతో సమావేశమై నిర్మాణ పనులను వేగవంతం చేస్తాం" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.టీటీడీ బోర్డు ఆమోదంతో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి మార్గం సుగమమవడంతో, ఖమ్మం నగరం త్వరలోనే ఆధ్యాత్మిక కేంద్రమైన "చిన్న తిరుమల"గా రూపుదిద్దుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి




# పంట అవశేషాలను కాల్చవద్దు

: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- పర్యావరణ పరిరక్షణతో పాటు భూసారం కాపాడాలి



ఖమ్మం, నేటి శుభోదయ ::: పంట అవశేషాలను కాల్చడం వల్ల మంటలు అదుపు తప్పి పక్కనున్న పంటలు,ఆస్తులు, విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని, పంట అవశేషాలను కాల్చవద్దని ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చుతున్న ఘటనలు గమనించబడుతున్నా యని తెలిపారు. పంట అవశేషాలను కాల్చినపుడు కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు.అలాగే, పంట అవశేషాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపోతుందని, దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు.రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశుగ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధతులు అనుసరించడం వంటి ప్రత్యామ్నాయాలను అవలంబించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మోదీ రాకకు బీజేపీ రెడీ - మహేశ్వరంలో భారీ సభకు ఏర్పాట్లు



( నేటి శుభోదయ మహేశ్వరం మే 06:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో బిజెపి నాయకులు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ఈనెల 10వ తేదీన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ రాష్ట్రానికి విచ్చేయనున్న నేపథ్యంలో,బీజేపీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్,రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్,మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు,మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ప్రధాని మోదీ సభను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని,భారీగా ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ మోర్చా నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# సాయిబాబా మందిరంలో పాలాభిషేకం

### పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాప చంద్రకళ మురళీకృష్ణ దంపతులు



వైరా నేటి శుభోదయ: వైరా లోని శిరిడి సాయిబాబా మందిరంలో 31 వార్షికోత్సవం పురస్కరించుకొని ఈరోజు జరిగిన శ్రీ భవాని శంకర్ స్వామివారి అభిషేక కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాప చంద్రకళ మురళీకృష్ణ పాల్గొన్నారు.అనంతరం బాబా మందిరం లో బాబా వారి ఉత్సవ విగ్రహానికి దంపతులు పాలాభిషేకం నిర్వహించారుఅనంతరం మందిరంలో గోత్రనామాలతో పూజలునిర్వహించారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూ సాయిబాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరికి కలగాలని ఆకాంక్షించారు. అనంతరం మందిర కమిటీ ఆధ్వర్యంలో దంపతులనుఘనంగాసన్మానించారు.అనంతరం మందిరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు మందిరంలో భక్తులు పాలాభిషేకం పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ 12వవార్డు కౌన్సిలర్ మాదినేని సునీత చింతనిప్పువెంకటేశ్వరరావు సాయిబాబా మందిర కమిటీ సెక్రెటరీ లగడపాటి బోసుసభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి మిద్దె సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా శ్రీ శిరిడి సాయి మందిరం 31 వార్షికోత్సవం

**పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్భారీగా తరలివచ్చిన భక్తులు**



వైరా నేటి శుభోదయ:వైరా మున్సిపాలిటీ పరిధిలోని శిరిడి సాయి మందిరం సాయి నగర్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సాయి మందిరం 31 వ వార్షికోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ,వైస్ చైర్మన్ కట్ల సంతోష్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా మందిర కమిటీ వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా షిరిడి సాయి మందిరం వార్షికోత్సవం కన్నుల పండగ జరుగుతూ వస్తూ ఉంది. గత 31 సంవత్సరాలుగా షిరిడి సాయి మందిరం వార్షికోత్సవ కార్యక్రమానికి వైరా కూరగాయల మార్కెట్ నిర్వాహకులు, వ్యాపార కిరాణా షాపులు ప్రతి అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు అవుతూ వస్తూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు , కోశాధికారి లగడపాటి బోసు , మాదినేని దుర్గాప్రసాద్ , నల్లమోతు వెంకటయ్య , మిద్దె చిన్న సుబ్బారావు, తల్లపు రెడ్డి కృష్ణారెడ్డి, డాక్టర్ కాపా మురళీకృష్ణ , 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత తదితరులు పాల్గొన్నారు

## రాత్రి చీకట్లో కెమికల్ నీళ్ల వదిలింపు..
# ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి ప్రజలు

**లాండ్రీ ల్యాబ్ హైదరాబాద్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకం**

**ల్యాబ్ నిర్లక్ష్యం.. గ్రామంలో విషపు నీళ్ల వెల్లువకాలుష్య కాళరాత్రి.. తిమ్మాపూర్ ప్రజలపై కెమికల్ దాడి!గుట్టు చప్పుడు కాకుండా అర్ధరాత్రి విషజలాల పారుదల..**

**గ్రామస్తుల ప్రాణాలతో చెలగాటం!**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 06 :కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ రైల్వే బిర్జి సమీపంలో ఉన్న లాండ్రీ ల్యాబ్ హైదరాబాద్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పరిశ్రమ నుంచి వెలువడుతున్న రసాయన మిశ్రమ వ్యర్థాలను గుట్టుచప్పుడు కాకుండా రాత్రి వేళల్లో గ్రామంలోకి వదులుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.రాత్రి పడగానే ఈ దందా ప్రారంభమవుతుందని, దుర్వాసనతో ఊపిరి పీల్చుకోవడమే కష్టమవుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషపూరితమైన కెమికల్ నీళ్లు కాలువల ద్వారా గ్రామంలోకి చేరడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి."ఇది కాలుష్యం కాదు.. మాకు మెల్లగా విషం పెడుతున్నట్టే" అంటూ స్థానికులు మండిపడుతున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారుల నుంచి స్పందన లేకపోవడం ఆగ్రహానికి దారితీసింది.ఇప్పటికైనా కాలుష్య నియంత్రణ అధికారులు, మున్సిపల్ సిబ్బంది వెంటనే స్పందించి పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఆందోళనలకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

## రాజ్ భవన్‌లో గవర్నర్‌తో సర్పంచ్‌ల భేటీ

**ధరంవీర్ ప్రజాపతి సమక్షంలో స్థానిక సమస్యలపై చర్చ**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 6:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల్ ఉప్ప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు,బాచుపల్లి ఉప్ప సర్పంచ్ కుమ్మరి నరేష్ ఆధ్వర్యంలో ప్రముఖ నాయకులు ఈరోజు రాజ్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రసాద్ శుక్ల ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర హోంగార్డ్,సివిల్ డిఫెన్స్ మరియు జైళ్ల శాఖ మంత్రి ధరంవీర్ ప్రజాపతి కూడా పాల్గొన్నారు.ఈ భేటీలో నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి,జాపాల భావన సుధాకర్ (ఎక్స్ కౌన్సిలర్, తుక్కుగూడ),కాసుల సురేష్ (మాజీ సర్పంచ్,సిరిగిరిపురం),జాపాల పూజ హరిబాబు (బేగంపేట్ సర్పంచ్),దోనాదుల మహేష్,బొడ్డుపల్లి రవి,ఎగిరిశెట్టి రాజు,జాపాల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలపై గవర్నర్‌తో చర్చించినట్లు నాయకులు తెలిపారు.

## జిల్లా కోర్టు ను సందర్శించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**- ప్రధాన న్యాయమూర్తిని మర్యాదగా కలిసి సత్కారం**

**- వేసవికాలం దృష్ట్యా కోర్టు ప్రాంగణంలో కక్షిదారులకు దద్దోజనం, పెరుగన్నం పంపిణీకి శ్రీకారం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా ప్రధాన న్యాయస్థానాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు బుధవారం సందర్శించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీని జిల్లా జడ్జి సత్కరించారు. - కోర్టుకు వచ్చే కక్షిదారుల కోసం పెరుగన్నం పంపిణీ వేసవికాలం తీవ్రమైన ఎండల దృష్ట్యా జిల్లా ప్రధాన కోర్టుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కక్షిదారుల కోసం రామసహాయం కల్పనా రెడ్డి జ్ఞాపకార్థం ఏప్రిల్ 28న ప్రారంభమైన దద్దోజనం, పెరుగన్నం పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్వయంగా పలువురు కక్షిదారులకు వడ్డించారు. జూన్ ఒకటో తేదీ వరకు నిరంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు, కక్షిదారులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.- సొసైటీ రూమ్ కు సొసైటీ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు సొసైటీ రూమ్ ను ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సందర్శించారుఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు స్వామి రమేష్ కుమార్, నిరంజన్ రెడ్డి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు యడ్లపల్లి రమేష్, సెక్రటరీ కొప్పుల రవి, దండ సుధాకర్, జిపి రవీందర్, పి పి శరత్ కుమార్ రెడ్డి, ఏజిపి రత్నాకర్, తాళ్లూరి దిలీప్, మహిళా న్యాయవాదులు ఊటుకూరి విజయలక్ష్మి, రాధమ్మ, దేవరకొండ కళ్యాణి, తన్నీరు లలిత, ప్రీతి, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి నూతన జవసత్వాలు

**షాద్ నగర్ నియోజకవర్గ మండలాల నూతన సారథులు వీరే..!**

**షాద్ నగర్ పట్టణం, కొత్తూరు మున్సిపాలిటీలకు అధ్యక్షుల నియామకం**

**ఫరూక్ నగర్ మండలానికి రాయికల్ శ్రీనివాస్**

**కొందుర్గు మండలానికి కే. పురుషోత్తం రెడ్డి**

**కొత్తూరు మండలానికి శేఖర్ రెడ్డి**

**నందిగామ మండలానికి కుమార్ గౌడ్**

**జిల్లేడు చౌదరిగూడ మండలానికి చంద్రశేఖర్**

**కేశంపేట మండలానికి రమేష్**

**షాద్ నగర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడుగా నలమోని శ్రీధర్ ముదిరాజ్**

**కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడుగా జే సుదర్శన్ గౌడ్**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 06:షాద్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత నూతన జవసత్వాలతో ముందుకు సాగేందుకు పార్టీలో ప్రక్షాళన మొదలైంది. కాంగ్రెస్ పార్టీ రాజకీయ భవిష్యత్తు తదితర శ్రేయస్సు దృశ్యా ఆయా మండలాలకు, పట్టణాలకు పార్టీ అధ్యక్షులను నియమించేందుకు కసరత్తు ప్రారంభించింది. షాద్ నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాలు ఫరుక్ నగర్, కేశంపేట, కొత్తూరు, నందిగామ, కొందుర్గు, జిల్లేడు చౌదరి గూడెం మండలాలకు అధ్యక్షులను నియమించేందుకు సమన్వయ కమిటీ రంగం సిద్ధం చేసింది. ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణానికి అదేవిధంగా కొత్తూరు మున్సిపాలిటీకి సైతం అధ్యక్షులను ఎంపిక చేసినట్లు విశ్వసనీయ సమాచారం. గత కొన్ని రోజులుగా సమన్వయ కమిటీ పలు దఫాలలో సమావేశమై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తదితర పార్టీ సమన్వయ కమిటీ ముఖ్య నాయకులతో సమావేశాలు జరిగాయి. ఈ నేపధ్యంలో పలు తర్జనభర్జనల అనంతరం కాంగ్రెస్ పార్టీకి రథసారదులను ఎంపిక చేసి నివేదికను అధిష్టానానికి పంపించినట్లు సమాచారం. పాత మండలాల అధ్యక్షుల స్థానంలో పూర్తిగా కొత్తవారిని ఎంపికను సమన్వయ కమిటీ పూర్తి చేసింది. 6 మండలాలకు అందరూ కొత్త అధ్యక్షులు రాబోతున్నారు. అదేవిధంగా షాద్ నగర్ పట్టణానికి కూడా కొత్త అధ్యక్షుడు ఎంపిక చేసినట్లు సమాచారం. ఇక కొత్తూరు మున్సిపాలిటీ విషయానికి వస్తే పాత అధ్యక్షుడినే మళ్లీ కొనసాగిస్తున్నట్లు సమాచారం.

### అధిష్టానానికి పంపించిన జాబితా ..

అధిష్టానానికి కాంగ్రెస్ పార్టీ షాద్ నగర్ నియోజకవర్గ సమన్వయ కమిటీ పంపించిన నివేదిక ఆధారంగా మండలాలకు నూతన అధ్యక్షులను ఎంపిక చేసినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు ఫరూక్ నగర్ మండలానికి రాయికల్ శ్రీనివాస్, కొత్తూరు మండలానికి సిద్ధాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శేఖర్ రెడ్డి, అదేవిధంగా నందిగామ మండలానికి మాజీ ఎంపీటీసీ కుమార్ గౌడ్, కొందుర్గు మండలానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు, పార్లమెంటరీ నియోజకవర్గ నేత కే పురుషోత్తం రెడ్డి, జిల్లేడు చౌదరిగూడ మండలానికి జాకారం సర్పంచ్ సీనియర్ నేత చంద్రశేఖర్, కేశంపేట మండలానికి రమేష్ లను ఎంపిక చేసి సమన్వయ కమిటీ అధిష్టానానికి నివేదిక పంపించినట్లు సమాచారం. అలాగే షాద్ నగర్ పట్టణానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నలమోని శ్రీధర్ ముదిరాజ్, కొత్తూరు మున్సిపాలిటీకి ఇదివరకు అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జయ సుదర్శన్ గౌడ్ కు మళ్లీ రెండోసారి అవకాశం కల్పించారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల పాత అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, సర్వేంద్ర గూడెం రాజు, వీరేశం, హరినాథ్ రెడ్డి, జంగా నరసింహా యాదవ్ అదేవిధంగా షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడిగా పనిచేసిన కొంకళ్ల చెన్నయ్యలకు సమన్వయ కమిటీ ఉద్వాసన పలికింది. అధికారికంగా త్వరలోనే వీరి పేర్లను ప్రకటించే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల తర్వాత పార్టీ విషయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టి సారించారు. అధిష్టానం ఆదేశాల మేరకు నూతన అధ్యక్షులను ఎంపిక చేసే బాధ్యతను సమన్వయ కమిటీపై పెట్టారు. ఇలాంటి విమర్శలకు తావు లేకుండా కొత్తవారికి అవకాశ కల్పించేందుకు అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. పాతవారు ఎంతో కష్టపడి కాంగ్రెస్ పార్టీకి అధికారంలో రావడానికి తీవ్రంగా కృషిచేసి సఫలీకృతులయ్యారు. ఇప్పుడు అధిష్టానం మరి కొంతమంది కొత్తవారికి అవకాశం కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించడంతో పాత అధ్యక్షులను తొలగించాల్సి వచ్చింది. సామాజిక సమీకరణాలను కూడా దృష్టిలో పెట్టుకొని సమన్వయ కమిటీ వ్యవహరించిందా? అన్నది మాత్రం ప్రస్తుతం కార్యకర్తలు ఆలోచిస్తున్న ప్రశ్న..? ఇద్దరు రెడ్డిలకు, ఒక ఎస్సీ, 5 మంది బీసీలకు ఈ పదవులు కట్టబెడుతున్నారు. మైనార్టీలకు, ఎస్టీలకు పార్టీ పదవుల్లో ఎక్కడ అవకాశం లేదు..

# మానవాళి విముక్తి సిద్ధాంతమే మార్క్సిజం

**సిపియం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: సమస్త ప్రజలను దోపిడీ నుంచి విముక్తి చేసే సిద్ధాంతమే మార్క్సిజం అని సిపియం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో సిపియం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ అధ్యక్షతన జరిగిన మార్క్సిజం సమకాలీనత సవాళ్ళు అనే అంశంపైన జరిగిన చర్చా కార్యక్రమంలో ముఖ్య వక్తగా ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్ల్ మార్క్స్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించి మార్క్సిజం ప్రాధాన్యత గురించి వివరించారు. పెట్టుబడిదారీ సమాజంలో ఆర్థిక సంక్షోభం రోజు రోజుకు తీవ్రమవుతోందని ఆయన అన్నారు.ఇప్పుడు ఇది యుద్ధ రూపంలో ప్రపంచాన్ని కబళించేలా ప్రమాదకరంగా మారుతోందని తెలిపారు. ఇది ఒక దేశానికి ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమైన సమస్య కాదని, ఇది ప్రపంచ వ్యాపిత సమస్య అని తెలిపారు. దీని వలన నిరుద్యోగం,ధరల పెరుగుదల విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అంకెలు, జీడీపీ లెక్కలలో దేశ దేశాల ఆర్థిక వ్యవస్థలు బలపడుతున్నట్లు పెట్టుబడిదారీ మీడియా సంస్థలు, మేధావులు ఊదరగొడుతున్నారని ఇదంతా తప్పుడు ప్రచారమని ఆయన తెలిపారు. ప్రజల యొక్క కొనుగోలు శక్తి తీవ్రంగా తగ్గిపోతోందని దీంతో ప్రజలు కనీస అవసరాలను కూడా తీర్చుకునేందుకు అవసరమైన వస్తు సేవలను వినియోగించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంక్షోభ కాలంలో ప్రభుత్వాలు ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అయితే అందుకు విరుద్ధంగా ప్రభుత్వాలు ప్రజలను గాలికి వదిలేసి పెట్టుబడిదారులకు,కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసే పనిలో ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వాలు ఇలానే పెట్టుబడుదారుల, కార్పొరేట్ కంపెనీల ఆర్థిక ప్రయోజనాల కోసమే పని చేస్తాయని, ప్రజలను దోచుకునే వారికి పూర్తి స్థాయిలో సహకరిస్తాయని మార్క్స్ చేసిన విశ్లేషణను ఆయన వివరించారు. సమాజంలో అందరికీ సౌకర్యవంతమైన జీవన ప్రమాణాలు అందాలంటే దోపిడి వర్గ పెట్టుబడిదారీ సమాజంలో అది సాధ్యం కాదని ఆయన తెలిపారు. ఏయే బడా వ్యాపారవర్గాలు,కార్పొరేట్ కంపెనీలైతే ప్రజల శ్రమను జ్ఞానాన్ని దోచుకొని సంపదను తమ ఇళ్ళకు తరలిస్తున్నాయో ఆ వర్గాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడినప్పుడే సమస్త సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ఈ పోరాటాన్నే మార్క్స్ వర్గ పోరాటం అన్నారని , వర్గ పోరాటం ద్వారానే ప్రజలందరికీ అనుకూలమైన మంచి సమాజ నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విషయాలను ఎప్పటికప్పుడు ప్రజలకు ఓపికగా వివరిస్తూ,చైతన్య పరుస్తూ వారిని వర్గ పోరాటాలకు సిద్ధం చేయడమే కమ్యునిస్టుల కర్తవ్యం అని ఆయన స్పష్టం చేశారు. కమ్యునిస్టులు నిరంతరం పాలక దోపిడీ వర్గాలకు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరిస్తూ ఉంటారు కాబట్టే వారి శక్తిని తగ్గించే ప్రయత్నం చేస్తారని అన్నారు. అందులో భాగంగానే ఎన్నికలలో కమ్యునిస్టులను ఓడించడం కోసం అన్ని రకాల దోపిడీ వర్గ పార్టీలు ఏకం అవుతాయని తెలిపారు. ఈ నేపధ్యంలోనే కమ్యునిస్టులకు ఓట్లు సీట్లు కూడా తగ్గుతాయని ఇది సాధారణ విషయమని తెలిపారు. అయితే కమ్యునిస్టుల బలం కేవలం ఓట్లు సీట్లలో మాత్రమే ఉండదని వారి బలం ప్రజలను ఐక్యం చేస్తూ ప్రజా ఉద్యమాలను నిర్మించే కృషిలో ఉంటుందని అన్నారు. ఈ పనిని ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా, ప్రజలను అంటి పెట్టుకొని వారిని కుల మత ఇతర విభజన వాదాలకు అతీతంగా ఐక్య పరచడం ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ తరహా సిద్ధాంత కార్యాచరణ విశ్లేషణను కార్ల్ మార్క్స్ చాలా స్పష్టంగా తన రచనలో చేశారని అన్నారు. ఈ అవగాహనతో ప్రజలతో మమైకమై ప్రజల కోసం పని చేయడం ద్వారానే కార్ల్ మార్క్స్ కు నిజమైన నివాళి అర్పించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపియం సీనియర్ నాయకులు యం.సుబ్బారావు,సిపియం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, విద్యా విభాగం నాయకులు బోడపట్ల రవీందర్ , రఫీ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ...**



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధిసదాశివపేట :రైతుల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ అన్నారు. బుధవారంప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యచరణ లో బాగంగా , రైతు వారోత్సవాలు, వ్యవసాయ మార్కెట్ కమిటి, సదాశివపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటి, వైస్ చైర్మన్ శ్రీ కంది కృష్ణ హాజరై కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తూ సబ్సిడీపై ఎరువులు పురుగు మందుల. వ్యవసాయ పనిముట్లు. రైతుబంధు రైతు రుణమాఫీ అంటే అనేక సంక్షేమాలను అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర అందజేయడం జరుగుతుందని. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీడైరెక్టర్ శివకుమార్ ,సయ్యద్ యూసఫ్ ,విశ్వనాథ్ కళావతి ,అగ్రికల్చర్ ఏ.శ్రీ రమేష్ , మార్కెట్ , సిబ్బంది,ఖరీదు దారులు, కమీషన్ ఏజెంట్లు రైతులు, హమాలీలు పాల్గొనడం జరిగినది.

# పేద విద్యార్థికి ఆర్థిక చేయూత



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక ఎస్ ఆర్ బి జి.ఎన్.ఆర్ కళాశాలలో బి.బి.ఏ చదువుకుని ప్రతిష్టాత్మక మైన ఒరిస్సా లోని రూర్కెలా నిట్ లో ఎం.బి.ఏ లో సీటు సాధించిన విద్యార్థి కల్లూరు మండలం చెన్నూరు కి చెందిన గడ్డం వెంకటేశ్వర్లు కు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా, అధ్యాపకులు గెస్టు అధ్యాపకులు,ఆఫీస్ సిబ్బంది , లక్షా నలభై మూడు వేల ఆర్థిక సహాయం చేశారు.పేద విద్యార్థికి కొద్ది సమయంలోనే మానవతా దృక్పథంతో సహా యం చేసేందుకు సామాజిక బాధ్యత వహించిన అధ్యాపకులు సూరంపల్లి రాంబాబు కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ప్రతి ఒక్కరికి ఇతర కళాశాలల , వివిధ విభాగాల వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఎన్.ఆర్.ఐ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బయ్యన బాబూరావు స్పందిస్తూ రానున్న సెమిస్టర్ కు తమ సంస్థ చేయూతను అందిస్తుందని తెలిపారు.అధ్యాపకులమానవీయతకు, సామాజిక బాధ్యత కు అభినందనలు తెలిపారు.అనంతరం విద్యార్థి కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్, అధ్యాపకులు సూరంపల్లి రాంబాబు,డా.బి.శ్రీనివాస్,డా.కె.కిరణ్ కుమార్ సుజాత ,దడిగలశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## రైతుల కోసం జాతీయ హోదా కావాలి
# కేంద్రంపై కప్పటి.పాండురంగారెడ్డి ఫైర్



( నేటి శుభోదయ మహేశ్వరం మే 06:) పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.2014 ఎన్నికల ప్రచారంలో మహబూబ్‌నగర్ సభలో నరేంద్ర మోదీ ఇచ్చిన హామీని 12 ఏళ్లుగా అమలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్డీయే ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని చెప్పినా, ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి బీజేపీ అభ్యర్థిని గెలిపించినప్పటికీ,ప్రాజెక్టుపై కేంద్రం స్పందించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.దక్షిణ తెలంగాణ రైతాంగం నీటి సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ నిర్లక్ష్యం వారిపై అన్యాయమని అన్నారు.ఈ నెల 10న వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపన కోసం రాష్ట్రానికి రానున్న ప్రధాని మోదీ, ముందుగా పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఆ ప్రకటన చేసిన తర్వాతే ఆయన తెలంగాణలో అడుగుపెట్టాలని స్పష్టం చేశారు.నీటి పారుదల సమస్యలను పరిష్కరించకపోతే తెలంగాణ సమాజం సహించదని,రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు పోరాటం కొనసాగుతుందని పాండురంగారెడ్డి హెచ్చరించారు.

## పొల్యూషన్ రహిత వాహనాల వైపు బోనకల్ అడుగు

**త్రిబుల్ ఎస్ విద్యుత్ ద్విచక్ర వాహన ప్రదర్శనశాల ప్రారంభం**



బోనకల్ , మే 06 :: బోనకల్ మండల కేంద్రంలోని ఆళ్లపాడు రోడ్డులో సొసైటీ సముదాయంలో త్రిబుల్ ఎస్ విద్యుత్ ద్విచక్ర వాహన ప్రదర్శనశాలను ఈరోజు పొన్నం వెంకటేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలుష్యం లేని వాహనాలు పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదం చేస్తాయని, శబ్ద కాలుష్యం కూడా లేకపోవడం వాటి ప్రత్యేకత అని పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ, విద్యుత్ ఆధారిత వాహనాల వలన తక్కువ ఖర్చుతో ప్రయాణం చేయవచ్చని, పెట్రోలు, డీజిల్ కొరత పరిస్థితుల్లో ఇవి ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, చెడే వెంకటేశ్వరరావు, గుండపనేని సుధాకర్ రావు, తేళ్లూరి రమేష్, కిలారు సురేష్, గుగులోతు నరేష్, గంగుల నాగయ్య, గుగులోతు నాగేశ్వరరావు, బండి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, గంగుల శ్రీనివాసరావు, నందమూరి సత్యనారాయణ, ప్రదర్శనశాల నిర్వాహకులు షేక్ షీలాక్, ఉప్పర శ్రీను, తెల్లాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## అనాధ మృత దేహాలకు అంత్యక్రియలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో ఉన్న రెండు అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు. మృతుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఇటీవల మధిర జి ఆర్ పి పోలీస్ పరిధిలోని జగ్గయ్యపేట లైన్లో గుర్తుతెలియని వ్యక్తి రైలు పట్టాల వద్ద కుళ్ళిపోయిన దశలో ఉండగా రైల్వే పోలీస్ వారు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరిచారు. ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దులపల్లి వద్ద సాగర కాలవలో కుళ్ళిపోయి గుర్తుపట్టలేనంత స్థితిలో మగ మృతదేహం లభ్యం కాగా మృతదేహాన్ని పోలీసు వారు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరిచారు . ఈ రెండు మృతదేహాల కొరకు ఎవరూ రానందున ఈ కుళ్ళిపోయిన మృతదేహాలు దుర్వాసన వస్తుండగా అనాధ మృతదేహాలుగా భావించిన పోలీసు వారు పోస్టుమార్టం చేయించి అనంతరం మృతదేహాలను దహన సంస్కారం చేయమని పోలీసులు లిఖితపూర్వకంగా అన్నం పౌండేషన్ కి పత్రం ఇవ్వగా పోలీసుల సమక్షంలో వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాలను మార్చురీ నుండి స్వాధీనం చేసుకున్న అన్నం పౌండేషన్ తెల్ల వస్త్రంలో చుట్టి 3 పూలదండలతో గౌరవించి బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## టాప్ మార్కులతో మెరిసిన శ్రీ చైతన్య విద్యార్థులు

**-- కోహిత 590/600తో అగ్రస్థానం**



హైదరాబాద్, చింతల్ బ్రాంచ్ :: పదో తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య స్కూల్, చింతల్ బ్రాంచ్ విద్యార్థులు మరోసారి అద్భుత ప్రతిభను కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా విశేష విజయాన్ని సాధించి తమ అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు.ఈ ఫలితాల్లో కోహిత 590/600 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, రాహశ్రీ 589 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. సౌమిక, వెన్నెలలు తలా 585 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. అదేవిధంగా 580కి పైగా 7 మంది, 570కి పైగా 22 మంది, 560కి పైగా 43 మంది, 550కి పైగా 60 మంది, 540కి పైగా 76 మంది, 500కి పైగా మొత్తం 135 మంది విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం విశేషం.ఈ సందర్భంగా విద్యాసంస్థల ఏజీఎం శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రత్యేక ప్రణాళికలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి మాట్లాడుతూ కష్టం ఎప్పుడూ వృథా కాదని, నిరంతర శ్రమతో విద్యార్థులు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల నిబద్ధత, పాఠశాల ప్రణాళికల వల్లే తమ పిల్లలు మంచి ఫలితాలు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ పద్మజ, కోఆర్డినేటర్లు మురళీకృష్ణ, వెంకట శివ, డీన్ సైదులు, ఇన్‌చార్జీలు అంజలీదేవి, అశ్విని, ప్రైమరీ ఇన్‌చార్జి లావణ్యతో పాటు ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లారీ,బైక్ డి అత్త మృతి అల్లుడికి గాయాలు



నేటిశుభోదయ: అనకొండపల్లి:తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామానికి చెందిన బక్కి జంగమ్మ (50) ఆమె అల్లుడు కుమార్ తో కలిసి బైక్ పై బి ఆర్ అశీ ఖా 07 జి పి 0554 గలదానిపై తలకొండపల్లి కి వెళుతుండగా మార్గమధ్యలో సాయంత్రం 04:00గంటలకు పత్తి మిల్లు టర్నింగ్ దగ్గర ఎదురుగా వస్తున్న లారీ అతివేగంతో, అజాగ్రత్తతో,నిర్లక్ష్యంగా లారీ నడిపి టక్కరియ్యగా బక్కి జంగమ్మ అక్కడికక్కడే చనిపోయింది. జంగమ్మ అల్లుడు కుమార్ కి రక్త గాయాలు అయినాయి.సంఘటన జరిగిన వెంటనే ఇన్స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని. దర్యాప్తు చేపట్టారు. లారీ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రైతులకు సౌర శక్తి వినియోగంపై అవగాహన

**అధికారులు పిలుపు**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 06:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో... ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారం కార్యక్రమాల సందర్భంగా,రేపు (గురువారం) ఉదయం 9 గంటలకు మహేశ్వరం నియోజకవర్గ స్థాయి సమావేశం తుమ్మలూరు గ్రామంలో జరగనుంది.ఈ సమావేశంలో సౌర విద్యుత్‌పై అవగాహన సదస్సు నిర్వహించనున్నారు.అలాగే ఆమనగల్,కడ్తాల్,మాడ్గుల,తలకొండపల్లి మండలాలకు సంబంధించిన రైతుల కోసం ఆమనగల్ రైతు వేదికలో ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేసినట్లు కందుకూరు విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ గోపాలకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమాలకు రైతులు,ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రిజ్వాన్ రిసెప్షన్ కు హాజరై శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం మే,06:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం పహాడి షరీఫ్ ప్రీమియర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్ తమ్ముడు మొహమ్మద్ రిజ్వాన్ రిసెప్షన్ ఫంక్షన్ కు రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తీగల అనిత హరినాద్ రెడ్డి. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురిత పారిజాత నరసింహారెడ్డి. తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. వక్ఫ్ బోర్డ్ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ సమీర్. మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ అబ్దుల్ జావిద్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్ . మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు



కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. ముదిరాజ్ సంఘం మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడగూటి జంగయ్య ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గడగూటి హరికృష్ణ ముదిరాజ్. మహేశ్వరం పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్. యువ నాయకులు ఏపూరి నరసింహ. గోల్కొండ శివ. పెద్దపులినాగారం గ్రామ ముస్లిం పెద్దలు మహమ్మద్ బిస్మిల్లా ఖాన్. కందుకూర్ గ్రామ ముస్లిం పెద్దలు మహమ్మద్ మోయిన్. మహేశ్వరం గ్రామ ముస్లిం పెద్దలు మొహమ్మద్ ఇర్ఫాన్ ఖాన్. మహమ్మద్ అబ్దుల్ ఖలీల్. మహమ్మద్ ఇర్ఫాన్. మహమ్మద్ రబ్బాని. తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలిపారు.

## కృష్ణ జలాల సాధనే ధ్యేయంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ తోలి అడుగు

**ఈ నెల 8వ తేదీన జిల్లేడు చౌదరి గూడెంలో పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టు సాధన సభకు భారీగా తరలి రావాలి:తెలంగాణ రక్షణ సేన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి చలసాని విష్ణుమూర్తి పిలుపు.**




రాజేంద్రనగర్,మే06(నేటి శుభోదయ):గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టు నిర్మాణ సాధనే ధ్యేయంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు తొలి ఉద్యమానికి శ్రీకారం చూడతున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి చలసాని విష్ణుమూర్తి తెలిపారు.ఈనెల 8వ తేదీన రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగుడంలో రంగారెడ్డి పాలమూరు (లక్ష్మీదేవి పల్లి) నీటి ప్రాజెక్టు సాధన కోసం భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ఓ పత్రిక ప్రకటనలో వెల్లడించారు.ఈ సభకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు,అభిమానులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.చెంతనే ఉన్న కృష్ణా జలాలు సీమాంధ్రకు తరలిపోతుంటే గత పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు.ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీరు తాగునీరు లేక కరవుతో అల్లాడుతుంటే గత పాలకులు ఈ ప్రాంత ప్రజలను నమ్మించి ఓట్ల పండుగ చేసుకున్నారే తప్ప ఈ ప్రాంతానికి,ఇక్కడి ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు.పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పటి పాండు రంగారెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ఈ సభకు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ నెల8వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జిల్లేడు చౌదరిగూడెం రైతు వేదిక దగ్గర ఈ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



## కొత్తూరు మండల అధ్యక్షుడిగా ఎల్లారం శేఖర్ రెడ్డికి సన్మానం

**సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో అభినందనలు**

**అభివృద్ధి దిశగా కలిసి పనిచేద్దామని పిలుపు,**



రైతు కుటుంబంలో జన్మించి అంచలంచలుగా ఎదుగుతున్న ఎల్లారం శేఖర్ రెడ్డికి అభినందన వెల్లువ,

,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, మే 6:కొత్తూరు మండల రాజకీయ సామాజిక వర్గాల్లో విశేష ప్రాధాన్యత ఉన్న ఎల్లారం శేఖర్ రెడ్డి సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఎల్లారం శేఖర్ రెడ్డిని సర్పంచుల సంఘం కొత్తూరు మండల అధ్యక్షుడు పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మండల అభివృద్ధి గ్రామీణ సంక్షేమం ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై నాయకులు చర్చించారు మండల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని పలువురు అభిప్రాయపడ్డారుసర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ ఎల్లారం శేఖర్ రెడ్డి ప్రజల మద్దతుతో ఈ బాధ్యతలను చేపట్టడం ఆనందకరమని పేర్కొన్నారు ఆయన నాయకత్వంలో కొత్తూరు మండలం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు గ్రామాల అభివృద్ధి మౌలిక వసతుల కల్పన తాగునీరు రహదారులు విద్య వైద్య సేవలు ప్రభుత్వ పథకాలు పార్టీ కార్యక్రమా వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారుప్రజా సమస్యలపై స్పందించే నాయకత్వం నేటి సమాజానికి అవసరమని ప్రజల ఆశలు నెరవేర్చే విధంగా పనిచేసే వారికి ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఎర్రోళ్ల జగన్ తెలిపారు మండలంలోని గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు యువ నాయకులు కలిసి పనిచేస్తే అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని పేర్కొన్నారుఎల్లారం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న కి మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి ఇతర నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు నాపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా సిపార్సి చేసిన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు మండల ప్రజల అభ్యున్నతే తన ప్రధాన లక్ష్యమని ప్రతి గ్రామ సమస్యను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ప్రజలతో నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసేందుకు సిద్ధంగా ఉంటానన్నారు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తల సహకారంతో మండలాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో తీగాపూర్ ఆంజనేయులు,లింగారం సురేష్ గౌడ్, తీగాపూర్ ఉపసర్పంచ్ అండాలు,రాజు, పెబ్బే వార్డు సభ్యులుజనార్ధన్,అంబటి నందు,అంబటి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు కార్యకర్తలు,యువకులు మరియు గ్రామస్తులు పాల్గొని ఎల్లారం శేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు,

## తెలంగాణ హ్యాండ్లూమ్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్‌గా జక్కని అనిత నియామకం



రాజేంద్ర నగర్,మే06(నేటి శుభోదయ):తెలంగాణ హ్యాండ్లూమ్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్‌గా జక్కని అనిత నియమితులయ్యారు.పద్మశాలి సమాజానికి చెందిన ఆమె,2010 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారు.ఈ నియామకానికి సంబంధించి జక్కని అనిత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన మీనాక్షి నటరాజన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..హ్యాండ్లూమ్ రంగ అభివృద్ధికి,ముఖ్యంగా పద్మశాలి హ్యాండ్లూమ్ సంక్షేమానికి కృషి చేస్తానని,సంప్రదాయ వృత్తిని ఆధునిక మార్కెట్‌కు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## అమ్మా అంటే నేనున్నా... అని నమ్మకం నింపే ప్రజా నాయకురాలు సభితమ్మకు జన్మదిన శుభాకాంక్షలు



రాజేంద్రనగర్,మే06(నేటి శుభోదయ):రంగారెడ్డి జిల్లా రాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీకి బలమైన అండగా నిలిచి,విజయపథంలో నడిపిస్తున్న ధైర్యవంతురాలైన నాయకురాలు,మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు,బిఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పి.సబితా ఇంద్రారెడ్డికి రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు డి.రమేష్ ముదిరాజ్,కాటేదాన్,మైలార్దేవపల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్,గుమ్మడి కుమార్,నాయకులు,నోముల రాము యాదవ్,రాజేష్ యాదవ్,కొంపల్లి జగదీష్,మైసిరెడ్డి,గంజి రాజు,మహేందర్ ముదిరాజ్,మన్నె శివ,రిషి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు.ఈ సందర్భంగా కాటేదన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ..ప్రజల పట్ల అపారమైన నిబద్ధత,కార్యకర్తల పట్ల అండగా నిలిచే నాయకత్వం,కష్టకాలంలో ధైర్యం నింపే వ్యక్తిత్వం,ఇవే సబితమ్మను ప్రత్యేక నాయకురాలిగా నిలబెడుతున్న లక్షణాలు అని కొనియాడారు.కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు ప్రతినిధులు స్వయంగా కలిసి,పుష్పగుచ్ఛాలు అందజేసి,సబితమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.సబితమ్మ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా,ఆనందంగా ఉండి ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## న్యాయవాదుల సమస్యలపై డిఎస్పీ కి వినతి




భద్రాచలం, నేటి శుభోదయ ::: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బుధవారం భద్రాచలం డి.ఎస్.పి.ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భం గా న్యాయవాదుల సమస్యల పై డిఎస్పీ కి విన్నవించారు.భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాస్ , కార్యవర్గ సభ్యులు డిఎస్పీ కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించినట్లు కొడాలి శ్రీనివాస్ తెలిపారు. పోలీసు యంత్రాంగానికి, న్యాయవాదులకు మధ్య ఉండాల్సిన సమన్వయంపై చర్చించారు. శాంతిభద్రతల పరిరక్షణలో, న్యాయ విచారణ ప్రక్రియలో పోలీసు శాఖకు బార్ అసోసియేషన్ ఎల్లప్పుడూ సహకరిస్తుందని ఈ సందర్భంగా ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కోడాలి శ్రీనివాసన్, కార్యదర్శిపూసాల శ్రీనివాసాచారి, లేడీ రిప్రజెంటిటివ్ ఎం. తరుణీ,మరియు కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, కె. శ్రీమన్నా రాయణ,ఎం.వి.రమ, కె. భాస్కరరావు, రవితేజ, వి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి మండల్ అధ్యక్షులు యాదిష్ ఉపాధ్యక్షులు యాదగిరి



( నేటి శుభోదయ మహేశ్వరం మే 06:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రంలోని కుమ్మరి రాములు కుమార్తె వివాహానికి ముఖ్య అతిథిగా... బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యాదేశ్, మరియు మండల ఉపాధ్యక్షులు అమీర్పేట యాదగిరి, వర్కల పాండు, నూతన వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సుఖసంతోషాలతో పిల్లాపాపలతో దంపత జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

**- భద్రాచలం శాలివాహన ప్రజాపతి కుమ్మర సంఘం ఆధ్వర్యంలో చేయూత**



భద్రాచలం, నేటి శుభోదయ ::: భద్రాచలం సమీపం లోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాంతం లో నివాసం ఉంటున్న ఇందారపు వెంకటేశ్వర్లు గత కొన్ని నెలలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన భద్రాచలం శాలివాహన ప్రజాపతి కుమ్మర సంఘం సభ్యులు మానవత్వాన్ని చాటుతూ ముందుకు వచ్చారు. బుధవారం స్థానిక కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చుల కోసం రూ.6,500 నగదు సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజ్జిగిరి రాజా కిరణ్, ఇందారపు లక్ష్మణ్, గంగాధర సతీష్, దరిపల్లి సత్యనారాయణ, ఆషాడపు నవీన్, సిలివేరు కోటేశ్వరరావు (కోటి), విజ్జిగిరి రవితేజ తదితరులు పాల్గొన్నారు. వైద్య సహాయం అందించిన సంఘ సభ్యులకు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## యుద్ధం పేరుతో పేద ప్రజలను దోచుకుంటున్న బిజెపి ప్రభుత్వం

**సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాలు నర్సింగ్ రావు**

**పెట్రోల్ డీజిల్ కొరత గ్యాస్ అధిక ధరలను నిరసిస్తూ**




రాజేంద్రనగర్,మే06(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ మండల కేంద్రంలో బుద్వేల్ చౌరస్తాలో నిరసన తెలుపడం చేయడం జరిగిందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాలు నర్సింగరావు తెలిపారు.దీనికి నిరసనగా బుధవారం బుద్వేల్ గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు పెంపునకు వ్యతిరేకంగా చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలపడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాలు నర్సింగరావు మాట్లాడుతూ..రాష్ట్రంలో పంటల కోత సమయంలో డీజిల్ లేకపోవడం రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుందన్నారు.కొరత లేదని పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు.ఐదు రాష్ట్రాల ఎన్నికల ముగియగానే కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ ధరలను 993 రూపాయలు పెంచడంతో అది కాస్త 3100 కు చేరిందని,అలాగే డీజిల్ పెట్రోల్ మీద లీటరుకు 5 రూపాయలు,గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ ధరపై 50 రూపాయలు పెంచడానికి ఆయిల్ కంపెనీలు ప్రతిపాదనలు పంపించాయని వీటిని కూడా కేంద్ర ప్రభుత్వం పెంచే ప్రమాదం ఉన్నందున ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించి తిప్పుకొట్టాలని,అమెరికా సామ్రాజ్య వాద విధానాలను మోడీ ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం,యుద్ధం కంటే ముందు బ్యారెల్ ముడి చమురు ధర 72 డాలర్లు ఉంటే ఇప్పుడు 126 డాలర్లకు చేరుకుందని వారు గుర్తు చేశారు.తాజాగా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరల వల్ల హోటల్లు రెస్టారెంట్లు చిన్న,పెద్ద ఆహార వ్యాపారాల మీద ఇప్పటికే భారం పడిందని పెట్రోల్ డీజిల్ ధరలు సైతం పెరిగితే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి,ద్రవ్యోల్బణం పెరిగి ప్రజలపై మరింత అధిక భారం పడుతుందన్నారు.అమెరికా,ఇరాన్ యుద్ధం వల్ల భారతదేశానికి ఎలాంటి ప్రమాదం లేదని చమురు గ్యాస్ నిల్వలు ఉన్నాయని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు గ్యాస్ ధరలు పెంచుతున్నట్లు.పెట్రోల్,డీజిల్ బంకుల వద్ద ఎందుకు ప్రజలు బార్లు తీరుతున్నారని దానికి ప్రభుత్వం ఇచ్చే సమాధానానికి వాస్తవానికి పొంతన లేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నర్సింహ్మారెడ్డి జిల్లా కార్యవర్గ ఎంఏ రియాజ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు జె ఆనంద్ గౌడ్,మండల సహాయ కార్యదర్శి జె విజయ ఆనంద్ గౌడ్,కార్యాలయం కార్యదర్శి జి సత్యం,భారత జాతీయ మహిళా సమాఖ్య మండల అధ్యక్షులు మునేశ్వరి,మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా,మండల కౌన్సిల్ సభ్యులు శాఖ కార్యదర్శులు సి హెచ్ నర్సిరెడ్డి,జె సదానంద గౌడ్,పాండు, సాబీర్,పుష్ప,శాంతమ్మ కె వాణి,శ్రీరాములు,రేష్మ,వెంకట్రావు,కె నాగార్జున చారి,అఖిల భారత యువజన సమైక్య నాయకులు రాణి,నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో కేంద్ర ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరల పెరుగుదలకు వ్యతిరేక నిరసన

**ధరలు అదుపు చేయలేని దద్దమ్మ కేంద్ర ప్రభుత్వం.**

**పెరిగే ధరలకు హద్దు లేదు,ఏలే పాలకులకు సిగ్గు లేదు:సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు.**



రాజేంద్రనగర్,మే06(నేటి శుభోదయ):పెరిగే ధరలకు హద్దే లేదు ఏలే పాలకులకు సిగ్గులేదు,ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పర్వతాలు అన్నారు.బుధవారం సిపిఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో నర్రగిరి అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలను కార్యకర్తలు నిర్దేశించి మాట్లాడారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ దోపిడి వర్గాలకు కొమ్ముకాస్తూ,సామాన్య ప్రజలను గాలికి వదిలేసిందని దాని ఫలితంగానే వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు.ప్రజలు తిరుగుబాటు వైపు రాకుండా మతాన్ని కులాన్ని జైశ్రీరామ్ నినాదాలతో పక్కదారి పట్టించే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఆయన విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు చాలా హామీలు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆయన మండిపడ్డారు.అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పైన చేస్తున్న యుద్ధం వల్ల పెట్రోల్ డీజిల్ వంటగ్యాస ధరలు పెరుగుతున్నాయని దీనిని దీనిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి,మండల కార్యదర్శి నర్రగిరి,నాయకులు గిలకరాజు,శ్రీను,అనిత తదితరులు పాల్గొన్నారు.



# పేదల ముంగిటకే 'ప్రజాపాలన'- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**- మే నెలాఖరుకు రెండో విడత మంజూరు**

**- 35 రోజుల్లోనే సాదా బైనామా సమస్యల పరిష్కారం**

**- రైతులకు రుణమాఫీ, మద్దతు ధరతో కొండంత అండం- గువ్వలగూడెం ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: "రాష్ట్రంలో పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలు లేకుండా, పాలనను నేరుగా వారి గడప వద్దకే తీసుకువచ్చాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో నిర్వహించిన 'ప్రజాపాలన - ప్రజాదర్బార్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీ రఘురాంరెడ్డి, కలెక్టర్ దివాకరతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

**- రైతు పక్షపాతి మన ప్రభుత్వం**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొందని విమర్శించారు. "నాడు వరి వేస్తే ఉరి అన్న పరిస్థితి ఉండేది. కానీ నేడు ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నాం. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం" అని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.21 వేల కోట్ల రుణమాఫీతో 25 లక్షల మంది రైతులకు విముక్తి కల్పించామని, రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేల సాయం అందిస్తున్నామని వివరించారు.

**- సొంతింటి కల సాకారం**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు లేని నిరుపేదలకు గృహ కల్పన చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పునరుద్ఘాటించారు. "ఇప్పటికే పెద్ద ఎత్తున ఇళ్లు మంజూరు చేశాం. మే నెలాఖరు నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం" అని ప్రకటించారు. భూ సమస్యలను 'భూ భారతి' ద్వారా ప్రక్షాళన చేస్తున్నామని, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను రాబోయే 35 రోజుల్లో ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**- మహిళా సాధికారతే లక్ష్యం**

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రి తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా వంటి పథకాలు పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. ప్రజాదర్బార్‌లో అందిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును గరిష్టంగా మూడు నెలల వ్యవధిలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల ముంగిటకే 'ప్రజాపాలన'

**- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు**

**- మే నెలాఖరుకు రెండో విడత మంజూరు**

**- 35 రోజుల్లోనే సాదా బైనామా సమస్యల పరిష్కారం**

**- రైతులకు రుణమాఫీ, మద్దతు ధరతో కొండంత అండ- గువ్వలగూడెం ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: "రాష్ట్రంలో పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలు లేకుండా, పాలనను నేరుగా వారి గడప వద్దకే తీసుకువచ్చాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో నిర్వహించిన 'ప్రజాపాలన - ప్రజాదర్బార్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీ రఘురాంరెడ్డి, కలెక్టర్ దివాకరతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

**- రైతు పక్షపాతి మన ప్రభుత్వం**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొందని విమర్శించారు. "నాడు వరి వేస్తే ఉరి అన్న పరిస్థితి ఉండేది. కానీ నేడు ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నాం. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం" అని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.21 వేల కోట్ల రుణమాఫీతో 25 లక్షల మంది రైతులకు విముక్తి కల్పించామని, రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేల సాయం అందిస్తున్నామని వివరించారు.

**సొంతింటి కల సాకారం**


ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు లేని నిరుపేదలకు గృహ కల్పన చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పునరుద్ఘాటించారు. "ఇప్పటికే పెద్ద ఎత్తున ఇళ్లు మంజూరు చేశాం. మే నెలాఖరు నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం" అని ప్రకటించారు. భూ సమస్యలను 'భూ భారతి' ద్వారా ప్రక్షాళన చేస్తున్నామని, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను రాబోయే 35 రోజుల్లో ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**మహిళా సాధికారతే లక్ష్యం**

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రి తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా వంటి పథకాలు పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. ప్రజాదర్బార్‌లో అందిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును గరిష్టంగా మూడు నెలల వ్యవధిలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కేంద్రంగా రైల్వే డివిజన్ పరిశీలనలో ఉంది

**- ఎంపీ వద్దిరాజు వినతికి స్పందన- ప్రత్యుత్తరం రాసిన రైల్వే మంత్రి వైష్ణవ్**



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేసే అంశం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉపనేత, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు రాసిన లేఖలో రైల్వే డివిజన్ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భద్రాచలం రోడ్డు (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ ఏర్పడి వందేళ్లకు చేరువవుతున్న సందర్భంగా, దాని చారిత్రక నేపథ్యాన్ని వివరిస్తూ.. కొత్తగూడెం కేంద్రంగా రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం నుంచి కిరండోల్, మల్కాన్ గిరి, కొవ్వూరు రైల్వే లైన్లు ఏర్పడితే తెలంగాణ, ఛత్తీస్ ఘడ్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అనుసంధానంగా ఉంటుందని ఆయన మంత్రికి వివరించారు. ఈ వినతికి స్పందించిన అశ్విని వైష్ణవ్ ఈ సూచనను రైల్వే ఉన్నతాధికారుల పరిశీలనకు పంపామని, పూర్తికాగానే తదుపరి చర్యలు చేపడతామని కేంద్రమంత్రి ఎంపీ రవిచంద్ర కు రాసిన ప్రత్యుత్తరంలో బదులిచ్చారు.


# మూడో రోజు రైతు సదస్సు

**రైతులకు రుణాలు, కోపరేటివ్ సదుపాయాలపైన అవగాహన**




తిరుమలాయపాలెం, మే 6 నేటి శుభోదయ: తిరుమలాయపాలెం: ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా తిరుమలయపాలెం రైతు వేదికలో మూడో రోజు బ్యాంకర్లు, కోపరేటివ్ సొసైటీలు, మార్కెటింగ్ సదుపాయాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారామ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కోపరేటివ్ సొసైటీస్ రామిరెడ్డి, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ శ్రీలత కలిసి రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు పొందే విధానం, పంట రుణాల అర్హత ప్రమాణాలు వివరించారు కోపరేటివ్ సొసైటీస్, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ద్వారా ఎరువులు, విత్తనాలు కంపెనీ ధరలకే లభిస్తాయని తెలిపారు కోపరేటివ్ సొసైటీ ద్వారా ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు సబ్సిడీ ధరల్లో పొందవచ్చని అలాగే తక్కువ వడ్డీతో పంట రుణాలు తీసుకుని వ్యవసాయ పెట్టుబడులకు వినియోగించుకోవాలని సూచించారు బ్యాంక్ ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే తక్కువ వడ్డీ మాత్రమే వసూలవుతుందని, రైతులు సమయానికి రుణాలు చెల్లించి ప్రయోజనం పొందాలని పేర్కొన్నారు మండల వ్యవసాయ అధికారి కనీస మద్దతు ధర ప్రమాణాలపై రైతులకు వివరించారు కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి:బీజేపీ మహిళా మోర్చా కార్యదర్శి మేకల వనితరెడ్డి



రాజేంద్రనగర్,మే06(నేటి శుభోదయ):భారత ప్రధాని మోడీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక మొదటి సారి రాష్ట్రానికి విచ్చేయనున్నారని,భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ మహిళా మోర్చా కార్యదర్శి మేకల వనితరెడ్డి అన్నారు.ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరగబోయ బహిరంగ సభకు వస్తున్నారని,రాష్ట్ర కార్యాలయ సూచన మేరకు రాజేంద్రనగర్ మహిళ మోర్చా జనరల్ సెక్రటరీ బర్కల స్వప్నరెడ్డి ఆధ్వర్యంలో మల్కిదాస్ హనుమాన్ దేవాలయంలో హైదర్ గూడ,ఏనుగుల మైసమ్మ దేవాలయం నలందనగర్,ఏజి కాలనీలో తోటి మహిళ కార్య కర్తలతో అర్చన హారతి కార్యక్రమం నిర్వహించారు.అలాగే ఈ నెల 10వ తేదీన పరేడ్ గ్రౌండ్ కి అధిక సంఖ్యలో సభలో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పసుపుల సందీప్ ముదిరాజ్,నాగమణి,శ్రీనివాస్ రెడ్డి,మల్లేష్ చారి,కాడెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రధాని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని దేవాలయంలో ప్రత్యేక హారతి

**ఈనెల 10న ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి:అన్నపు రెడ్డి స్వర్ణ లత రెడ్డి**



రాజేంద్రనగర్,మే06(నేటి శుభోదయ):భారత ప్రధాని మోడీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక మొదటి సారి రాష్ట్రానికి విచ్చేయనున్నారని,భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా కార్యదర్శి అన్నపురెడ్డి స్వనాలతా రెడ్డి తెలిపారు.బుధవారం ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరగబోయ బహిరంగ సభకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేస్తురన్నారు.రాష్ట్ర కార్యాలయ సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళ మోర్చా కార్యదర్శి అన్నపురెడ్డి ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ట్రియంఫ్ విలాస్ లోని విజయ గణపతి దేవాలయంలో తోటి మహిళ కార్యకర్తలతో కలిసి అర్చన,హారతి నిర్వహించారు.అలాగే ఈ నెల 10వ తేదీన పరేడ్ గ్రౌండ్ కు అధిక సంఖ్యలో సభలో విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా నాయకురాలు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ విద్యార్థికి ఆల్ ఇండియా 85వ ర్యాంక్



ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశ వ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ మైన్స్ బి. ఆర్చ్ అండ్ బి. ప్లానింగ్ -2026 ఫలితాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచి తమ ఆధిక్యాన్ని చాటుకున్నారు. రెజొనెన్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో వివిధ కేటగిరీలలో సాధించిన ఆల్ ఇండియా ర్యాంక్స్ పి. జోస్మిత 85 వర్యాంక్, బి. అవినాష్ 230 వ ర్యాంక్, టి. వినయ్ 622 వ ర్యాంక్, డి. కావ్య 936 వ ర్యాంక్, జి. కార్తీక్ 1149 వ ర్యాంక్, డి.సంతోష్ 1689 వ ర్యాంక్, బి. మేఘనాద్ 2253 వ ర్యాంక్, ఆర్. రేవంత్ సాయి 6533, ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా డైరెక్టర్స్ ఆర్. వి. నాగేంద్ర కుమార్, కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ ఇంతటి ఘన విజయం సాధించడానికి పటిష్ఠమైన ప్రణాళిక అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం బోధనానుభవం కలిగిన మెనేజ్ మెంట్ ఈ విజయానికి కారణమని తెలియ జేస్తూ ఇంటర్ తో పాటే ఐఐటీ , నీట్,ఈ ప్యాక్ట్ వంటి అన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు తగు శిక్షణనివ్వడం ద్వారా ఇంతటి అద్భుత ఫలితాలు సాధించామని తెలిపారు. సాధారణ గ్రామీణ ప్రాంత విద్యార్థులతో సైతం అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. స్కూల్ స్థాయిలో ఐఐటీ ఫౌండేషన్ కల్గిన విద్యార్థులతో పాటే, ఇతర విద్యార్థులకు కూడా మంచి పర్సంటైల్ సాధించామని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ మూలంగానే ఇంతటి ఘన విజయం సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ఆర్. వి.నాగేంద్ర కుమార్, కొండా శ్రీధర్ రావు, ప్రిన్సిపాల్స్ సతీష్,భాస్కర్ రెడ్డి, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,

### మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ,మాజీ మంత్రులు ఎర్రబెల్లి, వేముల,సత్యవతి,మాజీ ఎంపీ మాలోతు,మాజీ ఎమ్మెల్యేలు దాస్యం,సింగాపురం తదితర ప్రముఖులతో కలిసి శ్రీభద్రకాళీ అమ్మ వారికి ప్రత్యేక పూజలు



వరంగల్, ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.టీ.రామారావు బుధవారం ఉదయం వరంగల్ భద్రమ్మ గుట్టపై కొలువైన శ్రీభద్రకాళీ అమ్మ వారి ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కేటీఆర్, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి,సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్,సింగాపురం సతీష్ కుమార్ తదితర ప్రముఖులు తమ తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.ఆలయానికి విచ్చేసిన కేటీఆర్, రవిచంద్ర,రాజయ్య, దయాకర్ రావు తదితర ప్రముఖులకు ధర్మకర్తలు,వేద పండితులు మేళతాళాలు,పూర్వకుంభంతో అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కేటీఆర్, రవిచంద్ర,రాజయ్య, దయాకర్ రావు తదితరులను వేద పండితులు శాలువాలు,కండువాలతో సత్కరించి ఆశీర్వచనాలు పలికి,అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.




## రైతు సదస్సులో పాల్గొన్న ఎం పి వద్ధిరాజు రవిచంద్ర



వరంగల్, నేటి శుభోదయ :::ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా,మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి, పోచంపల్లి, ఎమ్మెల్యే పల్లా,మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ, మాజీ మంత్రులు పొన్నాల, ఎర్రబెల్లి,వేముల,సత్యవతి, మాజీ ఎంపీ మాలోతు,మాజీ ఎమ్మెల్యేలు దాస్యం,పెద్ది, చల్లా,శంకర్ నాయక్ తదితర ప్రముఖులతో కలిసి వరంగల్ రైతు సంగ్రామ సదస్సుకు హాజరయ్యారు. అష్టకష్టాలలో ఉన్న అన్నదాతల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు గాను బీఆర్ఎస్ వరంగల్ నగరంలో బుధవారం "రైతు సంగ్రామ సదస్సు"నిర్వహించింది.మండుటెండను సైతం లెక్కచేయకుండా ఈ సదస్సుకు రైతన్నలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సదస్సుకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు,మాజీ మంత్రి కే.టీ.రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సుకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య,మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య,ఎర్రబెల్లి దయాకర్ రావు,రెడ్యానాయక్, వేముల ప్రశాంత్ రెడ్డి,సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి,శంకర్ నాయక్, సతీష్ కుమార్, నన్నపనేని నరేందర్, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి ఎర్రబెల్లితో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు



వరంగల్, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులు భరత్ కుమార్ గౌడ్-కీర్తనలను ఆశీర్వదించారు.వీరి పెళ్లి హన్మకొండ జిల్లా మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాలులో బుధవారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే రమేష్ తదితర ప్రముఖులు అక్షింతలు వేసి నూతన వధూవరులు భరత్ కుమార్ గౌడ్-కీర్తనలకు తమ ఆశీస్సులు అందజేశారు.

# పేదల సంక్షేమం, రైతు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### : రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### - రైతులకు రుణమాఫీ, మద్దతు ధరలతో అండగా ప్రభుత్వం

### - ఇందిరమ్మ ఇండ్లతో ప్రతి అర్హుడికి గృహ కల్పన లక్ష్యం

### ప్రజల వద్దకే పాలన -- ప్రజాదర్బార్ ద్వారా సమస్యల పరిష్కారం

### - సాదా బైనమా, భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం

### - నేలకొండపల్లి మండలంలోని గువ్వల గూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి



ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ఏర్పడిన ప్రజాప్రభుత్వం గడచిన రెండు సంవత్సరాల నాలుగు నెలల కాలంలో పేద ప్రజలకు అండగా ఉంటూ, పేదల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రైతు సంక్షేమంలో ఎక్కడ తగ్గకుండా, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన చేయడంలో దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే అధికంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజలు తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా, ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలోనే ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల వద్దకు పంపి ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించామని అన్నారు.దొరల పాలనలో లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తే, తమ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని, గత పాలకులు వరి వేస్తే ఉరి వేసినట్లే అని బెదిరిస్తే, తమ ప్రభుత్వం పూర్తి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు సన్న వడ్లకు క్వింటాల్‌కు 500 రూపాయలు చెల్లించామని అన్నారు.రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు పంట సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం భారీ ఎత్తున వడ్లు, మొక్కజొన్న పంట పండినప్పటికీ ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఇప్పటికే పెద్ద ఎత్తున ఇండ్లు మంజూరు చేశామని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇండ్లు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మే నెలాఖరికి రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలాన్ని క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, వేల సంఖ్యలో దరఖాస్తులు అందాయని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం అధిక దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ధరణి కారణంగా వచ్చిన భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తున్నామని, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను అర్హత మేరకు త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. రాబోయే 35 రోజులలో సాదా బైనమా దరఖాస్తులు అర్హత మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా దర్బార్ లో వచ్చిన న్యాయబద్ధమైన ప్రతి దరఖాస్తుకు గరిష్టంగా మూడు నెలలలో పరిష్కారం చూపుతామని మంత్రి హామీ ఇచ్చారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజాదర్బార్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.--లబ్ధిదారుల స్పందన గువ్వలగూడెం గ్రామంకు చెందిన ఒంగోలు ఉష మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన తాను ఎంతో ఆనందంగా ఉన్నానన్నారు. గత 10 సంవత్సరాల్లో ఇంత మంచి కార్యక్రమం జరగలేదని, ప్రభుత్వం చేసిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చిందని తెలిపారు. తమ గ్రామానికి ఇందిరమ్మ పథకం క్రింద 35 ఇళ్లు మంజూరు కావడం సంతోషకరమని, గతంలో ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులకు ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో సంతోషంగా ఉన్నానని, ఇందిరమ్మ ఇళ్లు పొందిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని పేర్కొన్నారు.నేలకొండపల్లి లబ్ధిదారు గుడిపూడి నాగమణి మాట్లాడుతూ గతంలో ప్రయాణాలకు ఛార్జీలు ఉండేవని, ఇప్పుడు ఉచిత ప్రయాణం, సన్న బియ్యం లభించడం వల్ల సంతోషంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను పేదలందరికీ అందిస్తూ ఇది నిజంగా పేదల ప్రభుత్వం అని నిరూపించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



## జేఈఈ మెయిన్ పేపర్-2లో 'శ్రీచైతన్య' ప్రభంజనం



ఖమ్మం, నేటి శుభోదయ ::: జేఈఈ మెయిన్-2026 పేపర్-2 ఫలితాల్లో ఖమ్మం శ్రీచైతన్య విద్యార్థులు జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఎం.వై. భరత్‌రాజ్ (40), వై. హాశిష్ (56), డి. సాయి ప్రణవ్ (71), ఏ. సాయి ఆశ్రిత్ (86), వి. విఘ్నేష్ (98) ర్యాంకులతో మెరిశారు. మొత్తంగా 100 లోపు 5, వెయ్యి లోపు 41 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి రికార్డు సృష్టించారు.మారుతున్న పరీక్షా విధానాలకు అనుగుణంగా అందించిన శిక్షణ వల్లే ఈ విజయం సాధ్యమైందని సంస్థ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను విద్యాసంస్థల ప్రతినిధులు, అధ్యాపకులు అభినందించారు.



## జేఈఈ (బి.ఆర్క్) ఫలితాల్లో న్యూ విజన్ ప్రభంజనం

ఖమ్మం, నేటి శుభోదయ :: జేఈఈ మెయిన్ (బి.ఆర్క్)-2026 ఫలితాల్లో ఖమ్మం న్యూ విజన్ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ ఫలితాల్లో కె. ఈశ్వర్ 94వ ర్యాంకు సాధించగా, ఎం. శరణ్ చౌహాన్ కేటగిరీలో 3వ ర్యాంకు కైవసం చేసుకున్నారు. వీరితో పాటు టి. రేవంత్ కుమార్ (180), ఎ. జశ్వంత్ నాయక్ (కేటగిరీ 31), ఆర్. నవదీప్ (32), సాత్విక్ కుమార్ (40) వంటి పలువురు విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించి సత్తా చాటారు. రాష్ట్రంలోనే మరే జిల్లాలో లేని విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కళాశాల చైర్మన్ సి.హెచ్. జె.కె. ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. నాణ్యమైన శిక్షణతోనే ఈ విజయం సాధ్యమైందని, రాబోయే నీట్, అడ్వాన్స్‌డ్ ఫలితాల్లోనూ ఇదే హవా కొనసాగిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## రెజొనెన్స్ విద్యార్థికి ఆల్ ఇండియా 85వ ర్యాంక్



ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశ వ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ మెయిన్స్ బి.ఆర్క్ , బి. ప్లానింగ్ -2026 ఫలితాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచి తమ ఆధిక్యాన్ని చాటుకున్నారని డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ , కొండా శ్రీధర్ రావు తెలిపారు. రెజొనెన్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో వివిధ కేటగిరీలలో సాధించిన ఆల్ ఇండియా ర్యాంక్స్ పి. జోస్మిత 85 వర్యాంక్, బి. అవినాష్ 230వ ర్యాంక్, టి. వినయ్ 622 వ ర్యాంక్, డి. కావ్య 936వ ర్యాంక్, జి.కార్తీక్ 1149 వ ర్యాంక్, డి.సంతోష్ 1689వ ర్యాంక్, బి. మేఘనాద్ 2253వ ర్యాంక్, ఆర్.రేవంత్ సాయి 6533, ర్యాంకులు సాధించారని తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించడానికి పటిష్ఠమైన ప్రణాళిక అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం బోధనానుభవం కలిగిన మెనేజ్ మెంట్ ఈ విజయానికి కారణమని తెలిపారు . ఇంటర్ తో పాటే ఐఐటీ , నీట్ , ఎంసెట్ వంటి అన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు తగు శిక్షణనివ్వడం ద్వారా ఇంతటి అద్భుత ఫలితాలు సాధించామని తెలిపారు. సాధారణ గ్రామీణ ప్రాంత విద్యార్థులతో సైతం అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. స్కూల్ స్థాయిలో ఐఐటీ ఫౌండేషన్ కల్గిన విద్యార్థులతో పాటే, ఇతర విద్యార్థులకు కూడా మంచి పర్సంటైల్ సాధించామని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ మూలంగానే ఇంతటి ఘన విజయం సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ సతీష్ , భాస్కర్ రెడ్డి , అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బి, ఆర్క్, ప్లానింగ్ ఫలితాల్లో హార్వెస్ట్ అగ్రస్థాయిర్యాంకులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశవ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో 'ఆర్కిటెక్చర్' , 'ప్లానింగ్' విద్యానభ్యసించుటకు ఎన్. టి.ఏ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మెయిన్స్ బి-అర్క్ , ప్లానింగ్ పరీక్షా ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఆలిండియా టాప్ ర్యాంకులు సాధించినట్లు 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవి మారుతి , ప్రిన్సిపాల్ ఆర్. పార్వతీ రెడ్డి తెలిపారు.గత ఏప్రిల్ నెలలో నిర్వహించిన మెయిన్స్ రెండోదఫా బి-అర్క్ , ప్లానింగ్ ఫరీక్షా పలితాలు ఎన్.టి.ఏ. వారు ప్రకటించిన ఫలితాల్లో తమ విద్యా చామర్తి. క్రిష్ణ మాధుర్ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 77 ర్యాంకులు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. వివిధ కేటగిరిలలో ఎం. సాయిచరణ్ ఆలిండియా 4వ కేటగిరి ర్యాంకు, ఎ.రుత్విక్ 10వ కేటగిరి ర్యాంకు, పి. జయదేవ్ 39వ క్యాటగిరిలో ర్యాంకు, ఇ. జ్యోత్స్న ఆలిండియా 137 వర్యాంకు, అ. విజయ్ ఆలిండియా 153 క్యాటగిరీ ర్యాంకు, దీ. భువనేష్ ఆలిండియా 173 క్యాటగిరి ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. ప్లానింగ్ విభాగంలో ఇ.సాయి చరణ్ 4వ కేటగిరి ర్యాంకు, పి. పి. జయదేవ్ 394 కేటగిరీ ర్యాంక్ సాధించారని వారు వివరించారు . కరస్పాండెంట్ పి. రవి మారుతి , ప్రిన్సిపాల్ ఆర్. పార్వతిరెడ్డి విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి, భవిష్యత్ లో మంచి విజయాలను సాధించాలని అభిలషించారు.

## జేఈఈ మెయిన్స్ 2026 పేపర్-2 కృష్ణవేణి కాలేజీ ప్రభంజనం



ఖమ్మం, నేటి శుభోదయ ::: జేఈఈ మెయిన్స్ 2026 పేపర్-2, బి. ఆర్కిటెక్చర్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు ఓపెన్ కేటగిరిలో ఏ. శిశిర్ సాయి-146, ఏ. మోక్షిత సాయి-657, వి.ఎస్.ఎస్ లక్ష్మి-982, వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని కృష్ణవేణి కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటేశ్వర ,యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. రిజర్వేషన్ కేటగిరి విభాగంలో కె స్టాన్లీ చరణ్-18, టి.సంతోష్ కుమార్-38, ఏ. మోక్షిత సాయి- 42, వి.ఎస్.ఎస్. లక్ష్మి-63, ఎం.సాయి సాత్విక - 849, ఎం. జస్వంత్సయి-1152, బి. యోగ్యశ్రీ-1180,టి. భువనసాయి-1217, ఆర్.మేధిని-1349, డి. శ్రావణి-1724,5.5-2052, -2077,2.2-2279,2 -2451,20. 2-2490,ఎం.శ్రీహిత ఉజ్వల -2574 ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ఏలూరి వంశీకృష్ణ, ఏవో నిరంజన్ కుమార్, అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నాగండ్ల దీపక్ చౌదరి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన దివాకర్ టిఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అర్బన్ డిసిసి ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి. ఈ సందర్భంగా నగరంలో పలు డివిజన్ లలో నెలకొన్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, మీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. వారి వెంట నగర కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, పల్లెబోయిన చంద్రం, సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, ఉపాధ్యక్షులు పాలకుర్తి నాగేశ్వరరావు, కోసూరి ప్రసాద్, అధికార ప్రతినిధి బూర్లె లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ ముజీబ్, కార్యదర్శులు సంపటం నరసింహారావు, గంగిశెట్టి శ్రీనివాసరావు, దేవర వెంకన్న, కోనేటి నారాయణ, గొడవర్తి శ్రీనివాసరావు, కల్వల శ్రీనివాసరావు, గోడవర్తి శ్రీనివాసరావు, చిన్నంశెట్టి విక్రమ్, జోగుపర్తి ఉపేందర్ తదితరులున్నారు.

## బెంగాల్‌కు పరిశీలకుడిగా అమిత్ షా.. అస్సాంకు జెపి నడ్డాను నియమించిన బిజెపి



న్యూఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో బిజెపి ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వ ఏర్పాటుకు కేంద్ర పరిశీలకుడుగా బెంగాల్ కు అమిత్ షాను, సహ పరిశీలకుడిగా ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీని బిజెపి అధిష్టానం నియమించింది. అలాగే అస్సాంకు జెపి నడ్డాను, సహ పరిశీలకుడిగా హర్యానా సిఎం నయాబ్ సింగ్ సైని నియమించింది. బెంగాల్లో బిజెపి ఎమ్మెల్యేలు, అగ్రనేతలు అమిత్ షాను, మోహన్ చరణ్ తో సమావేశమై.. శాసనసభాపక్ష నేతను ఎన్నుకోనున్నారు. ఇప్పటికే సిఎం రేసులో సువేందు అధికారి ఉన్నారు. బెంగాల్ సిఎం మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించిన రికార్డు ఆయనది. బహుశా బిజెపి ఆయనకే సిఎం పదవి కట్టబెట్టనున్నారని ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఇక అస్సాంలో నడ్డాతో, సహపరిశీలకుడిగా నయాబ్ సింగ్ సై ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షిస్తారు. ఇప్పటికే సిఎం పదవిలో ఉన్న హిమంతబిశ్వ శర్మ బహుశా అదే పదవిలో కొనసాగే అవకాశం ఉంది.

## ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తోన్న బిజెపి : కేజ్రీవాల్




న్యూఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్, అస్సాంలో బిజెపి భారీ మెజార్టీ సాధించింది. ఈ నేపథ్యంలో బిజెపిపై ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ధ్వజమెత్తారు. బిజెపి ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేసి హత్య చేస్తోందని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. బిజెపి తన ప్రత్యర్థులను బలహీనపరిచేందుకు ఓటర్ల తొలగింపు వంటి ఎత్తునుడలను ఉపయోగిస్తోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే ఇప్పుడు పశ్చిమ బెంగాల్‌లో కూడా బిజెపి అలాంటి ఎత్తుగడలనే ఉపయోగించి భారీ మెజార్టీ సాధించిందని ఆయన ఆరోపించారు. బిజెపి ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేసి హత్య చేసిన తీరు పరిశీలిస్తే.. గత మూడు నాలుగు నెలలుగా బెంగాల్‌పైనే బిజెపి దృష్టి. బెంగాల్‌లో ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల తొలగింపు వంటి ప్రక్రియలను మనం చూస్తూనే ఉన్నాం. బీహార్, మహారాష్ట్ర కూడా ఇదే మాదిరి ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల తొలగింపు జరిగింది. అక్కడ విజయాలను సాధించింది. ఢిల్లీలో నా సొంత నియోజకవర్గంలో కూడా ఇదే జరిగింది. నేను జైలుకి వెళ్లకముందు అక్కడ 1,48,000 ఓట్లు ఉంటే.. నేను జైలు నుంచి వచ్చిన తర్వాత 1,06,000 ఓట్లే ఉన్నాయి. కేవలం ఆరు నెలల్లో 42 వేల ఓట్లను తొలగించారు. గతసారి నేను 30 వేల ఓట్ల తేడాతో గెలిచాను. 42 వేల ఓట్లు తొలగిస్తే.. కేవలం 2025 ఎన్నికల్లో మూడు వేల ఓట్లతో ఓడిపోయాను. బిజెపి ఇలా వ్యవహరిస్తుంటే ఎవరైనా ఎలా గెలవగలరు? ఓట్లన్నీ రద్దు చేస్తుంటే ఏమీ మిగలదు. ఇదే గందరగోళం దేశవ్యాప్తంగా కొనసాగుతుంది. అందుకే నేడు ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉంది అని కేజ్రీవాల్ అన్నారు.

## టివికెతో చర్చలు జరపనున్న కాంగ్రెస్



చెన్నై : తమిళనాడులో టివికె పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. 108 స్థానాల్లో గెలిచినప్పటికీ మెజార్టీ మార్క్‌కు 10 సీట్లు తక్కువగా ఉన్నాయి. దీంతో ఏదో ఒకపార్టీతో టివికె జతకట్టాలి. ఈ నేపథ్యంలో టివికెతో పొత్తుపెట్టుకోవడానికి కాంగ్రెస్ సిద్ధమైంది. ఈ మేరకు సంకేతాన్ని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్ వెల్లడించారు. టివికెతో కాంగ్రెస్‌తో చర్చలు జరుపుతుందని ఆయన మంగళవారం మీడియాకు లీకేజీలిచ్చారు. కాగా, కె.సి వేణుగోపాల్ అలప్పుజాలో మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ ఎన్నికల్లో డిఎంకెతో కలిసి మేం పోటీ చేశాం. కానీ ఇప్పుడు తమిళనాడులో కొత్త పరిస్తితి తలెత్తింది. ఈ సమయంలో కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల అనంతరం తలెత్తిన పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని తదనుగుణంగా నిర్ణయం తీసుకుంటుంది' అని ఆయన అన్నారు.

## ప్రయాణీకుల పడవలపై అమెరికా సైన్యం దాడి



టెహ్రాన్ : సోమవారం హోర్ముజ్ జలసంధిలో ప్రయాణీకుల పడవలపై అమెరికా సైన్యం దాడి చేసింది. ఈ దాడిలో పడవలో ఉన్న ఐదుగురు ప్రయాణీకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని ఇరాన్ సైన్యం ఖండించింది. అయితే ఇరాన్ సైన్యం ఆరోపిస్తున్నట్లుగా ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి)కు చెందిన పడవలపై కాకుండా, ప్రయాణీకుల పడవల పైనే తమ సైన్యం దాడులు జరిపిందని అమెరికా సైన్యం వెల్లడించింది. కాగా, హోర్ముజ్ జలసంధి నుండి చిక్కుకుపోయిన నౌకలను బయటకు తీసుకువచ్చే అమెరికా మిషన్‌కు ఆటంకం కలిగించడానికి ప్రయత్నించిన ఆరు ఐఆర్‌జిసి నౌకలను సెంట్రల్ కమాండ్ దళాలు ముంచివేశాయని సోమవారం అమెరికా సైన్యపు కమాండర్ చెప్పిన మాటలకు.. మంగళవారం అమెరికా సైన్యం ఐఆర్‌జిసి నౌకలపై కాకుండా.. కేవలం ప్రయాణీకుల పడవలపైనే దాడి చేశామని చెప్పిన మాటలు వాస్తవ విరుద్ధంగా ఉండడం గమనార్హం. అయితే సైన్యపు కమాండర్ ఆరు ఐఆర్‌జిసి నౌకలని చెబితే.. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏడు పడవలని చెప్పారు. అమెరికా అధ్యక్షలు ట్రంప్ తాజాగా 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' పేరుతో సోమవారం కొత్త ప్లాన్ ను ప్రకటించారు. యుద్ధ కారణంగా హర్మూజ్ జలసంధిలో చిక్కుకున్న ఓడలను ఈ ప్లాన్ కింద అమెరికా నేవీ సురక్షితంగా బయటకు తీసుకొస్తుందని ట్రంప్ తెలిపారు. అయితే ఈ ప్రాజెక్ట్ ఫ్రీడమ్ పేరుతో మరోరకంగా ఇరాన్ నౌకలపై అమెరికా సైన్యం దాడులకు దిగుతోంది. ట్రంప్ ఏప్రిల్ 8వ తేదీన కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి స్వస్థి పలికి... మళ్లీ యుద్ధానికి తెరతీశారని తెలుస్తోంది. మరోవైపు ఈ ఘటనపై ఇరాన్ దర్యాప్తు ప్రారంభించింది. ఐఆర్‌జిసి నౌకల్లో దేనికీ దెబ్బ తగలనప్పటికీ, సోమవారం ఒమన్ తీరంలోని ఖసాబ్ నుండి ఇరాన్ తీరానికి ప్రయాణికులతో వెళ్తున్న రెండు చిన్న పడవలపై అమెరికా దళాలు దాడి చేశాయని దర్యాప్తులో తేలిందని ఇరాన్ ప్రభుత్వ ప్రసార సంస్థ ఐఆర్ఐబి పేర్కొంది. అమెరికా సైన్యం చేసిన దాడిలో పడవలు ధ్వసంమయ్యాయి. ఐదుగురు మృతి చెందారని ఇరాన్ సైన్యపు కమాండర్ తెలిపారు. ఈ నేరానికి అమెరికా జవాబుదారీగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే దీనికి అమెరికా సైన్యం నుంచి తక్షణమే స్పందన రాలేదు.

## వడదెబ్బ, వేడి సంబంధిత అత్యవసర పరిస్థితులనునివారించడానికి
# ఏఐజి హాస్పిటల్స్, బంజారా హిల్స్ “బీట్ ది హీట్”

హైదరాబాద్ నేటి శుభోదయ .. తెలంగాణలో తీవ్రమైన వేసవి పరిస్థితులు నెలకొని, ఇటీవల హైదరాబాద్సహా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 44ీజ కంటే ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో, వడదెబ్బ, వేడి సంబంధితఅనారోగ్యాలు, ముందస్తు హెచ్చరిక సంకేతాలు, ప్రథమ చికిత్స మరియు నివారణ చర్యలపై పౌరులకు అవగాహనకల్పించే లక్ష్యంతో ఏఐజి హాస్పిటల్స్, బంజారా హిల్స్ “బీట్ ది హీట్” అనే భారీ ప్రజాఅవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. అడపాదడపా వర్షాలు ఉరుములతో కూడినవర్షాలు తాత్కాలిక ఉపశమనం కలిగించినప్పటికీ, వడదెబ్బ ఒక తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగాకొనసాగుతున్నందున అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వాతావరణ హెచ్చరికలు నొక్కిచెబుతున్నాయి. భారతదేశంలో పెరిగినవడదెబ్బ, అస్తవ్యస్తవర్షపాతం అధిక వాతావరణ వైవిధ్యంతో తరచుగా ముడిపడి ఉండే ఎల్ నినో సరళినివాతావరణ నిపుణులు నిశితంగా గమనిస్తున్న సమయంలో ఈ ప్రచారం ప్రారంభమైంది. సీజన్ముందుకు సాగే కొద్దీ వేడి మరియు అస్తవ్యస్త వర్షపాత సరళికి సిద్ధంగా ఉండాలని తెలంగాణకు కూడా సలహా ఇవ్వబడింది. ఈ కార్యక్రమం యొక్కఆవశ్యకత గురించి ఏఐజి హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ డి. నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ అవగాహన ఉంటే నేరుగాప్రాణాలను కాపాడగల వైద్య అత్యవసర పరిస్థితులలో వడదెబ్బ ఒకటి. చాలా మంది ఇప్పటికీవేడి సంబంధిత అనారోగ్యాన్ని కేవలం డీహైడ్రేషన్ లేదా అలసటగా భావిస్తారు, కానీ వాస్తవానికి, ఇది మెదడు, గుండె, మూత్రపిండాలు మరియుఇతర కీలక అవయవాలను వేగంగా ప్రభావితం చేయగలదు. ప్రమాద సంకేతాలను ముందుగానేగుర్తించి, బలహీనంగా ఉన్న కుటుంబ సభ్యులను రక్షించుకుని, మొదటి కొన్ని నిమిషాల్లోనే సరైన చర్యలుతీసుకునేలా ప్రజలకు సహాయం చేయడమే మా లక్ష్యం” అని అన్నారు.




శరీరం తనఉష్ణోగ్రతను నియంత్రించుకునే సామర్థ్యాన్ని కోల్పోయినప్పుడు వడదెబ్బ తగులుతుంది. ఇది సాధారణ జ్వరం లాంటిది కాదు. జ్వరంలో, శరీర ఉష్ణోగ్రత నియంత్రణ వ్యవస్థ ఇంకా పనిచేస్తూనే ఉంటుంది; వడదెబ్బలో, ఆ వ్యవస్థ విఫలం కావడం మొదలవుతుంది. శరీర అంతర్గత ఉష్ణోగ్రతప్రమాదకరంగా పెరిగేకొద్దీ, అది మానసిక స్థితిలో మార్పులు, మూర్ఛలు, కుప్పకూలిపోవడం, బహుళ అవయవాల నష్టానికికారణం కావచ్చు. ప్రముఖ ఆరోగ్య సంస్థల వైద్య మార్గదర్శకాల ప్రకారం, చికిత్సలో ఆలస్యంజరిగితే మెదడు, గుండె, మూత్రపిండాలు మరియు కండరాలను వేగంగా దెబ్బతీసే వైద్య అత్యవసర పరిస్థితిగావడదెబ్బను గుర్తించారు. దీని వైద్యపరమైన తీవ్రతను వివరిస్తూ, లిఏఐజి హాస్పిటల్స్బంజారా హిల్స్, డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్నల్ మెడిసిన్ అయిన డాక్టర్ ప్రవీణ్ కుమార్ కొప్పుల ఇలా అన్నారు, వడదెబ్బతో ఉన్న అతిపెద్ద సమస్య ఏమిటంటే, ఇది తరచుగా ఎలాంటి లక్షణాలు లేకుండా ప్రారంభమవుతుంది. ఒక వ్యక్తి మొదట అసాధారణంగా అలసటగా, తల తిరిగినట్లుగా, వికారంగా అనిపించవచ్చు, లేదా తలనొప్పి మరియు కండరాల నొప్పులు రావచ్చు. వీటిని సాధారణంగా అలసటగా కొట్టిపారేస్తారు. కానీ శరీరం తనను తాను చల్లబరచుకోలేనప్పుడు, లక్షణాలు చాలావేగంగా తీవ్రమవుతాయి. గందరగోళం, అసాధారణ ప్రవర్తన, మాట ముద్దగా రావడం, స్పృహ కోల్పోవడం, ఆగకుండా వాంతులు చేసుకోవడం, మూర్ఛలు రావడం, లేదా తీవ్రమైన వేడి ఉన్నప్పటికీ చెమట పట్టకపోవడం వంటి వాటిని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదు. ఇవి మెదడు మరియు కీలక అవయవాలు ఒత్తిడికి గురవుతున్నాయని తెలిపే ప్రమాద సంకేతాలు. ఆ సమయంలో ఇంట్లో వేచి ఉండటంలేదా కేవలం విశ్రాంతితోనే వ్యక్తి కోలుకుంటాడని భావించడం ప్రమాదకరం.వడదెబ్బ నుండి వడదెబ్బ వరకు జరిగే పరిణామక్రమాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం ఈ ప్రచార కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలలో ఒకటి. వేడి సంబంధిత అనారోగ్యాలు కండరాల నొప్పులు, డీహైడ్రేషన్, అధిక చెమట, బలహీనత, తల తిరగడం లేదా తలనొప్పితో ప్రారంభం కావచ్చు. దీనిని నిర్లక్ష్యం చేస్తే,ఈ పరిస్థితి తీవ్రమై వడదెబ్బకు దారితీయవచ్చు. దానివల్ల వ్యక్తి గందరగోళానికి గురవడం, చంచలంగా ఉండటం, మగతగా ఉండటం, స్పృహ కోల్పోవడం లేదా మూర్ఛలు రావడం వంటివి సంభవించవచ్చు. శరీరాన్ని చల్లబరచడంలో , చికిత్స చేయడంలో ఆలస్యం చేస్తే మూత్రపిండాల వైఫల్యం, గుండె సంబంధిత సమస్యలు, కాలేయ పనితీరులో లోపం, కండరాల క్షీణత మరియు మెదడుకు గాయం వంటి ప్రమాదాల సంఖ్య పెరుగుతుంది. శరీరం ఎంత ఎక్కువ సేపు వేడిగా ఉంటే తీవ్రమైన సమస్యలులేదా మరణం సంభవించే అవకాశం అంత ఎక్కువగా ఉంటుంది. ప్రథమ స్పందన యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఏఐజి హాస్పిటల్స్, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి మరియు సీనియర్ కన్సల్టెంట్అయిన డాక్టర్ ఇమ్రాన్ షరీఫ్ ఇలా అన్నారు, “వడదెబ్బ తగిలినప్పుడు,మొదటి కొ...




## అభివృద్ధి పనుల పై డిప్యూటీ కమిషనర్,జోనల్ కమిషనర్ లతో పి ఎ సి చైర్మన్ గాంధీ సమీక్షా సమావేశం..

శేరిలింగంపల్లి నేటి శుభోదయ: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై శేరిలింగంపల్లి జోన్ జోనల్ కార్యాలయంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఐఏఎస్ అధికారి జి. సృజన , జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి లతో కలిసి సమీక్షా సమావేశం జరిపిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్రం లోనే అత్యధిక ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతం, అత్యధిక ట్రాఫిక్ ప్రాంతం అని కాలనీ వాసులు ట్రాఫిక్ ఇబ్బందులకు గురవుతున్నారు అని, లింక్ రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేస్తే ప్రజలకు మేలు జరుగునని గాంధీ తెలియచేసారు. అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం చెరువు వద్ద హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు పనులు ,ముంబాయి జాతీయ రహదారి(ఎన్ హెచ్ 65) బి హెచ్ ఈ ఎల్ కల్వర్టు నాల నుండి శ్రీ దేవి థియేటర్ రోడ్డుకు కలిపే లింక్ రోడ్డు పనులను ప్రథమ ప్రాధాన్యత గా తీసుకోవాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన లింక్ రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేసి ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని, ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగినది. ఈ లింక్ రోడ్లు పూర్తి చేయడం వలన ప్రజలకు ట్రాఫిక్ తగ్గి ,సమయం , వాహనాల ఇంధనం తగ్గునని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.చందానగర్ , బొటానికల్ గార్డెన్ వద్ద రోడ్డు ప్రమాదల నివారణ కై ప్రథమ ప్రాధాన్యత గా ఫూట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలని , ఫూట్ ఓవర్ బ్రిడ్జి లు చేపడితే రోడ్డు దాటే వృద్ధులకు, విద్యార్థులకు, ప్రజలకు, పాదచారులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి అని పి ఎ సి చైర్మన్ గాంధీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగినది.అదేవిధంగాశేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలుసమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ఐ ఎ ఎస్ తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడాలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, సీసీ రోడ్ల కు నిదులు మంజూరి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని పి ఎ సి చైర్మన్ గాంధీ కోరారు. చెరువుల సుందరికరణ చేపట్టాలని పటేల్ చెరువు, గంగారాం చెరువు, అలీ తలాబ్ చెరువు, చాకలి వాని చెరువు, గోపి చెరువులను సుందరికరణ చేసి అభివృద్ధి చేయాలని ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని, గుర్రపు డెక్క తొలగించాలని,రాబోయే వర్షాకాలం లోపు అసంపూర్తిగా మిగిలిపోయిన నాలల విస్తరణ చేపట్టాలని, నాలల పూడిక తీత తీయాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, ప్రథమ ప్రాధాన్యత గా తీసుకొని భవానిపురం నాల విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. కాలనీ లలో పార్క్ ల అభివృద్ధి పనులలో ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కాలనీ లో పార్క్ లను అభివృద్ధి చేయాలని ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని పి ఎ సి చైర్మన్ గాంధీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని గాంధీ తెలియచేసారు.దీని పై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ఐ ఎ ఎస్ సానుకూలంగా స్పందించడం జరిగినది.



# ఓటర్లు చాటుతున్నదేమిటి?

ప్రజలేమనుకుంటున్నారో పట్టకుండా స్వోత్కర్షలతో, ప్రచారార్భాటాలతో పొద్దుపుచ్చే అధికార పార్టీలకు ఓటర్లు గుణపాఠం నేర్పారు. సోమవారం ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది మొదలు బెంగాల్‌లో బీజేపీ అప్రహతిహతంగా దూసుకెళ్లి, డబుల్ సెంచరీ ఖాయం చేసుకుంది. ఆ పార్టీకి 208 రాగా, టీఎంసీ 79 దగ్గర ఆగిపోయింది. ఆ రాష్ట్రంలో మూడు దఫాలు విజయకేతనం ఎగరేసి అధికారంలో కొనసాగిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సొంత నియోజకవర్గం భవానీ పూర్‌లో గెలుపోటముల మధ్య ఊగిసలాడుతూ ఉత్కంఠ రేపారు. మెజారిటీ క్రమేపీ కోల్పోతూ చివరకు ఓడారు. అటు తమిళనాడులో వరసగా రెండుసార్లు అధికార పీఠం కైవసం చేసుకున్న డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా తమిళ హీరో విజయ్ కొత్తగా స్థాపించిన తమిళ వెట్రి కళగం(టీవీకే) ప్రభంజనం ముందు నిలబడ లేకపోయారు. బెంగాల్‌లో మమత మాదిరే ఓటమిపాలయ్యారు. ఆయన కుమారుడు, ఉపముఖ్యమంత్రి ఉదయనిధి గెలుపు ఉన్నంతలో ఊరట. కేరళలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ కూటమిపై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతి రేకతను కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ సొమ్ముచేసుకోగలిగింది. అస్సాంలో బీజేపీ, పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి విజేతలుగా నిలిచాయి. అయితే కర్ణాటక మినహా దక్షిణాదిలో మరే రాష్ట్రంలోనూ పాగావేయని బీజేపీని కేరళ, తమినాడు మళ్లీ నిరాశ పరిచాయని చెప్పాలి. తృణమూల్ పాలన అధ్వాన్నంగా ఉన్నదని సంకేతాలు వస్తూనే ఉన్నాయి. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా... అంతకుమించి అవినీతి, దౌర్జన్యం కట్టుదాటాయి. జనంనుంచి వసూలు చేసిన లంచాల సొమ్ము తక్షణమే



వెనక్కివ్వాలంటూ 2019లో మమత సొంత పార్టీ నేతలకు బహిరంగంగా అల్టిమేటం ఇవ్వటం పెను సంచలనం. ఆ పిలుపు ఫలించింది. జనం సైతం పార్టీలో అవినీతిపరులకూ, ఆమెకూ మధ్య విభజన రేఖ గీసుకున్నారు. కానీ ఆపై అవినీతిని ఆమె చూసీచూడనట్టు వదిలేశారు. దాని పర్యవసానమే ఈ ఫలితాలు. బెంగాల్‌లో ఎన్నికల సంఘం(ఈసీ) ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఓవరాక్షన్ చేయపోయినా కొంత అటూ ఇటూగా ఇవే ఫలితాలొచ్చేవి. జాబితాలకు కోతలు పెట్టడం లేదా కొత్త పేర్లు చేర్చడం అనే రెండు ప్రక్రియల్లోనూ తనది అసమర్థతే నని ఈసీ నిరూపించుకుంది. ఏదో యుద్ధం జరుగుతున్నదన్న స్థాయిలో రెండున్నర లక్షలమంది భద్రతా బలగాలను దించటంవల్లా, 91 లక్షలమంది ఓట్ల తొలగింపువల్లా దేశానికి అప్రతిష్ఠ మిగిలింది. కేరళలో యూడీఎఫ్ 100కు పైగా స్థానాలు తన ఖాతాలో వేసుకుంది. 44 యేళ్ల తర్వాత అధికారంలోవున్న పార్టీ తొలిసారి వరసగా రెండుసార్లు గెలిచిన రికార్డు దక్కించుకుని గత ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ అందరినీ ఆశ్చర్యపరిచింది. బహుశా పార్టీలో అసమ్మతి లేనట్టయితే, అవినీతి ఆరోపణలు రానట్టయితే ఈ రికార్డు కూడా బద్దలయ్యేది. కానీ రెబెల్స్ బెడదతో సీపీఎం ఆ అదృష్టాన్ని చేజార్చుకుంది. స్వతంత్రులుగా బరిలోకి దిగి యూడీఎఫ్ మద్దతుపొంది గెలిచిన ముగ్గురూ పార్టీ శ్రేణుల్లో అంతర్గతంగా ఉన్న అసంతృప్తికి అద్దంపట్టారు. రెబెల్స్ లేవనెత్తిన అంశాలు ప్రభుత్వ పని తీరును ప్రశ్నార్థకం చేశాయి. 1957లో దేశంలోనే తొలిసారి వామపక్ష ప్రభుత్వం ఆవిర్భ వించటానికి దోహద పడిన రాష్ట్రమే దానికి చరమగీతం పాడటం గమనార్హం. ప్రస్తుతం దేశంలో మరెక్కడా వామపక్షాలు అధికారంలో లేవు సరిగదా... అత్తెసరు స్థానాలతో అవి వెలవెలబోతు న్నాయి. వచ్చేసారైనా కేరళ మళ్లీ ఆదరిస్తుందా అన్నది ప్రశ్నార్థకం. అయితే ఎన్నికల్లో గెలుపు వేరు, పాలన వేరు. భావోద్వేగాల ఆసరాతోనో, ఆల్ ఫ్రీ వాగ్దానాలతోనో అధికారం దక్కించుకోవచ్చు. కానీ ప్రజల ఆకాంక్షలు తీర్చటం, సమర్థవంతమైన పాలన అందించటం ఆ గెలుపంత సులభం కాదు. ఈ సంగతిని కొత్తగా పార్టీ పెట్టి అధికారానికి చేరువలో ఉన్న విజయ్ అయినా, బెంగాల్లో బీజేపీ అయినా తెలుసుకోవాలి. స్థానికంగా మమతకు దీటైన నాయకులు లేకపోయినా